సూర్య www.suryaa.com
18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 286
బుధవారం | 6 ఆగస్టు 2025 | విజయవాడ | పేజీలు10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ ద్వాదశి మ.12.39 వరకు, మూల మ.12.40 వరకు వర్జ్యం ఉ.10.57 నుంచి 12.42 వరకు తిరిగి రా.10.51 నుంచి 12.32 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.40 నుంచి 12.31 వరకు

## ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు
# డిమాండ్ తప్పు




- తమను తామే విపక్షాలు దెబ్బతీసుకున్నాయని ఎద్దేవా
- ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ మీటింగ్‌లో విపక్షాలపై మోడీ విమర్శలు
- విపక్షాల పాలనలో జరిగిన తప్పిదాలపై తనదైన శైలిలో ప్రధాని విమర్శనాస్త్రాలు
- ఉగ్రవాద శిక్షణ శిబిరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ కచ్చితత్వ దాడులు
- 'హర్ హర్ మహాదేవ్' అంటూ అధికార పక్ష సభ్యుల నినాదాలు

వివరాలు-6లో

## చిన్న ఆసరా...
# పెద్ద అండ

- సంక్షేమంతో పాటు.. సాయంతోనే జీరో ప్రోవర్టీ సాధ్యం
- స్వచ్ఛందంగా వచ్చిన వాళ్లే మార్గదర్శులు
- మార్గదర్శిగా మారిన అవనిగడ్డ పారిశుద్ధ్య కార్మికురాలు హేమలతను ప్రశంసించిన సీఎం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం
- జీరో ప్రోవర్టీ 2029 నాటికి సాకారం అదే మొదటి అడుగు
- ఆగస్టు 19 నుంచి పీ4 అమలు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



2లో

పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో ప్రోవర్టీ-పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని.. ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.
మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## ట్రంప్ టారిఫ్ భయాలు..
# మార్కెట్లకు నష్టాలు

- రోజంతా ఒడుదొడుకుల్లో సాగిన సెన్సెక్స్
- ముడిచమురు ధరల నేపథ్యంలో రూపాయి విలువ మరింత క్షీణత

5లో



# నేడు కర్తవ్య భవన్ ఆరంభం


6లో

- ప్రారంభించనున్న ప్రధాని మోడీ..
- నార్త్, సౌత్ బ్లాక్ భవనాలలో కార్యాలయాల తరలింపు
- నార్త్, సౌత్ బ్లాక్లో 5,000 సంవత్సరాల భారతీయ చరిత్ర మ్యూజియం ఏర్పాటు

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి
# కేంద్రబిందువుగా మారనున్న ఏపీ

- నోవాటెల్ హెూటల్ దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి నారా లోకేష్
- స్కిల్లింగ్ డ్రైవ్‌లో భాగస్వామ్యం కానున్న 250కు పైగా పరిశ్రమల ప్రతినిధులు

గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది.
ఈ మేరకు రేపు విజయవాడ నోవాటెల్ హోటల్‌లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్‌ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేయడంతో పాటు సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్‌గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్‌ను నిర్వహించడం జరుగుతోంది.

వివరాలు-2లో



## ప్రపంచంలోనే
# టాప్ 5గా భారత్


6లో


- భారతదేశ విమానయాన రంగం వేగంగా అభివృద్ధి
- 2024లో 241 మిలియన్ల మంది ప్రయాణికుల నమోదు
- దేశీయ ప్రయాణాల పెరుగుదల ఈ వృద్ధికి కారణం
- అధిక వృద్ధి రేటు భారీగా నమోదు
- వృద్ధి రేటులో జపాన్‌ను అధిగమించిన ఇండియా..!

## వేగంగా అమరావతి
# నిర్మాణ పనులు


2లో

- వచ్చే మార్చి నాటికి అధికారులు, ఉద్యోగుల కోసం 4 వేల ఇళ్లు పూర్తి
- కాలువలు, రిజర్వాయర్ల పనులు వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి
- 900 మంది అమరావతి రైతులకే కౌలు పెండింగ్
- ఎవరెన్ని కుట్రలు పన్నినా రాజధాని నిర్మాణం పూర్తి చేస్తాం
- మంత్రి నారాయణ

## అంతా ఇంతే!




కరెంటు ఛార్జీలతో షాక్ ఇస్తున్నారుగా!
మీ కల నెరవేరుతుందిలే సార్

## మరో 11 మంది వైద్యులు, నర్సులపై
# విచారణకు ఆదేశం


2లో

- పర్యవేక్షణా రాహిత్యం, ఆడిట్ రిపోర్టుల పట్ల నిర్లక్ష్యం ప్రధాన ఆరోపణలు
- మందుల స్టాక్ రిజిస్టర్, రోగులకు భోజన సరఫరాల్లో అవకతవకలు
- 2020లో గుడివాడ ఏరియా ఆసుపత్రిలో నిర్వాకాలపై ఏసిబి నివేదిక
- విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

## రిజిస్ట్రేషన్ విధానంలో పలు సంస్కరణలు

- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి
- గుంటూరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిశీలించిన మంత్రి

2లో

## బాబోయ్ బియ్యం కొనలేం..!


7లో

- అన్ని రకాలు కిలో రూ.50 పైనే మార్కెట్‌లో బియ్యం కొరతను సృష్టిస్తున్న వ్యాపారం
- పాత బియ్యం పేరుతో మోసం
- రకరకాల బ్రాండ్ల పేరుతో విక్రయం
- పాలిష్ చేసిన చౌక బియ్యం బీపీటీల్లో కలిపి విక్రయం

బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు బియ్యం కొనుగోలు చేయాలంటే కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధర విపరీతంగా పెరుగుతోంది.

## ఎరువుల సరఫరా పెరిగేలా
# ప్రణాళిక రూపొందించాలి

- సొసైటీలు, మార్క్ ఫెడ్‌లకు ఎరువులు అందజేయాలి
- వ్యవసాయ అధికారులను ఆదేశించిన మంత్రి
- ఎరువుల వినియోగంపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా


3లో

రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌కు అన్ని సహకార సంస్థలలో, ప్రైవేట్ కంపెనీలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మంగళవారం అధికారులను ఆదేశించారు. ఎరువుల సరఫరా పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి సూచించారు.



# నిర్దిష్ట ప్రణాళికలతో ఏపీలో క్రీడల అభివృద్ధి

## శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నిర్దిష్టమైన ప్రణాళికలతో రాష్ట్రంలో క్రీడాభివృాఎద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తీర్మానించారు. ఐజీఎంసీ స్టేడియంలోని శాప్ కార్యాలయ కాన్ఫరెన్హాలులో శాప్ ఛైర్మన్ అధ్యక్షతన మంగళవారం శాప్ బోర్డు సభ్యులతో 85వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, శాప్ ఎండీ అజయ్ జైన్ ఐఏఎస్తోపాటు బోర్డు సభ్యులు పాల్గొని క్రీడాభివృాఎద్ధిలో భాగంగా పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ముందుగా గత బోర్డు మీటింగ్లో తీర్మానించిన అంశాలు, కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని డీఎస్ఏలకు క్రీడాసామగ్రిని పంపిణీ చేసేందుకు బోర్డు సభ్యులు ఆమోదం తెలిపారు.

శాప్ డిపార్టుమెంట్లో లీగల్ అడ్వయిజరీతోపాటు స్టాండింగ్ కౌన్సిల్ ఏర్పాటుకు బోర్డు సభ్యులు ఆమోదం తెలిపారు. అలాగే ఏపీలో విడతల వారీగా క్రీడా అకాడమీల ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు శాప్ ఛైర్మన్ వివరించారు.


జాతీయ క్రీడాదినోత్సవాన్ని జిల్లాస్థాయి, జోనల్, రాష్ట్రస్థాయిలో నిర్వహించేందుకు బోర్డు సభ్యులు ఆమోదించారు.

అలాగే పిఠాపురం, గోపాలపురం, కురుపాం, రాయచోటి, పాయకరావుపేట, కావలి, కొండేపి, తాడిపత్రి, కడపలో ప్రాంతాల్లో క్రీడావికాస కేంద్రాల నిర్మాణానికి, డోన్లో కేవీకే కాంపౌండ్ వాల్ నిర్మాణం, నరసన్నపేటలో సింథటిక్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణాల మంజూరుకు ఆమోదించినట్లు శాప్ ఛైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు కొవ్వాసు జగదీశ్వరి, ఇ.రజినీ, పేరం రవీంద్రనాథ్, పీబీవీఎస్ఎన్.రాజు, ఎస్.సంతోష్ కుమార్, బొమ్మినేని శివ, ఎ.రమణారావు, ఎండీ రమేష్ కుమార్, శాప్ ఏఓ ఆర్.వెంకట పాల్గొన్నారు.



# చిన్న ఆసరా... పెద్ద అండ

● సంక్షేమంతో పాటు.. సాయంతోనే జీరో ప్రోవర్టీ సాధ్యం ● స్వచ్ఛంధంగా వచ్చిన వాళ్లే మార్గదర్శులు
● మార్గదర్శిగా మారిన అవనిగడ్డ పారిశుద్ధ్య కార్మికురాలు హేమలతను ప్రశంసించిన సీఎం ● బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం ● జీరో ప్రోవర్టీ 2029 నాటికి సాకారం - అదే మొదటి అడుగు ● ఆగస్టు 19 నుంచి పీ4 అమలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ–పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని.. ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృాఎద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే :** బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయెుద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరు–మీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి.. పీ4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేవు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పీ4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి. అని సీఎం సూచించారు.

**ఉద్యమస్ఫూర్తిగా పీ4 :** ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పిచాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు.

అలాగే ఫండ్ ఏ నీడ్ అనే అంశాన్ని కూడా పీ4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ కార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేను కూడా మార్గదర్శిగా పేరు నమోదు చేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆ కుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికాబద్దంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు ప్రజల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చాం. బాధితుల్ని తీసుకువచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. కర్నూలును వరదలు ముంచెత్తిన సమయంలో పిలుపు ఇవ్వగానే లక్షల మందిని ఆదుకున్నారు. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా అని ముఖ్యమంత్రి అన్నారు.

# చేనేతకు చేయూత...

● హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని భరించాలని నిర్ణయం
● మగ్గాలకు 200, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ● రూ. 5 కోట్లతో నేతన్నలకు త్రిఫ్ట్ ఫండ్
● చేనేత శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు
● జాతీయ చేనేత దినోత్సవం నుంచి నిర్ణయాల అమలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చేనేత రంగానికి ఊతమిచ్చేలా... నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్షించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని.. దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృాఎష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు.

మగ్గాలకు 200 యూనిట్లు.. అలాగే పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు సిద్ధమైంది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని... తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీకి చెందిన చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయి...వన్ డిస్ట్రిక్..వన్ ప్రొడక్ట్ విభాగంలోనూ మొదటిసారి అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డులను సమీక్షకు ముందు సీఎం చంద్రబాబుకు అధికారులు చూపించారు.

# మరో 11 మంది వైద్యులు, నర్సులపై విచారణకు ఆదేశం

● పర్యవేక్షణా రాహిత్యం, ఆడిట్ రిపోర్టుల పట్ల నిర్లక్ష్యం ప్రధాన ఆరోపణలు
● మందుల స్టాక్ రిజిస్టర్, రోగులకు భోజన సరఫరాల్లో అవకతవకలు ● 2020లో గుడివాడ ఏరియా ఆసుపత్రిలో నిర్వకాలపై ఏసిబి నివేదిక ● విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బాధ్యతా రాహిత్యం, అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలపై మరో 11 మంది వైద్యులు, నర్సులపై తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టేందుకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణకు ఆదేశించారు. 2020లో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సుల నిర్వాకాలపై ఏసిబి (అవినీతి నిరోధక శాఖ ) ఇచ్చిన నివేదికను పరిశీలించిన మంత్రి ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు. గుడివాడ ప్రభుత్వాసుపత్రి లో అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఏసిబి ఫిబ్రవరి 2020 లో రెండు రోజుల పాటు తనిఖీ నిర్వహించి నివేదికను సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం అప్పటి ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆరుగురు వైద్యులు, పరిపాలనాధికారి (ఏఓ), ఇద్దరు నర్సింగ్ సూపరింటెండెంట్లు, ఫార్మసిస్టుల పై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

**ఆరోపణలు...:** ఏసిబి తనిఖీ చేసిన రెండు రోజుల్లో ఆసుపత్రి నిర్వహణ, పరిశుభ్రత, అంతర్గత ఆడిట్ రిపోర్టులపై తీసుకున్న చర్యలు, రోగులకు భోజన సరఫరా మరియు నాణ్యత మందుల సరఫరా మరియు స్టాకు వివరాలు, నియమాల ప్రకారం వైద్య సిబ్బంది పాటించాల్సిన డ్రెస్ కోడ్, పరిశుభ్రతలకు సంబంధించి లోతైన పరిశీలన చేసి, వైద్య సిబ్బందిని ప్రశ్నించిన మీదట రూపొందించిన నివేదికలో పలు లోపాలను వెల్లడించింది. వివిధ స్థాయిల్లో పర్యవేక్షణా లోపాన్ని ప్రధానంగా ఏసిబి వివరించి, తత్ఫలితంగా ఎదురైన అవకతవకలను వివరించింది. ప్రభుత్వాసుపత్రుల్లో సరైన పర్యవేక్షణ విషయం పై దృాఎష్టి సారిస్తున్న మంత్రి సత్యాకుమార్ యాదవ్ 2020లో ఏసిబి ద్వారా గుడివాడ ప్రభుత్వాఆసుపత్రిలో వెల్ల డైన ఈ లోపాన్ని తీవ్రంగా పరిగణించారు. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి 2014 –18 కాలంలో వచ్చిన అంతర్గత ఆడిట్ నివేదికలపై తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల కూడా మంత్రి స్పందించారు. వ్యవస్థ నిర్వహణ మెరుగు పడేందుకు దోహద పడే ఆడిట్ రిపోర్టుల పట్ల ఉదాసీనతను సహించలేమని మంత్రి అన్నారు. రోగ నిర్ధారణ పరీక్షల కోసం వాడే పలురకాల కిట్లు, గ్లౌసులు వంటగది, పంపు షెడ్డు, ప్లంబర్ రూమ్ ఇతరచోట్ల చెల్లా చెదురుగా పడి ఉండటాన్ని ఏసి బి పర్యవేక్షణా రాహిత్యానికి సాక్ష్యంగా చూపింది. వాడటానికి వీలుకాన వాహనాన్ని దీర్ఘకాలం పాటు వదిలించుకోకుండా డ్రైవర్ను వేరే పనులకు వాడుకొని లక్షల మేరకు జీతం చెల్లించడాన్ని ఏసిబి తప్పుపట్టింది. పర్యవేక్షణారాహిత్యం కారణంగా ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతలోపించడాన్ని ఏసిబి వెల్లడించింది. రోగులకు భోజనం అందించే విషయంలో ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో పలు అక్రమాలు చోటుచేసుకున్నాయని, భోజన నాణ్యత నాసిరకంగా ఉందని, రోగుల వివరాల్లో తప్పులున్నాయని ఏసిబి వెల్లడించింది. రోగులకు మందుల సరఫరా, స్టాక్ రిజిస్టర్లో వ్యత్యాసాలు, ప్రతిరోజూ రోగుల మంచాల పై దుప్పట్లు మార్చకపోవటానికి సంబంధించి ఏసిబి నర్సింగ్ సూపరింటెండెంట్లు, ఫార్మాసిస్టులను బాధ్యులుగా చేసింది.

**నాటి పరిస్థితి కి మరో తార్కాణం :** అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో 2020 లోనే ఏసిబి జరిపిన మరో తనిఖీ దరిమిలా ఇచ్చిన నివేదిక ఆధారంగా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గత నెల 27న 22 మంది వైద్యులు, ఇతర సిబ్బందిపై విచారణకు ఆదేశించారు. రెండువారాల లోపే అదే రీతిలో మరో నివేదిక వెల్లడవటం గత ప్రభుత్వహయాంలో ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న బాధ్యతారాహిత్యానికి, అక్రమాలకు అద్దం పట్టిందని మంత్రి వ్యాఖ్యానించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ప్రభుత్వాసుపత్రుల్లో పర్యవేక్షణ పటిష్టం చేయడంపై దృష్టిపెట్టిన సత్యకుమార్ యాదవ్ ఈ దిశగా పలు సమీక్షలు చేపట్టారు.

# గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మారనున్న ఏపీ

● నోవాటెల్ హెూటల్ దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ ● ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి నారా లోకేష్ ● స్కిల్లింగ్ డ్రైవ్‌లో భాగస్వామ్యం కానున్న 250కు పైగా పరిశ్రమల ప్రతినిధులు



అమరావతి : గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు రేవు విజయవాడ నోవాటెల్ హోటల్ లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడంతో పాటు సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ ను నిర్వహించడం జరుగు తోంది. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ముఖ్యమైన అభివృాఎద్ధి భాగస్వాములు హాజరుకానున్నారు. భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించేందుకు వేగంగా అడుగులు వేస్తుండ గా.. ఆంధ్రప్రదేశ్ ఈ గ్రీన్ వర్క్ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మారనుంది. భారత దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్ను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ ఆర్థిక వ్యవస్థకు మానవ వనరుల కేంద్రంగా ఎదగనుంది.

## సీఎం చంద్రబాబు స్ఫూర్తితో మార్గదర్శులుగా ప్రజాప్రతినిధులు...



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ఇద్దరు ప్రజా ప్రతినిధులు ముందుకొచ్చారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వినుకొండలోని ఎస్టీ వర్గాలకు చెందిన 100 కుటుంబాలను దత్తత తీసుకుంటానని సీఎంకు తెలిపారు. తాను నిర్వహిస్తున్న శివశక్తి ఫౌండేషన్ తరవున వారి అభ్యాఎద్ధికి కృాఎషి చేస్తానని చీఫ్ విప్ చెప్పారు. అలాగే తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కూడా తన నియోజకవర్గంలో వంద పేద కుటుంబాలను దత్తత తీసుకుంటామని సీఎంకు వివరించారు. పీ4పై ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న వీరిద్దరూ ఈ ప్రకటన చేశారు. పీ4 కార్యక్రమం స్ఫూర్తితో పాఠశాలలు, ట్రిబుల్ ఐటీ వంటివాటిల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించేలా కార్యక్రమాలు చేపడుతోన్నట్టు మంత్రి కొలుసు పార్ధసారథి సీఎంకు చెప్పారు. బడుగు వర్గాల్లోని పేదలకు, ప్రతిభ కనబరిచే వారికి ఆర్థిక సాయం అందిస్తానని మంత్రి తెలిపారు. పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి ముందుకొచ్చిన వీరికి సీఎం అభినందనలు తెలియచేశారు. మరింత మంది ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలువునిచ్చారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

● రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వెల్లడి ● గుంటూరులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి
● రాష్ట్రంలో 1065 తల్లులు పాలిచ్చే గదుల ఏర్పాటు ● అంగన్వాడీల ద్వారా ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తల్లిపాలు బిడ్డకు అమృాఎతంతో సమానమని, తల్లిపాల ప్రాధాన్యతను తెలియచేసే లక్ష్యంతోనే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించటం జరుగుతుందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు –2025 కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ మరియు శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, రాష్ట్ర స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తో కలసి పాల్గొన్నారు. సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన తల్లులు చిన్నపిల్లలకు పాలిచ్చే గదిని, రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఏర్పాటు చేసిన చిన్నపిల్లలకు పాలిచ్చే గదుల ఫోటో ప్రదర్శనను మంత్రి , సూర్యకుమారి పరిశీలించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు –2025 సభను రాష్ట్ర స్త్రీ , శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, రాష్ట్ర స్త్రీ , శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తో కలసి జ్యోతి వెలిగించి ప్రారంభించి ప్రపంచ తల్లిపాల వారోత్సవాల –2025 ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ పిల్లలకు తల్లి పాలు ఇవ్వటం కలిగే ప్రయోజనాలపై విస్తృాఎత స్థాయిలో అవగాహన కలిగించేందుకే ప్రతి సంవత్సరం ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు అగష్టు 01 నుంచి 07వ తేది వరకు నిర్వహిస్తున్నారన్నారు. . బిడ్డకు జన్మనిచ్చినఅరగంట లోపే తల్లి ముర్రి పాలు త్రాగించటం ద్వారా నిమోనియా, డయేరియా ఇతర ఇన్ఫెక్షన్లు రావని , వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు, పిల్లలకు కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టి బాల సంజీవనీని అందిస్తున్నా మన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీ , శిశు సంక్షేమంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని 55,607 అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు పౌష్టికారం, విటమిన్ టాబ్లెట్లు, నిరంతరం వైద్యుల సూచనలు, సలహాలు, వైద్య పరీక్షలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1065 తల్లులు పిల్లలకు పాలిచ్చే గదులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. బావి తల్లులైన బాలికలు తల్లిపాల ప్రాధాన్యత విద్యార్ధి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృాఎత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించటంతో పాటు, గర్భిణీలకు, చిన్నారులకు పంపిణీ చేసే పౌష్టికారహారం సకాలంలో సరఫరా చేయటం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి మాట్లాడుతూ తల్లిపాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేయటం, తల్లిపాల సంస్కృాఎతి ప్రోత్సాహానికి ప్రాధ్యాన్యత ఇద్దాం అనే నినాదంతో ప్రపంచ తల్లి వారోత్సవాలు 2025 నిర్వహించటం జరుగుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తూ ప్రపంచ తల్లి పాల వారోత్సవాలకు అత్యధిక ప్రాధ్యనత వేస్తుందన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ తల్లి పాల వలన పిల్లలకు కలిగే ప్రయోజనాలని. వివరించారు. అంగన్వాడీలు, ఆశాలు మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచే తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. తల్లి పిల్లలకు పాలు ఇవ్వటం వలన పిల్లల ఆరోగ్యంతో పాటు, తల్లికి ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. జిల్లాలో పాలిచ్చే తల్లులకు బహిరంగ ప్రదేశాల్లో 11 పాలిచ్చే కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయటం జరిగిందని, అవసరమైన అన్ని ప్రాంతాల్లో పిల్లలకు పాలిచ్చే కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.సభలో రిటైర్డ్ డిఎంహెచ్ డా. కేశవులు తల్లి పాలు పట్టించకపోవడం వల్ల పిల్లలకు కలిగే అనర్దాలు అంశంపై , మహిళా కళాశాల హోమ్ సైన్స్ ప్రొఫెసర్ డా. అనిత పిల్లలకు తల్లి పాలు పట్టించే విధానాలపై , ఎయిమ్స్ కమ్యూనిటీ , ఫ్యామిలీ మెడిసిన్ వైద్యులు డా. లిఖిత బెస్ట్ ఫీడింగ్ ప్రాముఖ్యతపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్లు టీ ప్రవీణా, ఎం శిరీషా, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పీపీజీ ప్రసునా, అంగన్వాడీ సూపర్వైజర్లు , కార్యకర్తలు , మహిళలు విద్యార్దులు పాల్గొన్నారు.

# వేగంగా అమరావతి నిర్మాణ పనులు

● వచ్చే మార్చి నాటికి అధికారులు, ఉద్యోగుల కోసం 4 వేల ఇళ్లు పూర్తి ● కాలువలు, రిజర్వాయర్ల పనులు వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి ● 900 మంది అమరావతి రైతులకే కౌలు పెండింగ్ ఎవరెన్ని కుట్రలు పన్నినా రాజధాని నిర్మాణం పూర్తి చేస్తాం ● మంత్రి నారాయణ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎవరెన్ని కుట్రలు చేసినా అమరావతిని మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని మంత్రి నారాయణ స్పష్టం చేసారు...అసలు అమరావతిలో పనులే జరగడం లేదని ఆరోపణలు చేస్తున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలని సూచించారు...రాజధాని నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు మంత్రి నారాయణ...శాఖమూరు రిజర్వాయర్,కొండవీటి వాగు,గ్రావిటీ కెనాల్ తో పాటు అనంతవరం పార్కును మంత్రి నారాయణ పరిశీలించారు..ఆ తర్వాత మీడియాతో మంత్రి.మాట్లాడారు.

అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి 2014–19 మధ్యలోనే టెండర్లు పూర్తిచేసి పనులు కూడా ప్రారంభించాం...గత ప్రభుత్వం మూడుముక్కలాటతో మొత్తం నాశనం చేసింది...అసలు రాజధాని ఎక్కడో క్లారిటీ ఇవ్వలేదు...రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న టెండర్లు క్లోజ్ చేయడంతో పాటు ఇతర ఆర్ధిక అంశాలను కొలిక్కి తీసుకొచ్చి పాత నిర్మాణాలపై ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేసి ముందుకెళ్తున్నామన్నారు మంత్రి...ప్రస్తుతం రాజధానిలో అన్ని పనులు ప్రారంభమయ్యాయి...వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు అధికారులు,ఉద్యోగులకు సంబంధించి 4 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు...ఇదే సమయంలో రోడ్లు,డ్రనేజి పనులు కూడా దాదావు పూర్తికావచ్చినట్లు చెప్పారాయన...అయితే లేఅవుట్ రోడ్ల డిజైన్లు మాత్రం ఈనెలాఖరుకు ఐఐటీ నిపుణులు ఫైనల్ చేస్తారని అన్నారు. ఇక రాజధానిలో వరద ముంపు నివారణ కొరకు కాలువల డిజైన్లు నెదర్లాండ్స్ అధికారులతో చేయించామన్నారు.

# రిజిస్ట్రేషన్ విధానంలో పలు సంస్కరణలు చేపట్టిన ప్రభుత్వం

● రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి ● గుంటూరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిశీలించిన మంత్రి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గుంటూరు కొరిటపాడు లోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మంగళవారం పరిశీలించారు. అర్బన్ మ్యుటేషన్ , రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వెంటనే ఇస్తున్న విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రయోగాత్మకంగా నాలుగు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అర్బన్ మ్యూటేషన్ , రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ అమలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం రెండు విధానాలు అమలు చేస్తున్న అంశాన్ని పరిశీలించిన మంత్రి ముందుగా గుంటూరుకు చెందిన ఆలపాటి సుధాకర్ వారి భార్య అయిన ఆలపాటి నాగ లీలావతికి దఖలు దస్తావేజు ద్వారా ట్రాన్స్ఫర్ చేసిన విధానాన్ని పరిశీలించి , వారికి ట్రాన్స్ఫర్ చేసిన దస్తావేజులు నగరపాలక సంస్థలో పేరు మార్చిన సర్టిఫికేట్ ను అందజేశారు. అనంతరము రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 13 నెలల్లో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో పలు రకాల సంస్కరణలు చేపట్టడం జరిగిందన్నారు. మొట్ట మొదటిగా సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో రెడ్ పోడియం ను తీసివేసి అందరూ సమానమనే భావన తీసుకువచ్చామన్నారు. ఎవరైన రిజిస్టర్ కొరకు వచ్చిన దగ్గరి నుండి వారికి డాక్యుమెంట్లు అందించే సమయం కేవలం ఒక గంట లోపే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతున్నదని చెప్పినప్పటికి గుంటూరుకు చెందిన ఆలపాటి సుధాకర్ తన భార్య పేరున దఖలు దస్తావేజు ద్వారా కేవలం 15 నిమిషాల 30 సెకండ్లలో స్కాన్ , ఈకేవైసీ పూర్తి చేసి ట్రాన్స్ఫర్ దస్తావేజులు అందించినట్లు తెలిపారు. ఇది ఆనందకరమైన విషయమన్నారు. ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని సులభతరమైన విధానాలను అవలంబించి తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయటం జరుగుతున్నదన్నారు. అంతే కాకుండా పారదర్శకంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. గతంలో స్లాట్ బుకింగ్ లు పెట్టడం జరిగిందని , పది నిమిషాల్లో స్లాట్ బుక్ చేసుకుని ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయిచుకోవడం ద్వారా పని సులభతరం అవుతుందన్నారు. 1,14,000 డాక్యుమెంట్లను వినియోగదారులకు పంపిణీ చేయడం జరిగిందని , అలాగే సుమారు ఎనిమిది వేల మ్యారేజ్ సర్టిఫికేట్లను వారు అడగక ముందే వాట్సప్ ద్వారా వారికి పంపడం జరిగిందని , ఇది ఒక మంచి ప్రక్రియ అన్నారు. వాట్సప్ ద్వారా ఇంటి వద్దకే డాక్యుమెంట్స్ పంపిస్తున్నామన్నారు. డెవలప్మెంట్ జీపీఏ ఫీజు , పార్టనర్ షిప్ రద్దు చేయడం జరిగిందన్నారు. ఆటో మ్యూటేషన్ అద్భుతమైన ప్రక్రియని ఎనీవేర్ రిజిస్ట్రేషన్ లో కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని సరిదిద్దడం జరుగుతుందన్నారు. గత పాలకులు ఎనీవేర్ రిజిస్ట్రేషన్ పై తీసుకున్న విధానంపై పూర్తిస్థాయిలో దృాఎష్టి పెట్టి విచారణ జరిపిస్తామన్నారు. ఎనీవేర్ రిజిస్ట్రేషన్ పై చాలా మోసాలు జరిగాయని తమ దృాఎష్టికి వచ్చిందని , ఇకపై అక్రమాలు జరగకుండా పకడ్బంధీగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రయోజనాలు , ప్రజల శ్రేయస్సు కోరి ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ డి. శైలజ , సబ్ రిజిస్ట్రార్ ఎం. వేంకటేశ్వర రావు , కార్యాలయ సీనియర్ సహాయకులు ధరమ్ తేజ్ , కార్యాలయ సిబ్బంది , రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



## మిథున్ రెడ్డి బెయిల్ పై కోర్టు నిర్ణయం వాయిదా

విజయవాడ, : లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్పై మంగళవారం వాదనలు ముగిశాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఆ కేసులో అరెస్టయిన ఆయన.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

**ఏసీబీ కోర్టులో ఏం జరిగిందంటే..**

ఈ మద్యం స్కామ్లు సంబంధించి ముగ్గురు వ్యక్తులు ఇచ్చిన స్టేట్మెంట్లో ఎక్కడా మిథున్ రెడ్డి పాత్ర ఉందని చెప్పలేదంటూ ఆయన తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే మిథున్ రెడ్డిని సిట్ కస్టడీకి ఇప్పటి వరకు కోరలేదని వారు తెలిపారు. లిక్కర్ స్కామ్ జరగలేదని.. ఈ కేసులో అసలు మిథున్ రెడ్డి పాత్ర లేదని ఏసీబీ కోర్టుకు వారు స్పష్టం చేశారు. దాంతో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును వారు కోరారు.

ఇక సిట్ తరఫు న్యాయవాదులు వాదిస్తూ.. డి కార్ట్ లాజిస్టిక్స్ పై ఆగస్ట్ నుంచి నగదు మిథున్ రెడ్డి కంపెనీల్లో బదిలీ జరిగిందని ఏసీబీ కోర్టుకు ప్రభుత్వ తరఫు న్యాయవాది ఈ సందర్భంగా తెలియజేశారు. పీఎల్ఆర్ కంపెనీ లావాదేవీల్లో లిక్కర్ నగదు బదిలీ అయినట్లు సిట్ ఇప్పటికే గుర్తించిందని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయవద్దంటూ కోర్టును అభ్యర్థించారు. మంగళవారం ఈ వాదనలు విన్న ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది.

జగన్ హయాంలో జరిగిన మద్యం విక్రయాలపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసింది. ఆ క్రమంలో ఈ మద్యం స్కామ్లో కీలకంగా వ్యవహరించిన పలువురిని ఇప్పటికే ప్రభుత్వం అరెస్ట్ చేసింది. అందులోభాగంగా వారిని విచారించింది. దాదాపు రూ. 3500 కోట్ల మద్యం స్కామ్ జరిగినట్లు గుర్తించింది. అదీకాక ఈ మద్యం కుంభకోణం వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ రాజ్ కసిరెడ్డి అంటూ వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి బహిరంగంగా ప్రకటించారు.

ఈ నేపథ్యంలో అతడిని సిట్ అరెస్ట్ చేసి విచారణ రాబట్టింది. అలాగే వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అలాగే మిథున్ రెడ్డిని సైతం అరెస్ట్ చేశారు. ఇక ఈ విచారణలో భాగంగా హైదరాబాద్లోని శంషాబాద్లో దాదాపు 11 కోట్ల నగదును సిట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదును కోర్టు ఆదేశాల మేరకు విజయవాడలోని ఎస్బీఐ బ్రాంచ్కు తరలించారు.

# 13,14,15 తేదీల్లో ఘర్ ఘర్ తిరంగా

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ వెల్లడి



గుంటూరు మేజర్ న్యూస్ : బీజేపీ పార్టీకి గుంటూరు నగరం పుట్టిన ఇల్లు లాంటిది. 1912లో ఏపీకోసం కొండా వెంకటప్పయ్య పోరాటంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్రం తీసుకువచ్చిన వచ్చిన పార్టీ కాంగ్రెస్ అయితే అదే కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేసిన కొండా వెంకటప్పయ్య కృషితో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటనకు భాజపా శ్రేణులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. గుంటూరు పర్యటనలో భాగంగా నగరానికి వచ్చిన పివిఎన్ మాధవ్ కు భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతరావు ఆధ్వర్యంలో నగరంలోని చిల్లీస్ డాబా నుంచి శ్రీ కన్వెన్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున భాజపా నాయకులు కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి మాధవ్ కు స్వాగతం పలికారు ఈ సందర్భంగా తీన్మార్ డబ్బులు గిరిజన సాంప్రదాయ నృత్యాలు పార్టీ జెండాలను చేత భూని హర్షధ్వానాల నడుమ స్వాగతం పలికారు ద్విచక్ర వాహనాల ర్యాలీ ఆకట్టుకుంది జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్ష్యుడు నిర్వహించిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు మాట్లాడుతూ 40మండలాలు,130పోలింగ్ బూత్ లు రాజధాని అమరావతి ఉన్న జిల్లా గుంటూరు బీజేపీ నూతన సారధి మాధవ్ సారథ్యంలో పార్టీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలి అని హర్షం వ్యక్తం చేశారు . రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ బీజేపీ అధ్యక్షుడు గా గుంటూరు పల్నాడు పర్యటన విజయవంతంగా పూర్తి చేసాం.దేశంలో 21రాష్ట్రాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాలన కొనసాగిస్తోంది. దేశంలో బీజేపీ పాలనపై ప్రజలలో ఆదరణ రోజురోజుకూ పెరిగిపోతుంది.రాష్ట్రంలో నరేంద్ర మోడీ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని గుర్తు చేస్తూ బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి చెప్పాలని కోరారు.

ఆగస్ట్15న అమృత మహోత్సవ పేరుతో జాతీయ జెండా పట్టుకొని13,14,15 తేదీన ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు.. కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు కు అన్యాయం జరుగుతుందని కొంతమంది అనడం చూస్తే బాధగా ఉందన్నారు. జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిలో అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి,జోనల్ ఇంచార్జి సన్నారెడ్డి దయాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర హెడ్ క్వార్టర్ ఇన్చార్జి మకుటం శివ, టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, పార్లమెంటు కన్వీనర్ భీమినేని చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శనక్కాయల అరుణ, మాజీ ఎమ్మెల్యే ధార సాంబయ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాండురంగ విట్టల్, అబ్దుల్ ఖుదూస్, మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నవనీత్ కృష్ణారెడ్డి, అవుల నాగేంద్ర యాదవ్, నాయకులు డాక్టర్ ఉమాశంకర్ చరక కుమార్ గౌడ్, వై. వి. సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాస్, పాల్గొన్నారు

## స్కేటింగ్ క్రీడాకారిణిని అభినందించిన శాప్ చైర్మన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విశాఖపట్టణానికి చెందిన అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడాకారిణి ఆకుల సాయి సంహితని శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందించారు. విజయవాడలోని శాప్ కార్యాలయం లో శాప్ ఛైర్మన్ను క్రీడాకారిణి సాయి సంహిత మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. దక్షిణ కొరియాలో గత నెల 24వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ జరిగిన ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్-2025లో ఆర్టిస్టిక్ సీనియర్ షో స్మాల్ గ్రూప్ విభాగంలో గోల్డ్ మెడల్, ఆర్టిస్టిక్ సీనియర్స్ పెయిర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

## దుర్గమ్మని దర్శించుకున్న మంత్రి అచ్చెన్న దంపతులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళ వారం ఉదయం మంత్రి అచ్చెన్న దంపతులు ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేదమంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అచ్చెన్న దంపతులకు ఆలయ ఈవో సీనా నాయక్ అమ్మవారి చిత్రపటాన్ని అందచేశారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలు, సుఖసంతోషాలతో ఉండాలని, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి మరిన్ని పెట్టుబడులు రావాలని, పంటలు బాగా పండి, రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మంత్రి అచ్చెన్న తెలిపారు.

# తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే లిక్కర్ స్కాం

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి లిక్కర్ స్కాం అంతా తాడేపల్లి డైరెక్షన్ లోనే జరిగిందని.. ఈ స్కాంలో విస్తుపోయే నిజయాలతో పాటు గుట్టలు గుట్టలు నగదు కట్టలు, వీడియోలు బయటకు రావడంతో వైసీపీ నీచ పత్రికలో, ఛానల్ లో అబద్దపు ప్రచారం చేస్తున్నారని.. వివేకా హత్యను డైవర్ట్ చేసినట్లే.. ఈ లిక్కర్ స్కాంలో వెంకటేష్ నాయుడిని తమ వాడు కాదని టీడీపీకి అంటగట్టలాని చూస్తున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. టెక్నాలజీ ద్వారా వాస్తవాలు బయట పడ్డా వైసీపీ నేతలు బుకాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివేకారెడ్డి హత్యను ఎలా డైవర్ట్ చేశారో.. నేడు లిక్కర్ స్కాంను కూడా డైవర్ట్ చేసి వైసీపీ నీలి మీడియాలో అబద్దాలు ఎలా వడ్డి వారిస్తున్నారో వీడియో ప్రజంటేషన్ ద్వారా వివరించారు.లిక్కర్ స్కాంలో విస్తుపోయే వాస్తవాలు బయట పడుతున్నాయి. డెన్ లలో గుట్టలుగుట్టలుగా నోట్ల కట్టలు బయట పడుతున్నాయి, నోట్ల కట్టలను లెక్కిస్తున్న దృశ్యాలు ప్రజల ముందుకు వచ్చాయి. జగన్ రెడ్డికి సన్నిహితులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి, బాలాజీ గోవిందప్ప, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి లాంటి తాడేపల్లి ప్యాలస్ తో సబంధం ఉన్న అనేకమంది ఆధారాలు బయటపడుతున్నాయి. వెంకటేష్ నాయుడు ఎవరు అంటే చెవిరెడ్డి భాస్కర్ కు అత్యంత సన్నిహితుడు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఆత్మలాంటి వాడు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి సంబంధించిన అనే ఆర్థికపరమైన అంశాలు చూసే వ్యక్తి ఈ విషం అనేక రకాలుగా ధృవీకరింపపడుతోంది. వెంకటేష్ నాయుడు తమకు సంబంధంలేదని.. అతను టీడీపీకి చెందిన వాడని ఫోటోలు బయట పెడుతున్నారు. సాధారణంగా టీడీపీ పార్టీ ఆఫీసులో, ఇంటి దగ్గర ప్రజాదర్భార్ లు పెడుతున్నారు. కొన్ని వందల మంది వచ్చి చంద్రబాబు, లోకేష్ ల గారితో ఫోటోలు దిగుతారు.. ఒక ఫోటోదిగినంత మాత్రాన వాళ్ల మనిషి అని చెప్పడానికి ఆస్కారం ఉండదు. జగన్ కు, చెవిరెడ్డికి వెంకటేష్ నాయుడు అత్యంత సన్నిహితుడు అని చెప్పడానికి మా వద్ద టెక్నికల్ ఎవిడెన్స్ ఉంది. వ్యక్తులు ఏరోజు, ఎక్కడ ఉన్నారో వాళ్ల మొబైల్ టేటాను బట్టి తెలుసుకోవచ్చు. ఆ టెక్నాలజీని ఉపయోగించి 06.06.2023 న వెంకటేష్ నాయుడు, విజయసాయిరెడ్డి, బాలాజీ గోవిందప్ప, బోనేటి చాణిక్య లతో జర్నలిస్ట్ కాలనీలో ఉన్నాడని తెలుస్తుంది. వెంకటేష్ నాయుడు మీవాడు కానప్పుడు 06.06.2023 న మీ నేతలతో ఎందుకు మీటింగ్ పెట్టాడు. 18.06.2023 న మిథున్ రెడ్డిని అపోలో ఆసుపత్రి వద్ద కలిశాడు. మీ కు ఏమి సంబంధం లేకుండా ఎందుకు కలిశాడు. నిందిలుగా ఉన్న ప్రతి ఒక్కరిని వెంకటేష్ నాయుడు అనే వ్యక్తి రకరకాల సందర్భాల్లో అనే ప్రాంతాల్లో కలిసిన అంశాన్ని సిట్ ఆధారలతో సహా ప్రూవ్ చేశాకా ఎందుకు బుకాయిస్తున్నారు. చేతిలో అవినీతి రోత పత్రిక ఉందని ఏది పడితే అది రాస్తున్నారు.

**సునితమ్మకు అండగా ఉంటాం:** సొంత అన్న చేతిలో తండ్రిని కోల్పోయిన న్యాయం కోసం పోరాడుతూ.. ఏళ్లు క్షోభిస్తున్న సునితమ్మకు మేము అండగా నిలబడతాం. తప్పకుండా వివేకా హత్య కేసులో నిందితులకు శిక్ష పడుతుంది. న్యాయం గెలుస్తుందని ఆశాభావ వ్యక్తం చేస్తున్న.

## రామాయం పోర్ట్ పై పలు నిర్ణయాలు

### చర్చించిన మంత్రి వర్గ సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు తొలి దశ నిర్మాణ గడువు పెంపు, పోర్ట్ డ్రాఫ్ట్ ని 16 మీటర్ల నుండి 18.5 మీటర్లకు పెంపు ప్రతిపాదనల్ని పరిశీలించి సిఫారసులు చేసేందుకు ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉప సంఘం పలు అంశాలు పరిశీలిన చేసింది.వెలగపూడి సెక్రెటేరియట్ రెండవ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన సమావేశం లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి వర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ లు పాల్గొన్నారు. రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు పునరుద్ధరణ, డ్రెడ్జింగ్, అంతర్గత, బాహ్య రోడ్లు, రైలు అనుసంధానం మెరుగుపరిచే ప్రతిపాదనలు, పోర్టు ఫేజ్ -1 పనులను పూర్తి చేయడానికి సమయం పొడిగింపు అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం- మంత్రి కందుల దుర్గేష్

### 43 మందికి వైద్య సేవలు నిమిత్తం రూ.30,31,151 విలువైన చెక్కుల పంపిణీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎంఆర్ పేదలకు వరమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం నిడద వోలు క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా 43 మంది బాధిత లబ్ధిదారులకు వైద్య సేవలు నిమిత్తం రూ.30,31,151 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒక ఎల్ వోసీ లెటర్ నిడదవోలు మంత్రి క్యాంపు కార్యాల యంలో మంగళవారం అందజేశారు. అందులో 42 మంది లబ్ధిదారులకు రూ. 23,31,151 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ.7 లక్షల విలువైన ఎల్ వోసీ సిఫారసు లెటర్ ను రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అందించారు. ఇప్పటివరకు 12 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గంలో 235 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, ఎల్ వోసీల ద్వారా రూ.2,14,74,593 ల లబ్ధి చేకూర్చామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. దీన్ని బట్టి చూస్తే పేద ప్రజల ఆరోగ్యం గురించి కూటమి ప్రభుత్వం ఎంత తపన పడుతుందో ఈ అంకెలు నిదర్శనమన్నారు. పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ సంజీవని లాంటిదని, పేదలకు సీఎంఆర్ఎఫ్ తో భరోసా కలుగుతుందని, నిరుపేదల ప్రాణాలు కాపాడుతోందని వెల్లడించారు. రాష్ట్రంలో పేద ప్రజలకు విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని మంత్రి దుర్గేష్ అన్నారు. నిరంతరం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆరోగ్యం విషయంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమకు దరఖాస్తు అందిస్తే తాము సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తులు చేరవేస్తామని తద్వారా ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ ప్రజలకు సూచించారు. ఇది నిరంతర ప్రక్రియని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పంపిణీ కార్యక్రమం



ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అండగా ఉంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## టిటిడి ఆలయాలకు చేరిన సౌభాగ్యం మెటీరియల్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆగష్టు 08వ తేదీన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్తంగా టీటీడీకి చెందిన 51 ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు 51 ఆలయాలకు చేరుకున్నాయి. వరలక్ష్మీ వ్రతం రోజున టీటీడీ ఆలయాలలో సౌభాగ్యం పేరుతో మహిళలకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో టీటీడీ ఆధ్వర్యంలో నడుసున్న 51 ఆలయాలలో సౌభాగ్యవతులకు గాజులు, శ్రీ పద్మావతి అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, పసుపు దారాలు, శ్రీ పద్మావతీ అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించనున్నారు. ఈ సందర్భంగా సుమంగళి ద్రవ్యాలను సౌభాగ్యవతులకు పంపిణీ చేసేందుకు ఓ అజ్ఞాత భక్తుడు విరాళంగా అందించిన 8 లక్షల గాజులు, 1.40 లక్షల కంకణాలు, 1.40 లక్షల పసుపు దారాలు, 1.40 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను సదరు ఆలయాలకు చేరుకున్నాయి. సదరు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా తిరుపతి నుండి పంపిన సౌభాగ్యం మెటీరియల్ ను సౌభాగ్యవతులకు అందించేందుకు ఆయా ఆలయాల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎరువుల సరఫరా పెరిగేలా ప్రణాళిక రూపొందించాలి

### సొసైటీలు, మార్క్ ఫెడ్ లకు ఎరువుల అందజేయాలి - వ్యవసాయ అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కు అన్ని సహకార సంస్థలలో, ప్రైవేట్ కంపెనీలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మంగళవారం అధికారులను ఆదేశించారు. ఎరువుల సరఫరా పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి సూచించారు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఎరువులు, వాటి సరఫరా, కొన్ని ప్రాంతాలలో యూరియా సరఫరాపై అందుతున్న సమాచారం పై మంగళవారం విజయవాడలో వ్యవసాయ అధికారులు, జిల్లా కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు అధికారులను ఉద్దేశించి మంత్రి మాటాడుతూ రాష్ట్రంలో ఏ రైతు ఎరువుల కోసం ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సహకార సంస్థను అధికారులు పర్యవేక్షిస్తూ, అందరికి ఎరువులు అందుతున్నాయా లేదా అని తనిఖీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందు చూపుతో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తో సంప్రదించి మిగిలిన రాష్ట్రాల కంటే ఎక్కువ పరిమాణంలో ఎరువులను రాష్ట్రానికి తెప్పించినా కూడా పలు ప్రాంతాలలో యూరియా సరఫరాపై పత్రికలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న వార్తలు వస్తున్నాయన్న విషయాన్ని గ్రహించి వాటి కారణాల గురించి మంత్రి వాకబు చేశారు. శ్రీకాకులం జిల్లాలో ఎరువుల కొరత అంటూ వచ్చిన వార్తలపై కలెక్టర్ ను మంత్రి ప్రశ్నించగా వంశధార ప్రాజెక్టు లో ముందుగా నీటిని విడుదల చేయడం వల్ల విస్తీర్ణం పెరిగిందని, జిల్లాకు 12000 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం ఉందని అందుకు గాను 18000 మెట్రిక్ టన్నుల ఎరువులు (9000 సొసైటీలుం 9000 ప్రైవేట్ కంపెనీలకు) అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్వప్నీల్ దినకర్ మంత్రికి వివరించారు. .

**తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు**

రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల కొరత అంటూ కొన్ని పత్రికలు, వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మొద్దని మంత్రి తెలిపారు

2025 ఖరీఫ్ సీజన్ కు రాష్ట్రంలో 16.76 లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులను (యూరియా- 6.22 లక్ష టన్నులుబీ డి.ఏ.పి - 2.60 లక్ష టన్నులుబీ ఎం.ఓ.పి %-% 0.70 లక్ష టన్నులుబీ యస్ యస్ పి %-% 0.94 లక్ష టన్నులుబీ కాంప్లెక్స్ లు %-% 6.30 లక్ష టన్నులు) పంపిణీకి కార్య చరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 7.14 లక్ష మెట్రిక్ టన్నుల (యూరియా 2.98 లక్ష మెట్రిక్ ట న్నులు, డి.ఏ.పి - 0.46 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం.ఓ.పి- 0. 65 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.45 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు- 2.59 లక్ష మెట్రిక్ టన్నులు) ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. , ఏప్రిల్ నుండి ఆగస్ట్ 5వ తేదీ వరకు రాష్ట్రంలో 8.11 లక్ష మెట్రిక్ టన్నుల అవసరం (జూలై నెలవరకు) కాగా, 8.80 లక్ష మెట్రిక్ టన్నుల (యూరియా -2.91 లక్ష మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి - 1.48 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి - 0.21 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.73 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు- 3.48 లక్ష మెట్రిక్ టన్నులు) ఎరువులు సరఫరా అయ్యాయని తెలిపారు . ఖరీఫ్ పంట కాలానికి 15.94 లక్ష మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులు (యూరియా- 5.89 లక్ష మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి %-% 1.94 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి %-% 0.87 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 1.18 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు - 6.07 లక్ష మెట్రిక్ టన్నులు), రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో రైతాంగానికి కావలసిన మేరకు ఎరువులు అందుబాటులో వస్తామని మంత్రి చెప్పారు.

రాష్ట్రం లో ఇప్పటివరకు ఎటువంటి యూరియా సరఫరాలో జాప్యం రాకుండా కో ఆపరేటివ్ సొసైటీలు, రైతు సేవ కేంద్రాలు, ప్రైవేట్ దుకాణాల ద్వారా గ్రామములో రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

మిగిలిన పంట కాలం లో కూడా యూరియా సరఫరాలలో ఎటువంటి ఇబ్బంది రాదని మంత్రి తెలిపారు. రాష్ట్రానికి ఆగష్టు నెలలో 1.65 లక్ష మెట్రిక్ టన్నులు యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 16000 మెట్రిక్ టన్నులు జిల్లాలకు సరఫరా అయిందని, రాబోవు వారం రోజులలో మరో 27000 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరాకు తగిన చర్యలు చేపట్టామని తెలిపారు.

నానో యూరియా , నానో డి ఏ పి ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి , ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా , ఎరువులను మళ్లింపు చేసిన, ఎం ఆర్ పి ధరల కంటే ఎరువులను అధిక ధరలకు విక్రయించిన వారి లైసెన్స్ లు రద్దు చేయాలని మంత్రి ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఎంతో మేలు చేస్తుంటే వైకాపా విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2023-24 సంవ్సర కాలంలో పీఏసీఎస్, ఆర్ ఎస్ కే ల ద్వారా 6 లక్షల 17 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేస్తే , కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 కాలంలో ఇదే పీఏసీఎస్, ఆర్ ఎస్ కే ల ద్వారా 6 లక్షల 99 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందజేశామని మంత్రి తెలిపారు.

ఈ టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రత్యేక వ్యవసాయ ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా సహకార అధికారులు, జిల్లా మార్క్ ఫెడ్ జనరల్ మేనేజర్లు ,ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు .

## శ్రీలంక జలాల్లోకి ఏపీ మత్స్యకారులు.. నలుగురి అరెస్ట్

కాకినాడ: ఏపీకి చెందిన మత్స్యకారులు శ్రీలంకలో అరెస్టయ్యారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన నలుగురు తమిళనాడులో బోటు కొనుగోలు చేసి వస్తుండగా సముద్ర మార్గంలో దారి తప్పి శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారు. దీంతో అక్కడి అధికారులు వారిని అరెస్ట్ చేశారు. స్థానిక కోర్టులో హాజరుపరచగా న్యాయ స్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. అరెస్టయిన మత్స్యకారులను స్వదేశానికి రప్పించేందుకు శ్రీలంకలోని భారత ఎంబసీ అధికారులతో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సంప్రదింపులు జరుపుతున్నారు.

## ఏటీఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు

### మంత్రి నాదెండ్ల మనోహర్



విశాఖపట్నం : రాష్ట్రంలో మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏటీఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ సరుకులు అందజేస్తామని పేర్కొన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందిస్తామని వివరించారు.

# కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

### కార్మికుల కోసం నియోజకవర్గానికి ఒక భవనం - పైలట్ ప్రాజెక్టుగా విజయవాడ, తిరుపతి, విశాఖలు ఎంపిక
### - ప్రతీ ఫ్యాక్టరీకి ఒక సేఫ్టీ అధికారి - మంత్రి వాసంశెట్టి ప్రకటన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక, కర్మాగార, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ మరియు ఇతర కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఊచకోతకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమంకు పెద్దపీట వేశామన్నారు. అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం పక్కా భవనాలను నిర్మించాలని ప్రతిపాదనను బోర్డు సమావేశంలో తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటెడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశానమన్నారు. అంతేకాకుండ కార్మకులు, వారి కుటుంబ సభ్యులు నైపుణ్యం పెంచే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ప్యాక్టరీలో ఒక సేఫ్టీ అధికారిని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడతాయన్నారు. ఇందుకోసం యూనివర్సిటీలతో ఎంఓయు చేసుకున్నామని వివరించారు.

మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే పెట్టుబడిదా



రుల్లో నమ్మకం పెరిగిందని, పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏడాదికి 50 రోజుల కంటే ఎక్కువ పనిచేసేవారిని కార్మికులుగా గుర్తిస్తున్నామని, నరేగా కార్మికులను గుర్తించడంతో రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో సెస్స్ వసూళ్ల శాతం పెంచటం దృష్టి సారించనున్నామని, వారి రక్షణ కోసం సెస్స్ వసూళ్లపై దృష్టిసారించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులను కూడా పరిగణలోకి తీసుకురానున్నామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ మండలి ఛైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను పున:రుద్ధరిస్తున్నామన్నారు. కార్మికులు సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా అందుకునేలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశాల మేరకు సెస్స్ కలెక్షన్లు పెరగడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014-19 మధ్యలో కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అటుపై అధికారం చేపట్టిన ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాలను అధ్యాయనం చేసి ఉత్తమమైన వాటిని మన రాష్ట్రంలో అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ శేషగిరి బాబు, అడిషినల్ సెక్రటరీ గంధం చంద్రుడు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మైనారిటీ శాఖ ఆస్తుల జాబితా సిద్ధం కోసం కార్యాచరణ

### మైనారిటీ శాఖాధికారులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ కు అనుబంధంగా ఉన్న వివిధ ఆస్తుల జాబితాను సిద్ధం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలని ఆ శాఖాధికారులకు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. మంగళవారం వెలగపూడి సచివాల యం 3వ బ్లాక్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ పేషి లో మంత్రి ఫరూక్ వివిధ అంశాలపై సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ సర్వే కమిషనర్ శిరీన్ బేగం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకు బ్ బాషా, వక్ఫ్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్ తదితరులతో శాఖపరమైన వివిధ అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. మైనారిటీ శాఖలోని అన్ని ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలని,ఆస్తుల రక్షణ, అభివృద్ధికి అవసరమైన చర్య లు తీసుకోవాలని మంత్రి



ఫరూక్ అధికారులను ఆదేశించారు. హజ్ -2026 కోసం యాత్రికుల నుండి దరఖాస్తు గడువు చివరి తేదీ 7 నాటికీ రాష్ట్రానికి కేటాయించిన కోటా 2556 కంటే తక్కువ కాకుండా దరఖాస్తులు అందేలా చూడాలని హజ్ కమిటీ ఈవో ను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి హజ్ యాత్రకు సంబంధించి ఇప్పటివరకు 2222 దరఖాస్తులు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ మహా పోచమ్మ దేవస్థానము
అడెల్లి గ్రామము, సారంగాపూర్ మం॥, నిర్మల్ జిల్లా
లేఖనెం. 2/SMPT/2024, తేది: 02.08.2025.
పత్రిక ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, శ్రీ మహా పోచమ్మ దేవాలయము, అడెల్లి గ్రా॥, సారంగాపూర్ మం॥, నిర్మల్ జిల్లా నందు ఈ క్రింద తెలిపిన వివిధ పద్దులకు బహిరంగ వేలము దేవాలయ ప్రాంగణములో వేయుటకు నిర్ణయించనైనది, ఆసక్తి గలవారు ఇట్టి బహిరంగ వేలములో పాల్గొనవలసినదిగా కోరనైనది. వివరములు ఈ క్రింది విధముగా కలదు.

| క్రమ సంఖ్య | లైసెన్సు హక్కు వివరములు | ధరావత్తు | కాలపరిమితి | పాట జరుగు తేది మరియు సమయం |
|---|---|---|---|---|
| 01 | కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు వేలము | 5,00,000 | తేది: 01.09.2025 నుండి 31.08.2026 వరకు | తేది:02.08.2025 శనివారము ఉదయం 11.00 గంటలకు దేవస్థానం నందు జరుగును |
| 02 | పుట్నాలు ప్యాలాలు అమ్ముకునే హక్కు | 75,000 | | |
| 03 | బొమ్మలు, కంకణాలు, సిడిలు పోటోలు అమ్ముకునే హక్కు | 75,000 | | |
| 04 | ఇతరములు | 75,000 | | |
| 05 | టోల్ ట్యాక్సు వసూలు చేసుకునే హక్కు | 5,00,000 | | |
| 06 | పూలదండలు అమ్ముకునే హక్కు | 75,000 | | |

DIPR.RO.No.6061-PP/CL/Advt/1/2025-26 , Dt: 05-08-2025
సం/-ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
శ్రీ మహా పోచమ్మ టెంపుల్

సంపాదకీయం
editpage@suryaa.com

# అభివృద్ధి బాటలో తెలంగాణ!

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచీ, తన అభివృద్ధికి ఓ కొత్త మార్గాన్ని ఏర్పరుచుకుంది. అన్ని రంగాల్లో వేగంగా పురోగమిస్తూ, దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా మారింది. ఔత్సాహిక పాలన, ప్రజాకేంద్రిత విధానాలు, సాంకేతికత ఆధారిత చర్యలు రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచి అయ్యాయి. హైదరాబాద్ను ప్రగతిశీల స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడం నుంచి, ఔషధ రంగంలో గ్లోబల్ హబ్గా నిలిపించడం వరకు ప్రతిదీ తెలంగాణ విజయగాథగా నిలుస్తోంది. గ్రామీణా భివృద్ధి నుంచి ప్రాజెక్టుల సమర్థ నిర్వహణ వరకు అన్ని రంగాల్లో ముందడుగు వేసింది. హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోంది. స్మార్ట్ సిటీగా రూపాంతరం చెందుతున్న ఈ నగరం శానిటేషన్, ట్రాఫిక్ మేనేజ్మెంట్, వాయు నాణ్యత పరిశీలన, స్మార్ట్ లైటింగ్ వంటి అనేక ఆధునిక సదుపాయాలతో దేశంలో అగ్రస్థానంలో నిలిచింది. గ్రీన్ ఎనర్జీ పై దృష్టి పెట్టడం, మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్స్ , మెట్రో, రింగ్ రోడ్డు వంటివి నగరాన్ని స్మార్ట్ లైఫ్స్టైల్కు సమర్పించాయి. హైదరాబాద్ను ఐటి రంగంలో ముందుండే నగరంగా మలచడం, టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేయడం, స్టార్టప్లకు ప్రోత్సాహం వంటి అంశాలు దీన్ని ఒక మోడల్ సిటీగా నిలిపాయి.

తెలంగాణను "ఫార్మా హబ్ ఆఫ్ ఇండియా"గా కూడా అభివృద్ధి చెందింది. హైదరాబాద్కి "బల్క్ డ్రగ్ కాపిటల్" అనే పేరు రావడం వెనుక ప్రభుత్వ ప్రోత్సాహకాలు, శాస్త్రీయ మౌలిక సదుపాయాల కల్పన ఉంది. హైదరాబాద్లో ఉన్న జినోమ్ వ్యాలీ ,ఫార్మా సిటీ లాంటి ప్రాజెక్టులు ప్రపంచ స్థాయి పరిశోధనలకు వేదికలుగా మారాయి. టీకాలు, ఔషధ ఉత్పత్తుల్లో దేశంలోని 40 శాతం వరకు తెలంగాణే సరఫరా చేస్తోంది. కోవిడ్-19 సమయంలో వ్యాక్సిన్ తయారీ, సరఫరాలో తెలంగాణ ప్రముఖ పాత్ర పోషించింది. ఇది రాష్ట్రం ఆర్థిక పురోగతిలో భాగస్వామ్యం మాత్రమే కాదు, దేశానికి సేవ అని కూడా చెప్పుకోవాలి. హైదరాబాద్ నగరం ఇప్పుడు దేశంలోనే కాక, అంతర్జాతీయంగా కూడా స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందింది. ఎలక్ట్రానిక్ సిటీ, టెక్ మాహీంద్ర, హైటెక్ సిటీ, గచ్చిబౌలి వంటి ప్రాంతాలు దేశీ, విదేశీ కంపెనీలకు కేంద్ర బిందువులుగా మారాయి. మౌలిక సదుపాయాలు, ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్, స్మార్ట్ పార్కింగ్, ఆధునిక డ్రైనేజ్ వ్యవస్థలతో హైదరాబాద్ నగరం సాంకేతికత ఆధారిత నగరంగా ఎదుగుతోంది. మెట్రో రైలు వంటి బహుళ రవాణా వ్యవస్థలు ప్రజలకు సౌకర్యాన్ని అందిస్తూ నగర అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ దేశంలోనే అత్యుత్తమ రహదారి వ్యవస్థలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది నగరాభివృద్ధికి దోహదం చేయడమే కాకుండా, రవాణా వేగాన్ని పెంచి, పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటుకు ప్రేరణ కలిగిస్తోంది. ఓ ఆర్ ఆర్ చుట్టూ ఏర్పడుతున్న టౌన్షిప్స్, కమర్షియల్ హబ్లు నగరానికి కొత్త రూపునిస్తుండగా, ట్రాఫిక్ తగ్గించి వాతావరణ కాలుష్యాన్ని కూడా నియంత్రిస్తోంది.

ఆధునిక భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ మొదటి స్థానంలో నిలుస్తోంది. 2014లో రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణా , తక్కువ సమయంలోనే సమగ్ర అభివృద్ధి వైపు దూసుకెళ్తోంది. స్మార్ట్ సిటీల నిర్మాణం, టెక్నాలజీ అభివృద్ధి, రవాణా వ్యవస్థలో ఆధునికత, ఫార్మా పరిశ్రమలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడం, ఇవన్నీ కలిపి తెలంగాణను ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబెట్టాయి. పాలకులు తీసుకున్న దృష్టికోణం, నిర్వహణ పద్ధతులు, ప్రజల ఆకాంక్షల పట్ల సమగ్ర దృష్టితో వ్యవహరించడం ద్వారా ఈ మార్పులు సాధ్యమయ్యాయి. తెలంగాణలో మున్సిపల్ అభివృద్ధి అత్యంత వేగంగా జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "పట్టణ ప్రగతి" కార్యక్రమం ద్వారా శుభ్రత, డ్రైనేజీ, గ్రీనరీ, ఆధునిక వీధి విద్యుత్ వ్యవస్థ వంటి అంశాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్లో అమలవుతున్న ఓఆర్ఆర్ (ఔటర్రింగ్రోడ్) వలన నగర అభివృద్ధి సమతుల్యం గా విస్తరించింది.తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో సాంకేతికతను ప్రవేశపెట్టి, డిజిటల్ లెర్నింగ్ను ప్రోత్సహిస్తోం ది. టి-సాట్ ,మన టివి వంటి కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థులకు విద్యను చేరువచేస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో డిజి -క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడం, విద్యార్థులకు ట్యాబ్స్ , ల్యాప్టాప్స్ పంపిణీ చేయడం ద్వారా సాంకేతికంగా వారిని శక్తివంతులుగా తీర్చిదిద్దుతోంది. మౌలిక వసతులపై ప్రభుత్వ పెట్టుబడులు విద్యా గుణాత్మకత ను పెంచుతున్నాయి.తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, వినియోగంలో సంచలనాత్మక అభివృద్ధి జరిగింది. రాష్ట్ర ఏర్పాటుకి ముందు విద్యుత్ కోతలు ఎక్కువగా ఉండేవి. కానీ ప్రస్తుతం రాష్ట్రం విద్యుత్లో స్వయం సమృద్ధిని సాధించింది. వ్యవసాయ ఉద్దేశాలకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా చేయడం ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకుంటోంది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు నీటి సరఫరా మరియు నీటి సంరక్షణలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఇప్పుడు తెలంగాణలో చేపట్టిన మరో అభివృద్ధి కార్యక్రమం గెరియాట్రిక్ వార్డుల ఏర్పాటుగా నిలిచింది. వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ఆసుపత్రి వసతులు కల్పించడం అనేది తెలంగాణ ప్రభుత్వ ప్రగతిశీల దృష్టిని ప్రతిబింబిస్తుంది. పాతికేళ్ళు పైబడిన వృద్ధులు ఇప్పుడు తమకు అవసరమైన వైద్య సహాయం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన వార్డుల్లో చికిత్స పొందగలుగుతున్నారు. వృద్ధులకు ప్రత్యేక నర్సింగ్, పోషణ, వాతావరణం కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ చర్యలు తెలంగాణను ఒక మానవతా కేంద్రిత అభివృద్ధి రాష్ట్రంగా నిలిపాయి.

ఇక మరో కీలకమైన ప్రగతి రంగం - ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు. తెలంగాణ ప్రస్తుతం దేశంలోనే టాప్లో నిలుస్తోంది ఈవీ వాహనాల వినియోగంలో. హైదరాబాద్ వంటి మేధోనగరంలో యువత, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఈవీ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రోత్సాహక పథకాలు, ట్యాక్స్ మినహాయింపులు, చార్జింగ్ స్టేషన్ల స్థాపన వంటి చర్యలే. దీని వల్ల వాతావరణ కాలుష్యం తగ్గే అవకాశం ఉంది. అలాగే, స్వయం సమృద్ధి లక్ష్యాన్ని తెలంగాణ ముందుకు తీసుకెళ్తోంది. టీక్యూహబ్, వైజాగ్ హబ్ లాంటి ప్లాట్ఫామ్స్తో రాష్ట్రం పరిశ్రమల్లో కూడా ఈవీ వినియోగాన్ని బలపరుస్తోంది.

ఇలా పరిశీలిస్తే, తెలంగాణ అన్ని రంగాలలోను ముందంజలో ఉంది. స్మార్ట్ నగర నిర్మాణం, ఫార్మా హబ్గా ఎదగడం, టెక్నాలజీ వినియోగం, రహదారుల విస్తరణ, వృద్ధుల కోసం వైద్య పరంగా ప్రత్యేకంగా దృష్టి పెట్టడం, పర్యావరణానికి అనుకూలమైన వాహనాల ప్రోత్సాహం వంటి అనేక అంశాల్లో తెలంగాణ ఒక రోల్ మోడల్గా నిలుస్తోంది. కేవలం అభివృద్ధి అనే పదాన్ని నినాదంగా కాకుండా, ఆచరణలో చూపించగలిగిన రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకుంటోంది. అన్ని రాష్ట్రాలకు ఇది ఒక స్ఫూర్తిదాయక మోడల్గా నిలిచింది.




# 'గేమ్ చేంజర్స్'గా స్థానిక ప్రభుత్వాలు!

- 243(జి) అధికరణ ప్రకారం స్థానిక సంస్థలకు మూడు మార్గాలలో నిధులు
- 2021-2026 మధ్య 5 ఏళ్ళ కాలంలో స్థానిక సంస్థలకు రూ.4.36 లక్షల కోట్లు
- ఆర్థిక సంఘాల సిఫారస్సులతో స్థానిక ప్రభుత్వాలకు నిధులు
- సొంతంగా ఆర్జిస్తున్న ఆదాయం జిడిపిలో కేవలం 0.6% మాత్రమే
- తాత్కాలిక ఉపశమన చర్యలు మినహా పటిష్టానికి కనిపించని దీర్ఘకాల యోచనలు



సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యుడు
ఏపీ శాసనమండలి - అమరావతి

స్థానిక సంస్థలు స్వశక్తితో పైకి ఎదగడానికి, అభివృద్ధి చెందడానికి మూడు అంశాలు కీలకం. ఒకటి ఫైనాన్సెస్ (నిధులు), రెండు ఫంక్షన్స్ (విధులు), మూడు ఫంక్షనరీస్ (ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు). ఈ మూడు సమకూరడానికి, సవ్యంగా ముందుకు సాగడం కోసమే చారిత్రాత్మకంగా పేర్కొనే 73,74 రాజ్యాంగ సవరణలు జరిగాయి. ఈ సవరణలు జరిగాక, స్థానిక సంస్థల పనితీరు అంతకుముందు కంటే కొంతమేర మెరుగైన మాట నిజం. కాని ఆశించిన ప్రయోజనాలు ఒనగూడినట్లేనా అన్నది చర్చనీయాంశం.

ముందుగా స్థానిక సంస్థలకు అందుతున్న నిధులు, సొంతంగా అవి ఆర్జిస్తున్న ఆదాయం గురించి మాట్లాడుకోవాలి. మన రాజ్యాంగంలోని 243(జి) అధికరణ ప్రకారం స్థానిక సంస్థలకు మూడు మార్గాలలో నిధులు సమకూరుతాయి. కేంద్ర ఆర్థిక సంఘం, రాష్ట్రఆర్థిక సంఘం, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వాటికి నిధులు అందుతాయి. ఇవికాక సొంతంగా అవి ఆదాయం ఆర్జించాలి. 15వ కేంద్ర ఆర్థిక సంఘం 2021-2026 మధ్య 5 ఏళ్ళ కాలంలో స్థానిక సంస్థలకు రూ. 4.36 లక్షల కోట్లు కేటాయించింది. దీనికి అదనంగా ఆయా రాష్ట్రాల ఆర్థిక సంఘాల సిఫార్సుల మేరకు ఆ రాష్ట్రాల పరిధిలో ఉన్న స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు అందుతున్నాయి. ఇక వాటి సొంత ఆదాయాన్ని పరిశీలిస్తే, ఇటీవల రిజర్వుబ్యాంకు నివేదిక ప్రకారం దేశంలోని స్థానిక సంస్థలు దేశ స్థూల ఉత్పత్తి (జిడిపి)కి 60% మేర సమకూరుస్తుండగా, అవి సొంతంగా ఆర్జిస్తున్న ఆదాయం జిడిపిలో కేవలం 0.6% మాత్రమే ఉంది. అది కూడా దేశంలోని పెద్ద నగరాలు ఆర్జిస్తున్న ఆదాయం కారణంగానే.దేశంలోని అత్యధిక మున్సిపాలిటీలలో సిబ్బందికి సకాలంలో జీతాలు అందని దుస్థితి నెలకొ ని ఉంది. ఇక దేశంలోని వేలాది గ్రామాలలో బ్లీచింగ్ పౌడరు కొనడానికి కూడా వాటికి నిధుల లభ్యత లేదని వార్తాపత్రికలలో కథనాలు వస్తు న్నాయి.

స్థానిక సంస్థలు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నాయా? అని పరిశీలన చేస్తే స్థానిక స్వపరిపాలనలో కీలకమైన ప్రణాళిక, అభివృద్ధి, కార్యనిర్వహణలకు సంబంధించి పనులు చేపట్టడంలో స్థానిక సంస్థలు చాలా వరకు విఫలం చెందుతున్నాయి. కారణం రాష్ట్ర ప్రభుత్వాల వైఖరే. ఎందుకంటే, రాజ్యాంగం 11వ షెడ్యూల్లో పొందుపర్చిన 29 అంశాలను పలు రాష్ట్రాలు ఇప్పటి వరకు పూర్తిగా స్థానిక సంస్థలకు బదలాయించలేదు. తమకు రాజ్యాంగ బద్ధంగా అందవలసిన నిధులు, విధులకు సంబంధించి దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరిగాయి. ఇప్పటికీ జరుగుతున్నాయి కూడా. ఆందోళనలు ఉధృతమైనప్పుడు తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకుంటున్నారే తప్ప పూర్తి స్థాయిలో 29 అంశాలను బదలాయించి స్థానిక సంస్థలను 'ఎంపవర్' చేయడం లేదు. ఎవరు అధికారంలో ఉన్నా జరుగుతున్న తంతు మాత్రం ఇదే. కేంద్రప్రభుత్వం పట్టణాభివృద్ధి ప్రణాళికలలో భాగంగా 'స్మార్ట్ సిటీస్ మిషన్' అనే పథకం చేపట్టి రూ. 2.05 లక్షల కోట్లతో 100 నగరాల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం లక్ష జనాభా దాటిన ప్రాంతాలను మున్సి పల్ కార్పొరేషన్ గా గుర్తించాలి. ఆ లెక్కల ప్రకారం దేశంలో 269 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. ప్రస్తుత జనాభాను పరిగణన లోకి తీసుకుంటే లక్ష జనాభా దాటిన నగరాలు దేశంలో 600 పైగానే ఉన్నాయి. అంటే మొత్తం నగరాలలో ఆరోవంతు నగరాలలోనే 'స్మార్ట్ సిటీస్' మిషన్ పథకం అమలవుతోంది. మరి మిగతా నగరాల పరిస్థితి ఏమిటి?

నగరాలలో, దేశంలో పట్టణీకరణ వివరీతంగా పెరిగిపోయాక పట్టణాలలో మురికివాడలు పెరిగిపోయాయి. అడ్డదిడ్డంగా ఆక్రమణలు విస్తరించాయి.తాజా లెక్కల ప్రకారం పట్టణ జనాభాలో 17శాతం మంది మురికివాడలలో నివసిస్తున్నారు. అక్కడ ఉండేవారికి మౌలిక సదుపాయాలు సమకూర్చడం కార్పొరేషన్లకు తలకు మించిన భారంగా ఉంది. ఇక ఆక్రమణల విషయానికి వస్తే దేశంలో ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, బెంగుళూరు, చెన్నై మొదలుకొని దాదాపుగా అన్ని నగరాలు ఈ సమస్యతో సతమతమవుతున్నాయి. గత ఏడాది బెంగుళూరులో కురిసిన వానలకు వాననీరు నిలబడిపోయి నగరం పూర్తిగా మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది. ఆక్రమణల తొలగింపులో ప్రభుత్వాల ఉదాసీనత ప్రజల పాలిట శాపంగా మారింది. హైదరా బాదులో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'హైడ్రా' లాంటి వ్యవస్థను ఇప్పుడు దేశంలోని అన్ని నగరాలలో చేపట్టాలన్న డిమాండ్ పెరుగుతోం ది. ప్రధాన నగరాలలో ఆక్రమణలు తొలగించి మురుగునీరు, వాననీరు పోయేందుకు డ్రెయిన్లు పూడిక తీయించేందుకు కూడా స్థానిక రాజకీ యాల కారణంగా ప్రభుత్వాలు వెనుకాడుతున్నాయి.

ఇక స్థానిక సంస్థల అభివృద్ధిలో 3వ కీలక అంశమైన ఫంక్షనరీస్ (ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు) విషయానికి వస్తే పరిపాలనా సంబం ధిత విధాన నిర్ణయాలు తీసుకొనే ప్రజాప్రతినిధుల మధ్య ఇటీవల కాలం లో రాజకీయ పరమైన ఏకాభిప్రాయం లోపిస్తోందని, ఫలితంగా అభివృ ద్ధికి ఆటంకం కలుగుతున్నదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. కాగా, దేశంలో కేరళ రాష్ట్రం త్రికరణశుద్ధిగా 73,74 రాజ్యాంగ సవరణల స్ఫూర్తిని ఆచరణలో చూపిస్తున్నది. అక్కడి గ్రామ సచివాలయ వ్యవస్థ రాష్ట్ర సచివాలయ వ్యవస్థకు నమూనాగా నిలుస్తోంది. అదే విధంగా రాజ్యాంగ బద్ధంగా బదిలీ కావలసిన 29 అంశాలను సంపూర్ణం గా స్థానిక ప్రభుత్వాలకు బదిలీ చేయడం కేరళ సాధించిన ఘనత. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకం క్రింద దేశవ్యాప్తంగా 300 కోట్లకు పైగా పనిదినాలు చేపట్టగా కేరళలో కేటాయించిన పని దినాల్లో 90 శాతం మేర ఉపయోగించు కోగలిగారు. అయితే, ఈ పథకం క్రింద ఉపాధి కూలీలకు పని కల్పించడంలో దేశ సగటు 55 శాతం మాత్రమే కావడం గమనార్హం. స్థానిక ప్రభుత్వాల్లో ప్రధాన సమస్యగా మారిన అవినీతిని నిరోధించడా నికి, విచారించడానికి కేరళ ప్రభుత్వం "అంబుడ్స్ మన్" వ్యవస్థను ఏర్పాటు చేసింది. కేరళ తర్వాత పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో కూడా స్థానిక స్వయంపాలిత ప్రభుత్వాలు సమర్థవంతంగా, ఆదర్శవంతంగా పనిచేస్తున్నాయి. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ప్రజల భాగస్వామ్యంతో సర్వీస్ ప్రొవైడర్లు (సేవలందించేవారు) గా, వెల్ఫేర్ ఏజెంట్లుగా (సంక్షేమ ప్రతినిధులు), రెగ్యులేటర్లు (క్రమబద్ధీకరించేవారు) గా, ఫెసిలిటేటర్లు (సహాయకారులు)గా తమ బాధ్యతలను నిర్వహించడం వల్ల ఫలితాలు అందుతున్నట్లు అక్కడి ప్రభుత్వాలు పేర్కొంటున్నాయి.

స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలలో సామాజిక న్యాయం పాటించడం వల్ల పరిస్థితులు మెరుగయ్యే అవకాశం ఉన్నదా? అనేది పరిశీలా నాంశం. ఇప్పటికే దేశంలోని అనేక రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలలో మహిళలకే 50 శాతం రిజర్వేషన్లు కల్పించాయి. పంచాయితీరాజ్ వ్యవస్థలో ప్రస్తుతం మహిళల సగటు ప్రాతినిధ్యం 48శాతంకు పెరగడం గొప్ప ముందడుగుగా చెప్పాలి. రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న నిబంధన ఉన్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు బీసీలకు 50 శాతం మించి రిజర్వే షన్లు అందిస్తున్నాయి. తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీచేసింది. న్యాయపర మైన అడ్డంకులు ఎదురుకాకుండా ముందస్తు వ్యూహంతో వారు అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రిజర్వేషన్ల మోడల్ విజయవ ంతమైతే, చాలా రాష్ట్రాలు అదే దారిలో పయనించే అవకాశం ఉంది.

స్థానిక సంస్థల రిజర్వేషన్ల పెంపుదలకు, వాటి అభివృద్ధికి సంబంధం ఉంటుందా? అన్న అంశాన్ని శాస్త్రీయంగా అంచనా వేయాల్సి ఉంది. అయితే, రిజర్వేషన్ల పెంపుదల వల్ల కచ్చితంగా గ్రామీణ ప్రాంతాలలో సామాజిక నాయకత్వం బలపడుతుంది. స్థానిక సంస్థలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాల్లో ఇంతకు ముందుకంటే ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉంది. మహిళల భాగస్వామ్యం పెరిగాక స్థానిక సంస్థల పనితీరు గతంలోకంటే మెరుగైనట్లు తేలింది. స్థానిక స్వయంపాలన బలోపేతం అయితేనే, పట్టణ గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి సాధించగలవు. అయితే స్వయంపాలనలో సొంతనిర్ణ యాలు ఉండాలి. స్థానిక సంస్థల ఆధ్వర్యంలో పనిచేసే వివిధ కమిటీలకు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలి. స్థానిక సంస్థల పరిధిలోని మట్టి, ఇసుక, గనులు వంటి సహజ వనరులపై వచ్చే ఆదాయం కొంతమంది అక్రమార్కుల జేబుల్లోకి వెళ్ళకుండా చూడాలి. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో ఉండే మురికివాడలను అభివృద్ధి చేసుకోవాలి. యుద్ధ ప్రాతిపదిక ఆక్రమణల తొలగింపు కార్యక్రమం జరగాలి.

రాజకీయ ఒత్తిళ్ళకు తలవొగ్గని తెలంగాణ 'హైడ్రా' తరహా వ్యవస్థను అన్ని రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలి. మహాత్మాగాంధీ స్వాతంత్ర్యం లభిం చిన సమయంలో 'మనం స్వాతంత్ర్యం సాధించుకొన్నాం. ఇది గొప్ప విజయమే. అయితే తదుపరి గ్రామ స్వరాజ్యం సాధించాలి. అదే నిజ మైన స్వాతంత్ర్యం' అని అన్నారు. 2047 నాటికి ప్రధాని మోదీ చెబు తున్న 'వికసిత భారత్' రావాలన్నా, ఆ సమయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెబుతున్నట్లు వికసిత ఆంధ్ర సిద్ధించా లన్నా.. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి సాధికారత తో పని చేయగలగాలి. అలా జరిగినప్పుడు స్థానిక ప్రభుత్వాలు దేశాభివృద్ధిలో 'గేమ్ చేంజర్స్' అవుతాయి.

# ప్రజాతీర్పుకు సంకెళ్ళు?

- తీవ్ర ప్రతీకార లక్ష్యాలుగా మారుతున్న తెలుగునాట రాజకీయాలు
- ప్రజాస్వామ్య స్థిరత్వంపై తలెత్తుతున్న సందేహాలు
- అధికారం కోల్పోయిన బిఆర్ ఎస్, వైసీపీలపై అవినీతి ఆరోపణల వెల్లువ
- వరుస విచారణలతో ఆందోళన పథంలో ఇరు పార్టీల నేతలు
- తమపై ఆరోపణలకు సమాధానం చెప్పలేక వ్యక్తిగత విమర్శలు



తేజస్వి
హైదరాబాద్

తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణల్లో రాజకీయ పరిస్థితులు గత కొన్నేళ్లుగా తీవ్రంగా ప్రతీకార స్వరూపంగా మారుతు న్నాయి. రాజకీయ ప్రత్యర్థులను అణిచివేయడం, వ్యక్తిగత స్థాయిలో లక్ష్యంగా చేసుకొని అరెస్టులు చేయడం, కేసులు నమోదు చేయడం వంటి చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్య స్థిరత్వంపై సందేహాలు తలెత్తుతున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2012లో సీబీఐ చేత అరెస్టు కావడం, ఆ తర్వాత 2023లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు కావడం వంటి ఘటనలు ఈ ఆరోపణలకు బలాన్ని చేకూర్చాయి. అధికారంలో ఉన్న పార్టీలు తమ శక్తిని ప్రతిపక్షాలపై దాడులకు వినియోగిస్తున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి .ఇక ఇదే పరిస్థితి ఇప్పుడు తెలంగాణలోనూ చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికా రాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్)పై కూడా విచారణలు, కేసుల అంశాలు ముందుకు వస్తున్నాయి. ఆయన హయాంలో చేపట్టిన కొన్ని ప్రాజెక్టులపై ఆరోపణలు, కేంద్ర సంస్థల దర్యాప్తు ఇలా అన్నీ చూస్తే, ప్రతీకార రాజకీయాల పరంపర తెలంగాణను కూడా చుట్టేస్తుందన్న భయాలు కలుగుతున్నాయి. ఈ విధంగా చూస్తే తెలుగు రాష్ట్రాల్లో రాజకీ యాలు ప్రజాస్వామ్య ధర్మాలను విస్మరించి, వ్యక్తిగత కక్షలు తీర్చుకునే మాదిరిగా మారిపోతున్నాయని స్పష్టంగా చెప్పొచ్చు.

తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణల్లో ప్రభుత్వాల ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి మరియు యువతకు ఉపాధి కల్పనై ఉండాలి. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు, ప్రతీకార భావనల వైపు దృష్టి మళ్లకుండా, ప్రజల జీవితాల్లో సుస్థిరమైన మార్పును తీసుకురాగలిగే పాలన లక్ష్యంగా పెట్టుకోవాలి. పాలకుల దృష్టి సంక్షేమ పథకాలు, పెట్టుబడుల ఆహ్వానం, పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయ రంగంలో మద్దతు, మరియు నైపుణ్యాల అభివృద్ధిపై ఉండాలి. ప్రజాస్వా మ్యంలో ఓటు ద్వారా వచ్చిన అధికారాన్ని ప్రజల ప్రయోజనాలకే వినియోగించాలి.

ఇలాంటి దిశగా దృష్టి సారించినప్పుడు మాత్రమే ప్రజలు ప్రభుత్వాన్ని నిజంగా అనుభవిస్తారు. ఉచిత పథకాలతో పాటు స్థిర ఆదాయ మార్గాలు, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడుతుంది. విద్య, ఆరోగ్య రంగాలలో బలమైన సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణం నుంచి పట్టణం వరకు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. పాలకులు క్షణిక రాజకీయ లాభాల కోసం కాకుండా, భవిష్యత్ తరాల కోసం కార్యాచరణలు రూపొందిస్తే ప్రజాస్వామ్యం నిజంగా ప్రభావవంతమైనదిగా మారుతుంది.

తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వాలు పారిశ్రామిక వృద్ధిని ప్రథమ లక్ష్యంగా చేసుకోవాలి. ఈ ప్రాంతాల్లో యువత భారీగా ఉన్న నేపథ్యంలో, వారిని ఆదరించే స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించాలంటే పరిశ్రమలే ప్రధాన మార్గం. ప్రభుత్వాలు కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల వాతావరణం కల్పించాలి. భూముల కేటాయింపు, విద్యుత్, నీటి లాంటి మౌలిక వసతుల కల్పనతో పాటు, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి పారదర్శకంగా నిర్వహించాలి. ఈ విధంగా పరిశ్రమలపై నమ్మకాన్ని పెంచితేనే దేశీయ, విదేశీ పెట్టుబడులు తెలుగు రాష్ట్రాలకు రానిస్తాయి. పెట్టుబడులు వచ్చినప్పుడు మాత్రమే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ప్రతి ఫ్యాక్టరీ, పరిశ్రమ స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది. ప్రభుత్వాలు నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణలతో యువతను సిద్ధం చేయాలి. ఐటీ, తయారీ ఫార్మా, అగ్రి-టెక్ వంటి రంగాల్లో ప్రత్యేక పార్కులు ఏర్పాటు చేసి, ఆ రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహించాలి. ప్రత్యేక పారిశ్రామిక మండలులు (ఇండస్ట్రియల్ కారిడార్స్), మెగా ప్రాజెక్టులకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పిస్తే, ఉద్యోగాల విస్తరణతోపాటు ఆదాయ సృష్టి కూడా భారీగా జరుగుతుంది. ఈ విధంగా పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ఆహ్వానం, ఉపాధి అవకాశాల పెంపు అనే మూడు ముఖ్యమైన క్షేత్రాల్లో ప్రభుత్వాలు సమన్వయంగా ముందుకెళ్తే, తెలుగు రాష్ట్రాలు ఆర్థికంగా బలపడతాయి. దీనివల్ల రాష్ట్ర ఆదాయ వృద్ధి మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంతాల దశ మారుతుంది. ఒక పరిశ్రమ ఓ మండలాన్ని, ఒక పెట్టుబడి ఓ జిల్లాను, ఒక ఉద్యోగం ఒక కుటుంబాన్ని మార్చగల శక్తి కలిగి ఉంటుంది. కాబట్టి, సంక్షేమంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని, పరిశ్రమలు మరియు ఉపాధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం తక్షణ అవసరం.

తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కేవలం పరిశ్రమల పెంపుదలకే కాకుండా, రైతులు, మధ్యతరగతి మరియు బీదవర్గాల అభివృద్ధిపైనా సమగ్రమైన దృష్టి సారించాలి. వ్యవసాయ రంగం మన దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం. రైతులకు తగిన మద్దతు ధర, సాగునీటి వనరుల విస్తరణ, ఆధునిక పద్ధతులపై శిక్షణ, సరళమైన రుణాల లభ్యత వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. రైతుకు ఖర్చుతో సరిపడే ఆదాయం వచ్చే విధంగా మార్కెట్ వ్యవస్థను మెరుగుపరచాలి. శాసనాలు, విధానాలు అన్నీ రైతు ప్రయోజనాలను కాపాడేలా ఉండాలి.ఇక మరోవైపు, రాష్ట్రాల్లో పెరుగుతున్న మధ్యతరగతి, మరియు పేద వర్గాల భద్రత కూడా అత్యంత కీలకం. ఈ వర్గాలకు ఆరోగ్యం, విద్య, భద్రత, ఉపాధి వంటి అంశాల్లో మద్దతు అవసరం. మధ్యతరగతికి సబ్సిడీలు, పన్ను మినహాయింపులు, చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహం లాంటి చర్యలు అవసరం. పేదవర్గాలకు మాత్రం ఉచిత రేషన్, సంక్షేమ పథకాలు కాకుండా వారికి విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి మార్గాల ద్వారా స్థిరమైన జీవనోపాధి కల్పించాలి. లక్ష్యంగా ఉన్న అభివృద్ధి వారికీ చేరే విధంగా పాలన ఉండాలి.

అంతే కాదు,ప్రభుత్వం తెలుగురాష్ట్రాలను 'నాలెడ్జ్ ఎకానమీ' (జ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ)గా మార్చే దిశగా అడుగులు వేయాలి. విద్య రంగాన్ని, ముఖ్యం గా టెక్నాలజీపై ఆధారపడే విద్యను ప్రోత్సహించాలి. గ్రామీణ విద్యను బలోపేతం చేసి, ప్రభుత్వ పాఠశాలలు నాణ్యతలో ప్రైవేటులకు పోటీగా తయారవ్వాలి. తలంపుల నుంచి ఆవిష్కరణలు పుట్టేలా టెక్ ఇన్క్యుబేటర్లు, స్టార్టప్ హబ్లు ఏర్పాటుచేయాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రీన్యూవబుల్ ఎనర్జీ వంటి భవిష్యత్ రంగాల్లో యువతకు శిక్షణలివ్వాలి. టెక్నాలజీ శక్తితో రాష్ట్రాలు ప్రపంచ మార్కెట్లో పోటీ పడగలిగితేనే నూతన అభివృద్ధికి బలం చేకూరుతుంది.

ఇలా ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన పాలక పార్టీలు, బదులుగా తమ రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకార చర్యలు చేపట్టడంలో సగం సమయాన్ని గడుపుతున్నారు. ప్రతిపక్ష నేతలను అరెస్టులు చేయడం, కేసులు దాఖలు చేయడం ఈ రాజకీయ సన్నివేశంలో సాధారణమైపోతున్నాయి. 2012లో జగన్మోహన్ రెడ్డి అరెస్ట్, 2023లో చంద్రబాబు నాయుడు అరెస్ట్ వంటి ఘటనలు ఈ ప్రతీకార రాజకీయాల కచ్చితమైన ఉదాహరణలు. ఈ పరిస్థితి ఇప్పుడు కేసీఆర్ వైపు కూడా వెళ్ళిపోతోందని అనిపిస్తోంది. ఇలాంటి వ్యవహారాలు ప్రజాస్వామ్య పునాదులను కూలిపోయేలా చేస్తాయి. ఇప్పుడు పత్రిక, టీవీ ఛానెల్ తెరిస్తే కనిపించే వార్తలన్నీ అరెస్టులు, స్కాంలు, రాజకీయ విమర్శల చుట్టూ తిరుగుతున్నాయి. ప్రజల జీవనోపాధి, రైతుల సమస్యలు, విద్యార్థుల అవసరాలు, కాలువల మరమ్మత్తులు, రహదారి నిర్మాణాలు, గ్రామీణాభివృద్ధి వంటి కీలక విషయాలు వార్తలలో కనిపించడమే లేదు. ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి కార్యక్రమాల కన్నా, ఏ నాయకుడిపై ఏ కేసు పెట్టారు, ఎవరు ఎవరిని విమర్శించారు అనే విషయాలకే ప్రాధాన్యం పెరిగిపోయింది. ఇది ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోంది. మీడియా ప్రజల అవసరాలపై దృష్టి పెట్టి, పాలకులను కట్టడి చేసే స్థాయిలో ఉండాలి కానీ, రాజకీయ తుపానులే ఎత్తి చూపించే వేదికగా మారకూడదు. ఈ విధమైన రాజకీయ వాతావరణం ప్రజలలో అవిశ్వాసాన్ని పెంచి, శాసనసభల గౌరవాన్ని హరించేస్తోంది. రాజకీయ నాయకులు తమ శక్తిని తక్షణాత్మక ప్రత్యర్థి నాశనంలో కేటాయించకుండా, నిజంగా ప్రజల సంక్షేమం కోసం వినియోగించాల్సి ఉంది. రైతులకు సహాయం చేయ డం, పరిశ్రమలను అభివృద్ధి చేయడం, ఉద్యోగాలను పెంపొందించడం, విద్య మరియు ఆరోగ్య రంగాల్లో నాణ్యతను మెరుగుపరచడం ముఖ్యంగా ఉండాలి. ప్రజల ఆర్థిక స్వావలంబనకు దారితీయడం మాత్రమే సమాజానికి దీర్ఘకాలిక లాభాలను ఇస్తుంది. కాబట్టి తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఈ ప్రతీకార దృష్టి నుంచి ప్రజోపయోగ దృష్టికి మార్పు తక్షణం అవసరం. ఇప్పటి నుంచి పాలకులుశాసనసభల గౌరవాన్ని పునఃస్థాపించి, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యం అన్న భావంతో ముందుకు సాగాలి. కక్షాపూరిత రాజకీయాలను వదలి, దేశ అభివృద్ధికి దోహదపడే విధానాలను దిశగా పాలనలో మార్పు తీసుకురావాలి. ఇలాంటి సవాళ్ల మధ్య కూడా ప్రజాస్వామ్యం ఎదగాలంటే, రాజనేతలు ఒకచోట సమష్టిగా నిలబడి ప్రజల భవిష్యత్తు కోసం పనిచేయాల్సిన సమయం ఇది. ప్రతీకార రాజకీయాలకు స్వస్తి పలికి , సంక్షేమ పాలనతో తెలుగు రాష్ట్రాలను అగ్రదశలో నిలిపే ధోరణి నేటి తెలుగు రాష్ట్రాల పాలకులకు ఉండటం ఇప్పుడు అత్యవసరం.

## మేధావులారా కళ్ళుతెరవండి ...గుడ్లు ఉరమండి

దేశంలొ , రాష్ట్రంలో లౌకికవిధానం మంటకలిసిపోతుంది. పాలకులు మత మౌఢ్యాన్నిపెంచిపోషిస్తున్నారు. కొన్నిరాష్ట్రాలలో ఇప్పటికే విద్యార్థుల సిలబస్ లో చరిత్రతొలగించి , వాటిస్థానంలో మతపరమైన అంశాలు చొప్పించారు . గీతను , భూత వైద్యాన్నికూడా భోదిస్తున్నారు . మేధావులనబడేవారు ఇప్పటికయినా మెల్కోని, ఈదుస్థితి నుండి ప్రజలను చైతన్యం చెయ్యకపోతే దేశం అధోగతికావటం తథ్యం. మనరాష్ట్రంలో పుట్టపర్తి సాయిబాబా శతజయంతి ని రాష్ట్రపండుగగా చెయ్యాలని ఒక జివో విడుదలచేసింది. నంబరు 862 . లౌకికదేశంలో ఒక బాబా పుట్టినరోజుని ప్రభుత్వ పండగగా జరుపుకోవటం బహుశ దేశ చరిత్రలో ఇదే మొదటిది కావచ్చు.ఏబాబా చరిత్ర చూసినా ఏముందిగర్వకారణం ...హత్యలు అత్యాచారాలు , భూకుంభకోణాలు , మాదకద్రవ్యాల అమ్మకాలు అన్నట్లుగా బాబాల ఆశ్రమలు తయారైనాయి. ఆశ్రమాలన్ని ఆధ్యాత్మికంపేరుతో నేరసామ్రాజ్యాలుగా మారిపోయాయి.డేరాబాబా , ఆసారామ్ బాపూ ,రాంపాల్ బాబా ఇంకా చాలామంది బాబాలు జైల్లలో మగ్గుతున్నారు. నిత్యానంద బాబా దేశం విడిచిపారిపోయాడు.

కానీ డేరాబాబా మాత్రం ప్రతి ఎన్నికలసమయంలో పెరోల్ మీద వచ్చిపోతున్నాడు .రాజకీయనాయకులకుబాబాలకు అంతదగ్గర సంభందాలు ఉన్నాయి .సాయిబాబా ఒకమోసకారి .మాజిక్కులు నేర్చుకుని వాటిని మహత్యలుగా ప్రచారం గావించుకుని వేలకోట్లు కూడబెట్టాడు .ఇలాంటివారిని ది డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీ ఆక్ట్ 1954 క్రింద అరెస్టు చెయ్యాలి. చేయకపోగా శతజయంతులు చెయ్యటం విచారకరం.ఈయన ఒక హోమో సెక్స్ బాబా .ఇతరదేశాలలోకూడా ఈయన అనైతికచేష్టలు మారుమోగిపోయాయి. ఆరోజుల్లో పత్రికలను చూస్తె తెలుస్తుంది.పుట్టపర్తి ఆశ్రమములో 1993 జూన్ 6 అరహత్యలు జరిగాయి. ఎవరుచేసారు ,? ఎందుకుచేసారు ? విచారించవలసిన బాధ్యత ప్రభుత్వము పైఉంది. ఆపనిచెయ్యలేదు .సాయిబాబా శతజయంతి సందర్బంలో ఆయనగురించి ఏమి సందేశం విడుదలచేస్తుంది ప్రభుత్వం ?మ్యాజిక్కులు నేర్చుకుని మహత్యలుగా ప్రచారం చెయ్యమంటుందా !! చీటింగ్ ఎలాచెయ్యలో నేర్చుకోమంటుందా ?

హోమో సెక్స్ ఎలాచెయ్యలో నెర్చుకోమంటుందా !తనకు మహిమలు ఉన్నాయ్ అనిచెప్పుకునే సాయిబాబా తనకు తుంటి ఇరిగితే సూపర్ స్పెషలిటీ అస్పత్రికి ఎందుకుపోయాడు.?ఇంత గాబరితెగించిన సాయిబాబా పుట్టినరొజు ను ప్రభుత్వ పండగగా ప్రభుత్వం జరుపుతుంటే మేధావులుకి చీమకుట్టినట్లుగా కూడా లేదా ?? మేధావులారా మీరు ఇలాంటి పనికిమాలిన , అప్రజాస్వామిక పనులు ప్రభుత్వాలు ఆచరిస్తుంటే ఇపుడుకాకపోతే ఎపుడు ఉద్యమిస్తారు ?

**.నార్నెవెంకటసుబ్బయ్య , 9290617819**

# ఎంజీ మోటార్ భారత్ లో 6వ వార్షికోత్సవం




ఎంజీ మోటార్ సంస్థ తన ఆరోగ్యకరమైన ప్రయాణాన్ని భారతదేశంలో 6వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లతో జరుపుకుంటోంది. హెక్టార్ మరియు ఆస్టర్ మోడళ్లపై 100% రోడ్డు ఫండింగ్ మరియు ఈఎంఐ హాలిడే ఆప్షన్లను అందిస్తున్న ఎంజీ, ప్రత్యేకంగా హెక్టార్ షార్ప్ ప్రో ఎంటీ ను ₹19.59 లక్షలు (ఎక్స్-షోరూం) మరియు ఆస్టర్ ₹9.99 లక్షల ధర వద్ద అందిస్తోంది. ఈ ఆఫర్లు జులై మరియు ఆగస్టు నెలల్లో పరిమిత కాలపరిమితితో ఉన్నాయి. ఎంజీ హెక్టార్ మరియు ఆస్టర్ మోడళ్లకు చెందిన ప్రత్యేకతను మరియు వినియోగదారుల అనుభవాలను గుర్తిస్తూ, కంపెనీ ఈ ఆఫర్లను ప్రకటించింది. ఎంజీ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అన్ని ఆఫర్లను అందించే దృఢమైన పద్ధతులు ఉపయోగిస్తూ, 8 బిలియన్ల కిలోమీటర్లను భారత దేశం లో ప్రయాణించిన హెక్టార్ మరియు ఆస్టర్ కు విశేషమైన అభిరుచి ఉన్నది. 2019 లో ఇండియాలోని తొలి ఇంటర్నెట్ ఎస్‌యూవీ గా ప్రవేశించిన ఎంజీ హెక్టార్, టెక్నాలజీ, డిజైన్ మరియు భద్రతలో చేసిన తిరుగులేని మద్దతుతో ఉన్నారు. 14-అంగుళాల హెచ్‌డి ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టం, 70ం కనెక్టెడ్ కార్ ఫీచర్లు, మరియు అడ్వాన్స్‌డ్ అదాస్ సూట్ వంటి అత్యుత్తమ ఫీచర్లతో ఎంజీ హెక్టార్ భారతదేశంలో ప్రాధాన్యత పొందింది. ఎంజీ ఆస్టర్, 50ం భద్రతా ఫీచర్లు, ప్రీమియం ఇంటీరియర్స్ మరియు ప్యానోరమిక్ సన్‌రూఫ్‌తో మెమరబుల్ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. 14 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టమ్ (అదాస్) ఫీచర్లతో పాటు, వెంటిలేటెడ్ సీట్స్, వైర్లెస్ ఛార్జింగ్, వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో %ఁ% ఆపిల్ కార్ ప్లే మరియు అప్‌డేట్ అయినఐ-స్మార్ట్ 2.0 వంటివి ఉండి, మోడల్‌కు మరింత ఉత్తవ-ంమైన డిజిటల్ అనుభవాన్ని అందిస్తుంది.

## అమెరికా టారిఫ్ ప్రభావం -భారత వ్యాపారానికి ధోకా


అమెరికా విధించిన 25% టారిఫ్ భారత ఎగుమతులపై గణనీయ-ంమైన ప్రభావాన్ని చూపించనుంది, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, రత్నాలు, యంత్రాలు వంటి ప్రధాన రంగాలలో. దీని వల్ల భారత జీడీపీకి 25-30 బేసిస్ పాయింట్ల నష్టం వాటిల్లే అవకాశం ఉంది. అయితే భారత వ్యాపారాలు "మేక్ ఇన్ ఇండియా" నాణ్యతను బలపరిచి, గ్లోబల్ సరఫరా శృంఖల మార్పులతో తమను తాము సరిపోల్చుకుంటే దీన్ని తట్టుకోవచ్చు. మిగతా దేశాలతో వ్యాపార ఒప్పందాల ద్వారా మార్కెట్ విస్తరణ సాధ్యమవుతుంది. అమెరికాలో టారిఫ్ వల్ల ధరలు పెరిగి సాధారణ వినియోగదారులపై భారమవుతుంది. దీని వల్ల గ్లోబల్ మార్కెట్‌లలో అమెరికా పోటీతత్వం తగ్గే ప్రమాదముంది.

## హీరో మోటోకార్ప్ జూలైలో ధమాకా విక్రయాలు




హీరో మోటోకార్ప్ జూలై 2025లో 4.5 లక్షల ద్విచక్ర వాహనాలను డిస్పాచ్ చేస్తూ 21% యో-యో వృద్ధి సాధించింది. విడా విభాగం 11,200 యూనిట్ల విక్రయాలతో ఆల్‌టైమ్ హై నమోదు చేసింది. కొత్తగా విడుదలైన హెచ్‌ఎఫ్ డీలక్స్ ప్రో మోడల్ మరియు విడా ఈవోటర్ విఎక్స్2 మార్కెట్లో మంచి స్పందన పొందాయి. అంతర్జాతీయంగా 37,358 యూనిట్లు అమ్ముడవడంతో గ్లోబల్ మార్కెట్లో కూడా హీరో దూసుకెళ్తోంది. రాబోయే పండుగ సీజన్‌లో మరింత వృద్ధి ఆశించబడుతోంది.

## ఏఆన్ ఇండియాకు సుశాంత్ సరీన్ నాయకత్వం




ప్రొఫెషనల్ సేవల సంస్థ అయాన్, సుశాంత్ సరీన్‌ను ఇండియా స్ట్రాటజీ మరియు కమర్షియల్ రిస్క్ సొల్యూషన్స్ విభాగానికి హెడ్‌గా నియమించింది. ముంబై కేంద్రంగా పనిచేసే సరీన్, ఇండియా సిఇఒ రిషి మెహ్రాకు రిపోర్ట్ చేస్తారు. గతంలో టాటా ఎఐజిలో ప్రెసిడెంట్‌గా ఉన్న సరీన్‌కు 30 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. రీన్స్యూరెన్స్, అండరైటింగ్, క్లయింట్ ఎంగేజ్‌మెంట్ రంగాల్లో సుశాంత్ నాయకత్వంలో స్థిరమైన వృద్ధి సాధించారు. అయాన్ లో ఆయన కొత్త బాధ్యతలతో వ్యూహాత్మక అభివృద్ధి, క్లయింట్లకు మెరుగైన పరిష్కారాల అందించడంపై దృష్టి ఉంటుంది.

## సిగ్నేచర్ గ్లోబల్‌కు ₹875 కోట్లు ఎన్‌సిడికు ఎం రేటింగ్

సిగ్నేచర్ గ్లోబల్ కంపెనీకి ₹875 కోట్ల నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్ల కోసం కేర్‌ఎడ్జ్ సంస్థ నుండి కేర్ ఎం రేటింగ్ లభించింది. ఈ రేటింగ్ స్థిరమైన భవిష్యత్తు దృక్కోణాన్ని సూచిస్తూ, కంపెనీ బలమైన అమ్మకాల వృద్ధిని కొనసాగించగలదని అంచనా వేస్తోంది. ఆర్థిక సంవత్సరం 25లో 42% పెరిగిన ₹10,290 కోట్ల బుకింగ్‌లు, ₹4,380 కోట్ల కలెక్షన్లు, ఏడాది చివరికి 83% కొనసాగుతున్న ప్రాజెక్టుల బుకింగ్స్, రెండేళ్లలో 100 లక్షల చదరపు అడుగుల ప్రాజెక్ట్‌లు కంపెనీ ఎదుగుదలకు బలమవుతున్నాయి. ఆర్థిక సంవత్సరం 26లో ₹6,000 కోట్ల ఆదాయం అంచనా, రూ. 328 కోట్ల అప్పు తీరుస్తుందని అంచనా, మెరుగైన లిక్విడిటీ స్థితిని సూచిస్తోంది.

## స్ట్రింగ్ మెటావర్స్ లాభాల్లో 298% వృద్ధి

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్, ఆర్థిక సంవత్సరం 26 తొలి త్రైమాసికానికి ₹199.14 కోట్ల ఆదాయం మరియు ₹18.29 కోట్ల నికర లాభం (పిఎటి)ను ప్రకటించింది. కంపెనీ ఆదాయం ఏటా 298% వృద్ధి చెందగా, లాభం 240% పెరిగింది. బ్లాక్‌చెయిన్ నోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫిన్‌టెక్ సేవలు, వెబ్3 గేమింగ్ వంటి విభాగాలు వృద్ధికి ముఖ్య కారణాలు. కంపెనీ నూతనంగా పొందిన కెనడా ఎంఎస్‌బి లైసెన్స్‌తో వర్చువల్ డెబిట్ కార్డులు ప్రపంచవ్యాప్తంగా జారీ చేయగలుగుతుంది. ఆర్టీబి అడ్స్ ద్వారా డిజిటల్ మోనటైజేషన్ కూడా బలపడింది.

## బావిస్టిన్‌కు 50 ఏళ్ల ఘనత జరుపుకున్న క్రిస్టల్




క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ తన ప్రముఖ ఫంగిసైడ్ బ్రాండ్ "బావిస్టిన్" 50 ఏళ్ల విజయయాత్రను ఘనంగా జరుపుకుంది. 1975లో ప్రారంభమైన ఈ ఉత్పత్తి రైతులకు నమ్మకమైన సంరక్షణను అందిస్తూ దేశవ్యాప్తంగా లక్షలాది హెక్టేర్ల పంటలను రక్షించింది. ఆర్థిక సంవత్సరం 25లో 1000 మెట్రిక్ టన్నుల అమ్మకాల్ని దాటి, ఆర్థిక సంవత్సరం 26లో 9% వృద్ధితో 32% మార్కెట్ వాటా లక్ష్యంగా పెట్టుకుంది. మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, గుజరాత్, కర్ణాటకలో గోల్డెన్ జుబ్లీ ప్యాక్ విడుదల చేశారు. "జరూరీ థా, జరూరీ హై, జరూరీ రహేగా" అనే నినాదంతో బావిస్టిన్ భవిష్యత్‌లోనూ కీలక పాత్ర పోషించనుంది.

## ఈ వర్షాకాలంలో ఫ్లూ వ్యాక్సిన్ అవసరమే!



ఈ వర్షాకాలంలో వాతావరణ మార్పులు, తేమ పెరుగుదల వలన రోగనిరోధక శక్తి తగ్గి ఫ్లూ వైరస్‌లు వేగంగా వ్యాపించవచ్చు. భారతదేశంలో ఎ (హెచ్ 1 ఎన్ 1), ఎ (హెచ్ 3 ఎన్ 2), ఇన్‌ఫ్లూయెంజా బి వైరస్‌లు ఏడాదంతా చురుకుగా ఉంటాయి. వీటి నుంచి రక్షణకు ప్రతి సంవత్సరం వ్యాక్సిన్ తీసుకోవడం చాలా అవసరం. ఫ్లూ జలుబుతో పోలిస్తే తీవ్రమైన లక్షణాలు కలిగి ఉంటుంది %-% జ్వరం, శరీర నొప్పులు, తలనొప్పి, వాంతులు వంటి సమస్యలు కలుగుతాయి. పిల్లలతో పాటు వయోజనులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు వ్యాక్సిన్ తీసుకోవాలి. చేతులు శుభ్రంగా ఉంచడం, రోగుల నుండి దూరంగా ఉండడం, మాస్క్ ధరించడం, శుభ్రత పాటించడం వంటివి పాటించాలి. ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల వ్యాధి తీవ్రత తగ్గుతుంది, వ్యయాలు, పని మిస్సు కావడం వంటి సమస్యలు నివారించవచ్చు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి %-% వ్యాధి వచ్చిన తర్వాత కాదు, ముందు జాగ్రత్త అవసరం.

## బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త ఫారెక్స్ ప్లాట్‌ఫారమ్ ప్రారంభం

బ్యాంక్ ఆఫ్ బరోడా తమ కార్పొరేట్, ఎంఎస్‌ఎంఈ ఖాతాదారుల కోసం 'బాబ్ ఎఫ్‌ఎక్స్ వన్' అనే డిజిటల్ ఫారెక్స్ ప్లాట్‌ఫారాన్ని ఆగస్ట్ 4, 2025న ప్రారంభించింది. ఇది తక్షణ డీల్ బుకింగ్, లైవ్ రేట్స్, డాష్‌బోర్డ్ అలర్ట్స్, ట్రాన్సాక్షన్ ట్రాకింగ్ వంటి ఫీచర్లతో ఫారెక్స్ మరియు డెరివేటివ్స్ లావాదేవీలను వేగంగా, సురక్షితంగా మరియు కస్టమర్‌కు అనుకూలంగా నిర్వహించేందుకు సహాయపడుతుంది. ఈ ప్లాట్‌ఫారంతో శాఖా వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే లావాదేవీలు చేయవచ్చు. బ్యాంక్ డిజిటల్ బ్యాంకింగ్‌లో ముందడుగు వేస్తూ, ఆధునిక వ్యాపార అవసరాలను తీర్చేందుకు బాబ్ ఎఫ్‌ఎక్స్ వన్ ను ప్రవేశపెట్టింది.

## టారిఫ్ భయాలు.. మార్కెట్లకు నష్టాలు



ముంబయి: దేశీయ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాలను చవిచూశాయి. ట్రంప్ టారిఫ్ భయాలకు తోడు ఆర్‌బీఐ సమీక్షకు ముందు మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో నేటి (ఆగస్టు 5) ట్రేడింగ్‌లో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా పడిపోగా.. నిఫ్టీ 24,700 మార్క్ కోల్పోయింది.
ఈ ఉదయం 80,946.43 వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా ఒడుదొడుకుల్లోనే సాగింది. ఒక దశలో 80,554 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ చివరకు 308.47 పాయింట్లు తగ్గి 80,710.25 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 24,590-24,733 మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 73.20 పాయింట్లు కోల్పోయి 24,649.55 వద్ద స్థిరపడింది.
టారిఫ్ ఎఫెక్ట్, ముడిచమురు ధరల నేపథ్యంలో రూపాయి విలువ మరింతగా క్షీణిస్తోంది. నేటి ట్రేడింగ్‌లో 15 పైసలు పతనమై 87.81 వద్ద ముగిసింది. నిఫ్టీలో ఇన్ఫోసిస్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు భారీగా నష్టపోయాయి. మార్కెట్ పతనానికి కారణాలివే..
రష్యా చమురును కొనుగోలు చేస్తే భారత్‌పై మరిన్ని సుంకాలు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. సోమవారం రూ.2,566.51 కోట్ల విలువైన ఈక్విటీలను ఎఫ్‌ఐఐలు విక్రయించారు. ట్రంప్ టారిఫ్‌ల భయాలతో చమురు, గ్యాస్ రంగ షేర్లు కుదేలయ్యాయి. దాదాపు 1 శాతం మేర కుంగాయి. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు బుధవారం వెలువడనున్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ.. ప్రస్తుత పరిస్థితుల్లో రేట్ల కోతపై రిజర్వ్ బ్యాంక్ ఆచితూచి వ్యవహరించనుందనే సంకేతాలు కన్పిస్తున్నాయి.

## లిల్లీ హైదరాబాద్ లో డిజిటల్ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం



లిల్లీ మరియు కంపెనీ (ఇండియా) హైదరాబాద్ లో కొత్త టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించింది. ఈ సైట్ లిల్లీ యొక్క గ్లోబల్ ఆపరేషన్స్ లో సమ-ర్థతను పెంచడానికి, మరియు డిజిటల్ సామర్థ్యాలను బలపరిచే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి ప్రాధాన్యత ఇస్తుంది. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%), ఆటోమేషన్, క్లౌడ్ కంప్యూటింగ్, మరియు సాఫ్ట్వేర్ ఉత్పత్తి ఇంజనీరింగ్ వంటి రంగాలలో పోకడలను కలిగి ఉంటుంది. ఈ సైట్ గ్లోబల్ ఆరోగ్య సమస్యలపై పరిష్కారాలను కనుగొనడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ సైట్ గచ్చిబోవ్లీ లో, ఫీనిక్స్ ఈక్వినాక్స్ బిల్డింగ్ లో సుమారు 220,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు అంతస్తులపై నిర్మించబడింది. ఇక్కడ ఇప్పటికే 100 మంది నిపుణులు పనిచేస్తున్నారు, మరియు తదుపరి కొన్ని సంవత్సరాలలో ఉద్యోగుల సంఖ్యను 1,500 వరకు పెంచే ప్రణాళిక ఉంది. ఈ సైట్ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, మరియు శాస్త్రీయ సాంకేతికతలో ప్రావీణ్యం కలిగిన హైదరాబాద్ నగరం గ్లోబల్ హబ్ గా దృష్టి పెట్టనున్నారు. తెలంగాణ ప్రభుత్వం, లిల్లీ వంటి సంస్థలను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని, ఈ సైట్ హైదరాబాద్ కు మరియు భారతదేశానికి మంచి ఆరోగ్య పరిష్కారాలను అందించడంలో సహకరించనుంది అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ ఇన్నోవేషన్ కేంద్రము డిజిటల్ ఆరోగ్య పరిష్కారాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడంలో సాహాయం అందించనుంది. డియోగో రావ్, ఎలై లిల్లీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, ఈ సైట్ ప్రారంభం భారతదేశంలో సంస్థ యొక్క దీర్ఘకాలిక హాజరు మరియు లిల్లీ యొక్క గ్లోబల్ లక్ష్యాన్ని బలపరిచే సంకల్పాన్ని చూపిస్తుందని చెప్పారు. హైదరాబాద్ లో ఉన్న టెక్నికల్ నిపుణత మరియు సహకారం లిల్లీ యొక్క ఆవిష్కరణల కోసం ప్రత్యేకమైన మద్దతు ఇవ్వగలదు.

## ఏథర్ ఎనర్జీ క్యూ1 ఆర్థిక సంవత్సరం 26 వాల్యూమ్, మార్జిన్ సర్జ్

ఏథర్ ఎనర్జీ ఆర్థిక సంవత్సరం 26 క్యూ1లో 97% యో-యో వాల్యూమ్ వృద్ధిని నమోదు చేసింది. ఈ కాలంలో కంపెనీ 46,078 యూనిట్లు అమ్మకాలు సాధించి, గత సంవత్సరం తో పోలిస్తే రెట్టింపు వృద్ధి సాధించింది. తాజా రిటైల్ విస్తరణతో 95 కొత్త ఎక్స్‌పీరియెన్స్ సెంటర్స్ (ఇసిలు) జోడించి, జాతీయ మార్కెట్ షేర్ 14.3%కి పెరిగింది. దక్షిణ భారతదేశంలో ఏథర్ మార్కెట్ లీడర్ గా 22.8% వాటా దక్కించుకుంది, మధ్య భారతదేశంలో కూడా 10.7% వాటా పెరిగింది. ఆర్థికంగా, 83% ఆదాయం పెరుగుదలతో ₹672.9 కోట్ల మొ-ంత్తం ఆదాయం నమోదు చేసింది. అడ్జస్టెడ్ గ్రాస్ మార్జిన్ 117% పెరిగి ₹154.8 కోట్లకు చేరింది, తద్వారా బేటరీ సెల్స్ ధరలు తగ్గడంతో పాటు పరిశోధన మరియు అభివృద్ధి పై పెట్టుబడులు, ప్రీమియం ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో విస్తరణ కారణంగా లాభదాయకత పెరిగింది. ఇబిఐటిడిఎ మార్జిన్ -16%కి మెరుగైంది, గత సంవత్సరం తో పోలిస్తే 1700 బేసిస్ పాయింట్లు పెరిగింది. ఏథర్ తమ రిటైల్ నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా 446 ఇసిలు కు విస్తరించింది. వివిధ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా రిటైల్ ఫార్మాట్లను అందించడం ద్వారా వ్యయ నియంత్రణ మరియు ఆపరేషన్ సమర్థతను పెంచింది. సాఫ్ట్‌వేర్ మరియు చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగాల్లో భారీ పెట్టుబడులు నిర్వహించి, అథర్‌స్టాక్ ప్రో మరియు చార్జింగ్ పాయింట్ల సంఖ్యను 4,032కి పెంచింది.
సిఇఓ మేతా మాట్లాడుతూ, "రిజ్టా విజయంతో ఆర్థిక సంవత్సరం 26 మొదటి త్రైమాసికం అద్భుతంగా ప్రారంభమైంది. దక్షిణ భారతదేశంలో మార్కెట్ లీడర్‌గా నిలిచాము, మధ్య భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్నాము. వచ్చే త్రైమాసికాలలో ఉత్తర భారత మార్కెట్లలోనూ విస్తరణ జరగనుంది. ఎ.ఎస్.పి స్థిరంగా ఉండటం మరియు మార్కెట్ షేర్ పెరగడం మన లాభదాయకతపై దృష్టి చూపుతాయి." అని చెప్పారు.

## ఫోన్‌పే ఇండస్ అప్‌స్టోర్ - ఆల్కటెల్ భాగస్వామ్యం

ఫోన్‌పేయొక్క ఇండస్ అప్‌స్టోర్ మరియు ఆల్కటెల్ వ్యూహాత్మక ఓఈఎమ్ భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యానికి కింద, ఇండస్ అప్‌స్టోర్ అన్ని ఆల్కటెల్ స్మార్ట్‌ఫోన్లలో ప్రీ-ఇన్‌స్టాల్ చేయబడుతుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, యూజర్లు స్థానికంగా రూపొందించిన అప్లికేషన్లను అందుకోవడం, ఆన్‌లైన్ డిస్కవరీ అనుభవాన్ని పొందడం, అలాగే 45 విభాగాలలో వెరిఫైడ్ మొబైల్ యాప్స్ మరియు గేమ్స్ ను కనుగొనడం సాధ్యం అవుతుంది. ఇండస్ అప్‌స్టోర్ 12 భారతీయ భాషలను మద్దతు ఇస్తూ, 10 ప్రాంతీయ భాషల్లో వాయిస్ సెర్చ్ సౌకర్యం అందిస్తుంది. వీడియో ఆధారిత అప్లికేషన్ డిస్కవరీ అనుభవం ద్వారా యూజర్లు అప్లికేషన్లను డౌన్లోడ్ చేయకముందు ప్రివ్యూ చేయవచ్చు. ఇది సాంప్రదాయ యాప్ డిస్ట్రిబ్యూషన్ మోడళ్లకు పటిష్టమైన, యూజర్-సెంట్రిక్ ప్రత్యామ్నాయం ఇస్తుంది. ఇండస్ అప్‌స్టోర్ యొక్క ఈ భాగస్వామ్యం, భారత్‌లో ఆల్కటెల్ యొక్క తిరిగి ప్రవేశానికి మొదటి దశలోనే భాగస్వామ్యం కట్టడం, దేశీయ టెక్నాలజీ పరిష్కారాలను చేర్చే గౌరవంగా చూస్తుంది. ఇది "మేక్ ఇన్ ఇండియా" ప్రోగ్రామ్‌ను శక్తివంతం చేయడానికి నిభంధనమైన పరిష్కారాలను అందించడంలో సహాయపడుతుంది.
ఇండస్ అప్‌స్టోర్ యొక్క ముఖ్య వ్యాపార అధికారి ప్రియా ఎం నరసింహన్ మాట్లాడుతూ, "ఆల్కటెల్‌తో భాగస్వామ్యం ద్వారా, భారతీయ యూజర్లకు స్థానికీకరించబడిన యాప్‌లు అనుభవం ఇవ్వడానికి ఇది ఎంతో ఉత్సాహంగా ఉంది," అని చెప్పారు.

## ఫోన్‌పే ఇండస్ అప్‌స్టోర్ - ఆల్కటెల్ భాగస్వామ్యం



సామ్‌సంగ్ ఏడో తరహా ఫోల్డబుల్ ఫోన్లు - గెలాక్సీ జెడ్ ఫోల్డ్7, జెడ్ ఫ్లిప్7, జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈ భారతదేశంలో భారీ ఆదరణ పొందాయి. జూలై 9 తర్వాత 48 గంటల్లో 2.1 లక్షలకు పైగా ప్రీ-ఆర్డర్లు వచ్చాయి. ఈ ఫోన్లు ఎంపికైన మార్కెట్లలో స్టాక్ ముగిసాయి. సామ్‌సంగ్ సీఈఓ జెబి పార్క్ భారతదేశాన్ని వ్యూహాత్మక మార్కెట్‌గా భావిస్తున్నారు. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి ప్రభుత్వ ప్రోగ్రామ్స్ వలన దేశంలో సాంకేతిక అభివృద్ధికి పెద్ద అవకాశాలు ఉన్నాయి. సామ్‌సంగ్ స్థానికంగా ఆవిష్కరణ, తయారీ పై పెట్టుబడులు పెడుతోంది.
గెలాక్సీ జెడ్ ఫోల్డ్7, జెడ్ ఫ్లిప్7 వంటి ఫోన్లు నోయిడా ఫ్యాక్టరీలో తయారవుతున్నాయి. బెంగళూరు ఆర్ అండ్ డి కేంద్రంలోని భారతీయ ఇంజనీర్లతో కలిసి ఈ ఫోల్డబుల్ ఫోన్ల అభివృద్ధి జరిగింది. భారత్‌లో రెండు తయారీ ప్లాంట్లు, మూడు ఆర్ అండ్ డి కేంద్రాలు, ఒక డిజైన్ కేంద్రం ఉన్నాయి.
జెబి పార్క్ ప్రకారం, ఫోల్డబుల్ ఫోన్ల ద్వారా పరికరాలను చిన్నదిగా మార్చడం సాంకేతిక పరిణామంలో కీలక దశ. పెద్ద స్క్రీన్లతో కూడిన ఈ ఫోన్లు కృత్రిమ మేధస్సు ఫీచర్లతో ఉత్తమ మొబైల్ అనుభవాన్ని అందిస్తాయి. ఈ ట్రెండ్ ఇతర బ్రాండ్లు కూడా అనుసరిస్తారని భావిస్తున్నారు.

## విన్‌జో మరియు ఎడబ్ల్యుఎస్ గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో భాగస్వామ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 5, 2025: విన్‌జో, భారత్‌లో అత్యంత పెద్ద వెర్నాక్యులర్ సోషియల్ గేమింగ్ మరియు ఇంటరాక్టివ్ ఎంటర్టైన్మెంట్ ప్లాట్‌ఫామ్, ఆత్మీయమైన 250 మిలియన్ల యాక్టివ్ వినియోగదారులతో, తన గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఎడబ్ల్యుఎస్ సహాయంతో విస్తరిస్తుంది. ఈ భాగస్వామ్యంతో 2,000ం స్టార్టప్‌లకు మెంటర్‌షిప్, క్లౌడ్ టూల్స్ మరియు గ్లోబల్ అవకాశాలను అందించడానికి విన్‌జో కార్యాచరణ ప్రారంభిస్తుంది. ఎడబ్ల్యుఎస్ యొక్క జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిష్కారాలతో, విన్‌జో భారతదేశంలోని గేమ్ స్టూడియోలకు మరింత వేగంగా, సమర్థవంతంగా గేమ్‌లను రూపొందించేందుకు, వాటిని స్కేలింగ్ చేసేందుకు సహాయం చేస్తుంది. ఎడబ్ల్యుఎస్ శిలాఫలకం మరియు సేజ్ మేకర్ వంటి టెక్నాలజీలను ఉపయోగించి, గేమ్ డెవలపర్లకు ఆటగాళ్లతో సంబంధం పెంచడంలో, అనుకూలమైన గేమ్ సూచనలను అందించడంలో సహాయం చేస్తుంది. విన్‌జో యొక్క జిసిఓఇ, గేమింగ్ రంగంలో నూతన ఆవిష్కరణలు చేయడమే కాకుండా, గేమ్ డెవలపర్లు, ఉద్యోగులు, మరియు సభ్యుల కోసం ఎడబ్ల్యుఎస్ ట్రైనింగ్, సర్టిఫికేషన్ వంటి పఠన కార్యక్రమాలను కూడా అందిస్తుంది. ఈ శిక్షణతో వారు వినియోగించి, గేమ్ ప్లేలో కొత్త మార్పులు, అభివృద్ధిని తీసుకువచ్చే అవకాశం ఉంటుంది. ఇంకా, విన్‌జో జిసిఓఇ, చిన్న గేమ్ స్టార్టప్‌లకు ఎడబ్ల్యుఎస్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ల ద్వారా సహాయం అందిస్తుంది, వాటి ఆట-ఉత్పత్తిని మార్కెట్‌లో ప్రవేశపెట్టేందుకు సహాయం చేస్తుంది. తద్వారా, భారత్ గేమింగ్ రంగంలో ప్రపంచ ముద్ర వేసే అవకాశాలను ఏర్పరు-స్తుంది. "భారతదేశ గేమింగ్ పరిశ్రమ క్లౌడ్‌లో అభివృద్ధి చెందుతోంది మరియు ప్రపంచ స్థాయిలో గేమింగ్ అనుభవాలను తిరిగి ఊహించుకోవడానికి జనరేటివ్ ఏఐని ఉపయోగించుకోవడంలో విన్జో ఒక ట్రైల్‌బ్లేజర్" అని ఎడబ్ల్యుఎస్ ఇండియా మరియు దక్షిణాసియా సొల్యూషన్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ సతీందర్ పాల్ సింగ్ అన్నారు.

## టాటా మోటార్స్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సుల ఆర్డర్




టాటా మోటార్స్ మరియు యూనివర్సల్ బస్ సర్వీసెస్ కు చెందిన గ్రీన్ ఎనర్జీ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్. (జిఇఎంఎస్) మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం, 100 మాగ్నా ఈవీ ఇంటర్సిటీ కోచుల సరఫరా చేయనున్నారు. ఈ ఒప్పందం చెన్నైలోని ప్యాసింజర్ వెహికల్ ఎక్స్‌పో 2.0లో ప్రకటించబడింది. 300 కిమీ పరిధితో, 44 సీట్ల మాగ్నా ఈవీలు శాంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంతో పాటు శూన్య ఉద్గారాలతో కూడిన శుద్ధమైన గమ్యం వైపు ఒక అడుగు వేస్తున్నాయి. తమిళనాడు పరిశ్రమల మంత్రి డా. టి.ఆర్.బి. రాజా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టాటా మోటార్స్ ఇప్పటికే 11 నగరాల్లో 3600కిపైగా విద్యుత్ బస్సులను నడుపుతూ, 34 కోట్ల కిలోమీటర్లను విజయవంతంగా పూర్తి చేసి, అత్యుత్తమ అప్టైమ్‌ను నమోదు చేసింది.

## ఎల్ అండ్ టి బ్యాటరీ-సోలార్ ప్రాజెక్ట్ సెక్యూర్

ఎల్ అండ్ టి రిన్యువబుల్స్ బిజినెస్ 116 మెగావాట్ల సామ-ర్థ్యం కలిగిన సోలార్ ఫోటోవోల్టాయిక్ ప్లాంట్‌తో పాటు 241 మెగావాట్ల గంటల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను బిహార్ లో లఖిసరాయిలో నిర్మించడానికి ఒక ముఖ్యమైన ఆర్డర్ పొందింది. ఈ ప్రాజెక్టు భారత రాష్ట్ర యుటిలిటీ ద్వారా ఇచ్చిన అత్యంత పెద్ద సౌర శక్తి నిల్వ ప్రాజెక్టుగా నిలుస్తుంది. నాలుగు గంటల బ్యాటరీ నిల్వ సాంకేతికతతో, అధిక శక్తి సాంద్రత, మెరుగైన భద్రత మరియు దీర్ఘకాలిక ఆపరేషన్ లభిస్తుంది. ఈ యోజన భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న పునర్వినియోగశక్తి నిల్వ విధానాలకు అనుగుణంగా ఉండి, బిహార్‌లో జల-జీవన్-హరియాలి అభియాన్ కు తోడ్పడుతుంది.

## కొత్త రూపంలో జెనరాలి సెంట్రల్ బ్రాండ్


జెనరాలి గ్రూప్ మరియు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి లైఫ్ మరియు జనరల్ ఇన్సూరెన్స్ సంయుక్త సంస్థకు కొత్త బ్రాండ్ గుర్తింపును ప్రకటించారు. జెనరాలి సెంట్రల్ అనే పేరుతో కొత్త బ్రాండ్ వైశిష్ట్యాలు, లోగో, వెబ్‌సైట్, సోషల్ మీడియా ద్వారా డిజిటల్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహిస్తాయి. 74% వాటాను జెనరాలి, 26% వాటాను సెంట్రల్ బ్యాంక్ కలిగి ఉండగా, ఈ భాగస్వామ్యం భారతీయ కుటుంబాలు, వ్యాపారాలకు మరింత సులభంగా మరియు నమ్మకంగా బీమా సేవలను అందించడానికి దోహదపడుతుంది. వారు 'లైఫ్‌టైమ్ పార్ట్నర్' పాత్రను మరింత బలోపేతం చేసి, వినియోగదారులకు సమగ్ర, సృజనాత్మక, సులభ ప్రొడక్ట్స్‌ను అందించేందుకు కట్టుబడినట్లు తెలిపారు.

## పెట్రోకెమికల్ కాంసలిడేషన్: భారతదేశం కీలక పాత్ర పోషిస్తుంది



బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) యొక్క తాజా నివేదిక ప్రకారం, ప్రపంచంలో పెట్రోకెమికల్ రంగంలో కాంసలిడేషన్ తీవ్రతరం అవుతుంది. ప్రస్తుత పరిస్థితులలో, భారతదేశం బలమైన దేశీయ డిమాండ్, పెరుగుతున్న తయారీ సామ-ర్థ్యంతో ఈ కాంసలిడేషన్‌లో కీలక భూమిక పోషించేందుకు సిద్ధంగా ఉంది. మాండలిక పెరుగుదల, అధిక ఉత్పత్తి సామర్థ్యం, మరియు మారుతున్న ప్రాంతీయ వృద్ధి సరళులతో భారతీయ సంస్థలు టార్గెట్ చేసిన ఎం-ఎ, సాంఘిక అనుసంధానం, సాంకేతికత మరియు దీర్ఘకాలిక సుస్థిరతలో పెట్టుబడులు పెట్టాలి. భారత్ ప్రాముఖ్యతను సాధించడానికి ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి.

## అవాడా ఎలక్ట్రోకు కొత్త సిఎఫ్ఓగా కౌశల్ షా నియామకం




అవాడా గ్రూప్ యొక్క సోలార్ పీవీ తయారీ విభాగం అయిన అవాడా ఎలక్ట్రో, కంపెనీ యొక్క సిఎఫ్ఓగా శ్రీ కౌశల్ షా నియామకాన్ని ప్రకటించింది. మూడు దశాబ్దాల అనుభవం కలిగిన షా, మూలధన మార్కెట్లు, ట్రెజరీ, విలీనాలు, పెట్టుబడిదారుల సంబంధాలు మరియు ఆర్థిక వ్యూహాలలో ప్రావీణ్యం కలిగి ఉన్నారు. ఈ నియామకం, గ్రీన్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించేందుకు, సాంకేతికతలో పెట్టుబడులు పెంచేందుకు మరియు 2035 నాటికి 50 గిగావాట్ల నవీకరణ శక్తి లక్ష్యాన్ని చేరుకునేందుకు అవాడా ఎలక్ట్రో చేపట్టిన మార్గంలో కీలక ఘట్టంగా నిలుస్తుంది. సిఎఫ్ఓగా ఆయన, కంపెనీ ఆర్థిక వ్యూహం, పెట్టుబడుల నిర్వహణ, నిబంధనల పాటింపు మరియు సాంకేతిక నూతనతకు బలమైన ఆధారంగా పని చేస్తారు.

## టీసీఎస్, వెదర్‌ఫోర్డ్‌తో పొరసాయాన్ని విస్తరించటం ఏఐ మార్పు




తటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మరియు వెదర్‌ఫోర్డ్ ఇంటర్నేషనల్ (వెదర్‌ఫోర్డ్) సంస్థలు ఐదు సంవత్సరాల పొరసాయాన్ని పొడిగించుకున్నాయి. ఈ భాగస్వామ్యం, వెదర్‌ఫోర్డ్ యొక్క ఆపరేషన్లలో ఆర్థిక, సరఫరా శృంఖలాలు మరియు మానవ వనరుల నిర్వహణను మెరుగుపరచడానికి, ఏఐ-ఆధారిత పరిష్కారాలను అమలు చేయడం మీద దృష్టి సారిస్తుంది. టీసీఎస్, తన ఆన్‌లైన్ ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డిజిటల్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలను ఉపయోగించి, వ్యాపార మార్పు చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తుంది. ఈ పొరసాయంపై టీసీఎస్ గత 7 సంవత్సరాల మిత్రపురస్కారం ఆధారంగా 50% వరకు వ్యయాల్లో తగ్గుదల సాధించింది.

## ఇండస్‌ఇండ్ బ్యాంకు కొత్త ఎండీ & సీఈఓగా రాజీవ్ ఆనంద్ నియామకం



ఇండస్‌ఇండ్ బ్యాంకు తన కొత్త మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా రాజీవ్ ఆనంద్‌ను ఆగస్టు 25, 2025 నుండి నియమించినట్టు ప్రకటించింది. రాజీవ్ ఆనంద్, 35 సంవత్సరాల అనుభవంతో, ఆక్సిస్ బ్యాంకులో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆయనకు రిటైల్ మరియు కార్పొరేట్ బిజినెస్‌లను పెంచడంలో అనేక విజయాలున్నాయి. ఈ నియామకం ద్వారా బ్యాంకు తన ఎండీ %ఁ% సీఈఓను త్వరగా గుర్తించి, సరైన సామర్థ్యాలతో ఎంపిక చేసినట్టు వెల్లడించింది.

## ఆక్సిస్ బ్యాంక్ 'లాక్ ఎఫ్‌డి' డిజిటల్ రక్షణ నివారించేందుకు

ఆక్సిస్ బ్యాంకు తన మొబైల్ యాప్ 'ఓపెన్' ద్వారా తమ వినియోగదారుల టర్మ్ డిపాజిట్స్‌ను డిజిటల్ ఫ్రాడ్స్ నుండి రక్షించేందుకు 'లాక్ ఎఫ్‌డి' ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులు తమ ఎఫ్‌డి ని ప్రీ-మెచ్యూర్ క్లూజర్ డిజిటల్ చానల్స్ (మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్) ద్వారా మూసుకోవడానికి నిరోధించవచ్చు. ఈ విధానం, డిజిటల్ ఫ్రాడ్స్‌కు వ్యతిరేకంగా అదనపు రక్షణను అందిస్తుంది. ఎఫ్‌డిను మూసుకోవడానికి వినియోగదారులు బ్రంచ్‌కు వెళ్లాలి, ఈ ప్రక్రియ ద్వారా అనధికార ప్రాప్తి తగ్గుతుంది.

## అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ నెట్ ప్రాఫిట్ 15% వృద్ధి

అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి తొలి త్రైమాసికం ఫలితాలను ప్రకటించింది. కంపెనీ యొక్క మొత్తం ఆదాయం 10% పెరిగి రూ.1,711 కోట్లకు చేరింది. ఇబిఐటిడిఎ 20% పెరిగి రూ.288 కోట్లకు చేరింది, దీనితో ఇబిఐటిడిఎ మార్జిన్ 17% కు చేరుకుంది. పన్ను ముందు లాభం 21% పెరిగి రూ.191 కోట్లకు చేరగా, నెట్ ప్రాఫిట్ 15% పెరిగి రూ.154 కోట్లను నమోదుచేసింది.



# సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు

## లోక్‌సభలో వెల్లడించిన కేంద్రమంత్రి జితిన్ ప్రసాద

న్యూఢిల్లీ : భారత్ అల్యూమినియం, ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం కింద చర్చలకు రావాలంటూ భారత్ చేసిన అభ్యర్థనకు అమెరికా అంగీకరించలేదని కేంద్రమంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటిని విధించినట్లు అగ్రరాజ్యం వాదించిందని లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల్లో భారత్ చురుకుగా పాల్గొంటోందని మంత్రి మరో సమాధానంలో తెలిపారు. రైతులు, దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా.. ట్రంప్కు రష్యా కౌంటర్ తుర్కియే, అజర్బైజాన్లతో వాణిజ్య, పర్యాటక కార్యకలాపాలను నిలిపివేయడం, పరిమితం చేయడం దిశగా కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అయితే, తుర్కియే నుంచి దిగుమతుల విలువ 2023-24లో 3.78 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024-25 నాటికి 2.99 బిలియన్లకు తగ్గింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్బైజాన్లపై భారత్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే.

# ఆపరేషన్ సిందూర్పై చర్చకు డిమాండ్ తప్పు

● ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ లో విపక్షాలపై మోడీ విమర్శలు ● విపక్షాల పాలనలో జరిగిన తప్పిదాలపై తనదైన శైలిలో ప్రధాని ఠస్త్రాలు ● ఉగ్రవాద శిక్షణా శిబిరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ కచ్చితత్వ దాడులు ● 'హర్ హర్ మహాదేవ్' అంటూ అధికార పక్ష సభ్యుల నినాదాలు

న్యూఢిల్లీ : పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెంట్లో చర్చకు డిమాండ్ చేసి ప్రతిపక్షాలు తప్పు చేశాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. గత వారం పార్లమెంట్లో ఆపరేషన్ సిందూర్పై జరిగిన చర్చ సందర్భంగా ప్రతిపక్షాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఎద్దేవా చేశారు. అలాగే విపక్ష పార్టీలు తమను తామే దెబ్బతీసుకున్నాయని, స్వీయ హాని చేసుకోవాలని పట్టుపట్టాయని విమర్శించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.


**ఉభయసభల్లో చర్చ :** పహల్గాం ఉగ్రదాడి దాడి, ఆపరేషన్ సిందూర్లపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చ జరిగింది. ఈ డిబేట్లో విపక్షాలు ఉభయసభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి. ముఖ్యంగా భద్రతలో, విదేశాంగ విధానంలో వైఫల్యాలను ప్రస్తావించి ప్రభుత్వ జవాబుదారీతనాన్ని నిలదీశాయి. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితరులు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అధికార పక్షం వైపు నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్నాథ్ సింగ్, నడ్డా వారి విమర్శల్ని సమర్థంగా ఎదుర్కొని తిప్పికొట్టారు. దీంతో ఉభయసభల్లో వాగ్వాదాలు జరిగాయి. చివర్లో మోదీ విపక్షాల పాలనలో జరిగిన తప్పిదాలపై తనదైన శైలిలో విమర్శనాస్త్రాలు సంధించారు. భారత్-పాక్ యుద్ధాన్ని నిలువరించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెప్పడంపై విపక్షాల విమర్శలకు జవాబిచ్చారు. ఆ సమావేశాల్లో విపక్షాల తీరును మంగళవారం జరిగిన ఎన్డీఏ సమావేశంలో మోదీ ఎండగట్టారు. మోదీకి సన్మానందిల్లీలో మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు జేపీ నడ్డా, రాజ్ నాథ్ సింగ్ సహా ఎన్డీఏ పక్ష నేతలు పాల్గొన్నారు. ఎన్డీఏ సమావేశానికి హాజరైన ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది. 'ఆపరేషన్ సిందూర్', 'ఆపరేషన్ మహాదేవ్'లు విజయవంతమైన నేపథ్యంలో ఎన్డీఏ నేతలు ప్రధాని మోదీని హర్షధ్వానాలతో ఆహ్వానించారు. 'హర్ హర్ మహాదేవ్' అంటూ నినాదాలు కూడా చేశారు. పాక్లోని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు గాను మోదీని ఎన్డీయే నేతలు సత్కరించారు. అలాగే ఆయన నాయకత్వాన్ని కొనియాడారు. అలాగే ఆపరేషన్ సిందూర్పై ప్రత్యేక తీర్మానం చేశారు ఎన్డీఏ ఎంపీలు.

**తీర్మానంలో ఏముందంటే?**

ప్రధాని మోదీ అచంచలమైన సంకల్పం, దార్శనిక, రాజనీతిజ్ఞత, దృఢ సంకల్పం దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయని ఎన్డీఏ ఎంపీలు తీర్మానంలో పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సాయుధ దళాల ధైర్యం, అచంచలమైన నిబద్ధతకు కూడా వారు సెల్యూట్ చేశారు. భారత సైనికులు దేశాన్ని రక్షించడంలో వారి అచంచలమైన అంకితభావాన్ని కనబర్చారని కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద శిక్షణా శిబిరాలే లక్ష్యంగా కచ్చితత్వంగా దాడులు చేసిందని అన్నారు. అలాగే పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి సంతాపం తెలిపారు."శాంతి పట్ల భారత్ నిబద్ధత, ఉగ్రవాదం పట్ల వైఖరి, అవసరమైతే ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మూలించడానికి ఏమైనా చేయాలనే వైఖరిని ఆపరేషన్ సిందూర్తో నిరూపించాం. పహల్గాం ఉగ్రవాద దాడి అందరినీ బాధపెట్టింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా దీని గురించి ప్రచారం చేసినందుకు మోదీకి కృతజ్ఞతలు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదం గురించి భారత్ వైఖరిని తెలియజేయడానికి అన్ని పార్టీలకు చెందిన 59 మంది పార్లమెంటు సభ్యులు 32 దేశాలను సందర్శించారు. భారతదేశం ఇప్పటివరకు ప్రారంభించిన అత్యంత సమగ్రమైన ప్రపంచ ప్రచారంలో ఇదొకటి. భారత్ ఉగ్రవాద బాధితురాలిగా ఎందుకో ఉందో వివరించింది. ఉగ్రదాడిని ప్రపంచానికి తెలియజేసింది. " అని ఎన్డీఏ ఎంపీలు తీర్మానంలో పేర్కొన్నారు.



## ధరాలి సమీపంలో రెండో జల ఖడ్గ ప్రళయ ఘోష



న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఇప్పుడు జల ప్రళయ ఘోష దాండవం చేస్తోంది. ఉత్తరకాశీ లోని ధరాలి సమీపంలో రెండవ సారి జల ఖడ్గం తన ప్రతాపాన్ని చూపించింది. ఇప్పటికే ఈ ఉదయం ఒక్కసారిగా భీకర స్థాయిలో పర్వత సానువుల్లోంచి వచ్చిన జల ఆగ్రహానికి ఇళ్లకు ఇళ్లే కొట్టుకుపోయాయి. కొందరు బురదలో చిక్కుపోయారు. మొత్తంగా ఈ ప్రాంతంలో దాదాపు 10 మంది మరణించారు. అయితే, అంతటితో జల ప్రళయం ఆగలేదు. ఈ సాయంత్రం మరో సారి ఆకస్మిక వరద పర్వత సానువుల్లోంచి తన్నుకు వచ్చింది. భారీ వర్షాల కారణంగా ఇప్పటికే సంభవించిన ఆకస్మిక వరదలు ధరాలి ప్రాంతాన్ని తుడిచిపెట్టుకు పోయేలా చేశాయి. ఈ జల విపత్తును కళ్లారా చూసి.. కేవలం కొన్ని గంటలు గడువకముందే మరో ప్రళయం ఉత్తర కాశీని ముంచెత్తింది. ఫలితంగా ఉత్తరాఖండ్లోని సుఖి టాప్ ప్రాంతంలో జల విధ్వంసం చెలరేగింది. క్షణాల్లో, ధార్చుల-గుంజి మార్గం, గస్కు, మల్బాట్ ప్రాంతంలోని రోడ్లు అడ్డంగా చీలిపోయాయి. దీనికి తోడు అనేక ప్రాంతాల్లో రోడ్లపై కొండ చరియలు విరిగి పడ్డంతో రహదారులు మూసుకుపోయాయి. ఇలా మార్గంలో చిక్కుకుపోయిన ప్రయాణికులను ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆయా మార్గాల్లో ప్రయాణించవద్దని పోలీసు అధికారులు ప్రజలను కోరుతున్నారు.



# సభను నడిపిస్తున్నది ఎవరు?

● ' మీరా, అమిత్ షానా? ● ' రాజ్యసభ ఛైర్మన్కు ఖర్గే సూటి ప్రశ్న ● ' కేంద్రంపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ అధ్యక్షుడు ● మల్లికార్జు న ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించి అధికారపార్టీ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కేంద్రంపై విమర్శలు గుప్పించారు. 'రాజ్యసభను మీరు నడిపిస్తున్నారా? లేదా కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిర్వహిస్తున్నారా?' అని డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ను సూటిగా ప్రశ్నించారు."సభకు అంతరాయం కలిగించడం ప్రజాస్వామ్యంలో ఒక భాగమని మన మునుపటి నాయకులు కూడా భావించారు. కానీ ఈ రోజు నేను మిమ్మల్ని అడుగుతున్నాను. రాజ్యసభను ఎవరు నడుపుతున్నారు? మీరా? లేదా అమిత్ షానా?" అని మల్లికార్జున ఖర్గే నేరుగా ఛైర్ (సభాపతి)ను ఉద్దేశించి అన్నారు. దీనితో అధికార పక్ష నేతలు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఖర్గే వ్యాఖ్యలను రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ కూడా ఖండించారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన?డ్ రాజీనామా చేసిన తరువాత హరివంశ్ రాజ్యసభ ఛైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**నిరసన తెలపడం విపక్షాల హక్కు :** రాజ్యసభలో ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్న సమయంలో, హౌస్లోకి సీఐఎస్ఎఫ్ సిబ్బంది, భద్రతా దళాలు వచ్చాయి. దీనిని వ్యతిరేకిస్తూ ఖర్గే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్కు లేఖ కూడా రాశారు. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్, భద్రతా దళాలను మోహరించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు."సభ్యులు ప్రజాస్వామ్యయుతంగా నిరసన చేపడుతున్నప్పుడు సీఐఎస్ఎఫ్ సిబ్బంది వచ్చారు.

దీనిని చూసి మేము షాక్కు, దిగ్భ్రాంతికి గురయ్యాం" అని ఖర్గే ఆ లేఖలో పేర్కొన్నారు. మంగళవారం ఇదే అంశాన్ని మళ్లీ రాజ్యసభలో లేవనెత్తారు. మోదీ సర్కార్ ప్రజాస్వామ్య నిబంధనలను ఉల్లంఘించిందని పునరుద్ఘాటించారు.

**ఆరోపణలు తప్పు :** ఖర్గే ఆరోపణలను హరివంశ్ తోసిపుచ్చారు. ఖర్గే పూర్తిగా తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. రాజ్యసభలోకి సీఐఎస్ఎఫ్ సిబ్బంది ప్రవేశించలేరని స్పష్టం చేశారు. కేవలం మార్షల్స్కు మాత్రమే సభలోకి ప్రవేశించేందుకు అనుమతి ఉందని తెలిపారు.రాజ్యసభ ఛైర్మన్కు మద్దతుగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు నిలిచారు. ఖర్గే ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, సభలో అసత్యాలను చెబుతున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడు ఛైర్మన్కు తప్పుడు లేఖ రాసి, పార్లమెంట్లో తప్పుడు ప్రకటనలు చేసినప్పుడు ఎలాంటి చర్య తీసుకోవాలి? అని రిజిజు అన్నారు.జులై 21న వర్షాకాల సమావేశాల్లో బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సహా పలు అంశాలపై విపక్షాలు నిరసనలు చేపట్టాయి. దీనితో సభకు పదేపదే అంతరాయాలు ఏర్పడ్డాయి. పహల్గాం ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్పై మాత్రమే క్లుప్తంగా చర్చలు జరిగాయి. అవి తప్ప మిగతా అన్ని విషయాల్లో ప్రతి రోజూ ప్రతిపక్షాల నిరసనలు, సభ పదేపదే వాయిదా పడడం జరిగింది.

## కూలిన మోదీ, ట్రంప్ బంధం

● హెడ్లైన్స్ కోసమే ప్రధాని విదేశాంగ విధానం ● భారత్పై ట్రంప్ వాణిజ్య బెదిరింపులు ● ఘాటుగా స్పందించిన కాంగ్రెస్



న్యూఢిల్లీ : భారత్పై మరిన్ని సుంకాలు విధిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన వాణిజ్య బెదిరింపుపై కాంగ్రెస్ విరుచుకుపడింది. ఐకానిక్ సాంగ్ 'దోస్త్ దోస్త్ న రహా'తో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. ట్రంప్తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బంధం పూర్తిగా కూలిపోయిందని పేర్కొంది. రష్యా ముడి చమురు సేకరణ లక్ష్యంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ చేసిన ప్రకటనను సాధువైనదంటూ విమర్శించింది. ఈ విషయంపై ప్రధాన మంత్రి ఎందుకు మాట్లాడటం లేదని కూడా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇన్చార్జ్ కమ్యూనికేషన్స్ జైరాం రమేష్ ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం ముఖ్యాంశ వేటగా ఉందని ఎద్దేవా చేశారు.

## టయోటా ఇన్నోవా ఆవిష్కరణకు 20 ఏళ్లు

బెంగళూరు: భారతదేశంలో టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) నుంచి టయోటా ఇన్నోవా ను ఆవిష్కరించి 20 ఏళ్లు పూర్తి చేసుకున్నట్టు ఆ సంస్థ ప్రాంతీయ సేల్స్ హెడ్ వరిందర్ వాద్వా తెలిపారు. టయోటా ఇన్నోవా మిలియన్ల మంది భారతీయ కుటుంబాలు మరియు వ్యాపారాలకు విశ్వసనీయ సహచరుడిగా ఎదిగిందన్నారు. ఇన్నోవా, ఇన్నోవా క్రిస్టా మరియు ఇన్నోవా హైక్రాస్ అనే మూడు సమర్పణలలో 12 లక్షలకు పైగా ప్లస్ యూనిట్లు విక్రయించడంతో, ఈ బ్రాండ్ అచంచలమైన కస్టమర్ ట్రస్ట్ మరియు శాశ్వత విలువకు చిహ్నంగా ఉందన్నారు. గత రెండు దశాబ్దాలుగా, ఇన్నోవా భారతదేశంలో వినియోగదారుల మారుతున్న ఆకాంక్షలను ప్రతిబింబించేలా నిరంతరం అభివృద్ధి చెందింది, అదే సమయంలో టయోటా యొక్క నాణ్యత, మన్నిక మరియు విశ్వసనీయత (క్యూడిఆర్) యొక్క ప్రధాన తత్వశాస్త్రంలో పాతుకుపోయిందని, ఇది కేవలం సంఖ్యల మైలురాయి కాదు, కానీ ఇన్నోవా చేత సాధ్యమైన అసంఖ్యాక ప్రయాణాలు, జ్ఞాపకాలు మరియు క్షణాల వేడుక నిజంగా సమయం పరీక్షగా నిలిచిందన్నారు. టయోటా కిర్లోస్కర్ మోటార్, "టయోటా ఇన్నోవా గత రెండు దశాబ్దాలుగా వినియోగదారులతో లోతైన భావోద్వేగ బంధాన్ని నిర్మించిందన్నారు. కుటుంబాలకు నమ్మదగిన సహచరుడిగా విశ్వసించబడిందని, దాని సౌకర్యం మరియు విశ్వసనీయత కోసం మరియు ఎంపిక చేసిన అందరికీ నచ్చిందితరతరాలుగా మళ్లీ మళ్లీ.రోజువారీ రాకపోకలు లేదా చిరస్మరణీయ రహదారి పర్యటనల కోసం, ఇన్నోవా లెక్కలేనన్ని వ్యక్తిగత ప్రయాణాలలో ఒక భాగంగా ఉంది. దాని భావోద్వేగ కనెక్ట్ దాటి, ఇన్నోవా ఒక ఉత్పత్తి బెంచ్మార్క్గా బలంగా ఉందన్నారు. విశాలమైన ఇంటీరియర్లను అందించడం, బలమైన నిర్మాణ నాణ్యత మరియు సున్నితమైన డ్రైవిబిలిటీని అందిస్తోంది, ఇది భారతదేశంలో అత్యంత విశ్వసనీయ మరియు ప్రియమైన ఎం పీ వీ లలో ఒకటిగా నిలిచింది. అని చెప్పారు.

# ప్రపంచంలోనే టాప్ 5గా భారత్


● భారతదేశ విమానయాన రంగం వేగంగా అభివృద్ధి ● 2024 లో 241 మిలియ న్ల మం ది ప్రయాణికులను నమోదు ● దేశీయ ప్రయాణాల పెరుగుదల ఈ వృద్ధికి కారణం ● అధిక వృద్ధి రేటును భారీ గా నమోదు ● వృద్ధి రేటులో జపాన్‌ను అధిగమించిన ఇండియా..!

న్యూఢిల్లీ: భారతదేశ విమానయాన రంగం వేగంగా దూసుకుపోతోంది. ప్రపంచంలో ఐదవ అతిపెద్ద విమానయాన మార్కెట్గా తన స్థానాన్ని పటిష్టం చేసుకుంటోంది. 2024లో భారతదేశం 241 మిలియన్ల మంది ప్రయాణికులను నిర్వహించి, అంతకుముందు సంవత్సరం కంటే 11.1 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది జపాన్ వంటి అభివృద్ధి చెందిన మార్కెట్లను కూడా అధిగమించింది. ఈ వృద్ధికి ప్రధాన కారణం దేశీయ ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడం. దీనికి ఉదాహరణ ముంబై-ఢిల్లీ మార్గం ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఒకటిగా నిలిచి, దాదాపు 6 మిలియన్ల ప్రయాణికులకు సేవలు అందిస్తోంది.ప్రపంచవ్యాప్తంగా యునైటెడ్ స్టేట్స్, చైనా, యునైటెడ్ కింగ్డమ్, స్పెయిన్ వంటి విమానయాన దిగ్గజాలతో భారత్ పోటీపడుతోంది. తమ విస్తారమైన దేశీయ మార్కెట్ల కారణంగా అమెరికా, చైనా స్పష్టమైన ఆధిక్యతలో ఉన్నాయి. అయితే భారత్ వృద్ధి రేటు చాలా అభివృద్ధి చెందిన మార్కెట్ల కంటే ఎక్కువగా ఉంది. దేశీయ ప్రయాణాల ప్రాముఖ్యత భారతదేశంలో ఒక నిర్మాణ మార్పును సూచిస్తుంది. విమాన ప్రయాణం దేశంలోని విస్తారమైన భౌగోళిక ప్రాంతాలలో ప్రయాణించడానికి మరింత సులభంగా, ముఖ్యమైనదిగా మారుతోంది.ఆసియా-పసిఫిక్ ప్రాంతం ప్రపంచ విమాన మార్గాలలో ఆధిపత్యం చెలాయిస్తోంది, అంతర్జాతీయ, ప్రాంతీయ అనుసంధానంలో భారతదేశం, ప్రాముఖ్యత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయ జంటలలో చాలా వరకు ఇతర ఆసియా-పసిఫిక్ దేశాలలో ఉన్నప్పటికీ, భారతదేశం, దేశీయ ప్రధాన మార్గాలు ప్రపంచ స్థాయిలో తమ ప్రాముఖ్యతను చాటుకుంటున్నాయి, ఇది మరింత అంతర్జాతీయ విస్తరణ, మెరుగైన అనుసంధానానికి వేదికగా నిలుస్తోంది.భారత్లో ప్రీమియం-క్లాస్ ప్రయాణం %-% ప్రపంచ ట్రెండ్లకు అనుగుణంగా %-% పెరుగుతోంది. కానీ ఇది మొత్తం ప్రయాణికులలో చిన్న వాటా మాత్రమే. ఇది ఎకానమీ-క్లాస్ ప్రయాణికుల పెరుగుదలను నొక్కి చెబుతుంది. ప్రాంతీయ డేటా ప్రకారం, భారతదేశం, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో భాగంగా, ముఖ్యంగా బలమైన ప్రీమియం, ఎకానమీ వృద్ధిని చూస్తోంది, ఇది ఆర్థిక శ్రేయస్సు పెరిగే కొద్దీ ఖర్చు చేయడానికి ఎక్కువ సుముఖతను సూచిస్తుంది. విమానాల విషయానికి వస్తే, భారతదేశంలోని విమానయాన సంస్థలు తమ స్వల్ప, మధ్య-శ్రేణి కార్యకలాపాల కోసం బోయింగ్ 737 మరియు ఎయిర్బస్ %ూ%320 వంటి సమర్థవంతమైన, నారో-బాడీ మోడళ్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నాయి. ఈ ప్రాధాన్యత భారతదేశం రూట్ నెట్వర్క్ అవసరాలకు సరిపోతుంది, ఇది రద్దీగా ఉండే, అధిక-ఫ్రీక్వెన్సీ నగర జంటలచే ఆధిపత్యం చెలాయిస్తుంది.



## వాణిజ్య భాగస్వాముల ఎంపిక మాహక్కు

### ట్రంప్కు రష్యా స్ట్రాంగ్ కౌంటర్



మాస్కో : పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని భారత్పై అమెరికా ఒత్తిడి తెస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే భారత్పై సుంకాలను పెంచుతామని బెదిరించినందుకు ట్రంప్పై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ తీవ్ర స్థాయిలో మండిపడింది. భారతదేశంపై అమెరికా అక్రమ వాణిజ్య ఒత్తిడిని కలిగిస్తోందని విమర్శించింది. సార్వభౌమ దేశాలకు తమ వాణిజ్య భాగస్వాములను సొంతంగా ఎంచుకునే హక్కు ఉంటుందని అగ్రరాజ్యానికి స్పష్టం చేసింది. భారత్పై ట్రంప్ చేస్తున్న బెదిరింపులు అసమర్థమైనవని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ విమర్శించారు."ఉక్రెయిన్తో యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోకపోవడంతో మాతో వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవాలని అగ్రరాజ్యం ఇతర దేశాలను బెదిరించడం మేం గమనిస్తూనే ఉన్నాం. అటువంటి బెదిరింపులను చట్టబద్ధమైనవిగా పరిగణించం. ఎందుకంటే సార్వభౌమ దేశాలు వాణిజ్య, ఆర్థిక సహకారం కోసం సొంతంగా తమ వాణిజ్య భాగస్వాములను ఎంచుకునే హక్కును కలిగి ఉంటాయని మేం విశ్వసిస్తున్నాం. అందుకు విరుద్ధంగా అమెరికా ఇలాంటి బెదిరింపులకు పాల్పడడం సరైన చర్య కాదు" అని దిమిత్రీ పెస్కోవ్ అన్నారు.రష్యా యుద్ధంలో ఎంత మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోతున్నా భారత్ పట్టించుకోవడం లేదని.. అందువల్ల ఆ దేశంపై గణనీయంగా సుంకాలు పెంచుతానని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన మాటలపై ఇప్పటికే రష్యా స్పందిస్తూ.. అంతర్జాతీయ వేదికపై తన ఆధిపత్యం క్షీణించడాన్ని అమెరికా జీర్ణించుకోలేకపోతోందని పేర్కొంది. ఈ క్రమంలోనే తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ఆధునిక వలసవాదాన్ని పాటిస్తోందని తనను అనుసరించేందుకు నిరాకరిస్తున్న దేశాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు తీసుకొస్తోందని రష్యా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించారు. గ్లోబల్ సౌత్లోని రష్యా భాగస్వాముల విషయంలో ట్రంప్ సుంకాల విధానంపై మాట్లాడుతూ.. సంబంధిత దేశాల సార్వభౌమాధికారంపై ప్రత్యక్ష ఆక్రమణగా, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నంగా పేర్కొన్నారు.



ధారళి : ఉత్తరాఖండ్లోని ఉత్తరకాశీని వరదలు ముంచెత్తాయి. ధారళి గ్రామంపై జలప్రవాహం విరుచుకుపడింది. దీనితో ఆ గ్రామంలో చాలా భాగం కొట్టుకుపోయింది. వరదల్లో చిక్కుకుని నలుగురు మృతి చెందగా, 50 మందికి పైగా గల్లంతు అయ్యారని స్థానికులు చెబుతున్నారు. వరదల ధాటికి 20-25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని వారు అంటున్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.జలదిగ్బంధంలో ప్రజలు:వరదల వల్ల ఇప్పటికే అనేక ఇళ్లు ధ్వంసం అయ్యాయి. చాలా మంది ప్రజలు జలదిగ్బంధంలో ఉన్నారు. పరిస్థితి భయానకంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ అధికారులు సూచించారు. 'ఉత్తరకాశీలోని హర్సిల్ ప్రాంతంలోని ఖీర్గఢ్లో నీటి మట్టం అంతకంతకూ పెరుగుతోంది. దీనితో పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం సహా విపత్తు

# ఉత్తరకాశీని ముంచెత్తిన వరదలు

● నలుగురు మృతి- సుమారు 50 మంది గల్లంతు! ● అనేక ఇళ్లు ధ్వంసం- సహాయక చర్యలు ముమ్మరం

ప్రతిస్పందన బృందాలు సహాయక చర్యలు ప్రారంభించాయని' పోలీసులు తెలిపారు. మరో వైపు సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. కొట్టుకుపోయిన

**గ్రామం:** ఆకస్మిక వరదల ధాటికి ధరాలి గ్రామంలో చాలా భాగం కొట్టుకుపోయింది. గంగోత్రి ధామ్ యాత్రికుల మార్గంలో ఉన్న ఈ గ్రామంలో వరదలు ఉప్పొంగి ప్రవహించడంతో ఇళ్లు, దుకాణాలు, మౌలిక సదుపాయాలు అన్నీ కొట్టుకుపోయాయి. ఓ స్థానికుడు చెప్పిన వివరాల ప్రకారం, 'సుమారు 10-12 మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. బహుశా వీరు చనిపోయి ఉండవచ్చు'. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల్లో సదరు గ్రామస్థులు భయంతో కేకలు వేస్తూ, ఎత్తైన ప్రాంతాలకు పరుగెత్తుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఉత్తరకాశీలో బార్కోట్ తహసీల్లోని బనాలా పట్టి ప్రాంతంలో కుడ్ గధేరా వాగు పొంగిపొర్లడంతో దాదాపు 18 మేకలు కొట్టుకుపోయాయి. అంతేకాదు అనేక మంది ప్రజలు వరద నీటిలో చిక్కుకున్నారు.


**ఉత్తరాఖండ్ సీఎంకు అమిత్షా ఫోన్:** ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్సింగ్ ధామితో కేంద్ర హోంమంత్రి అమిత్షా ఫోన్లో మాట్లాడారు. వరదల ధాటికి ధరాలి గ్రామంలో జరిగిన భారీ విధ్వంసం గురించి మాట్లాడారు. కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల కోసం ధరాలికి వెళ్లాలని ఎన్డీఆర్ఎఫ్, ఐటీబీపీ బృందాలను ఆయన ఆదేశించారు.

**ధామి దిగ్భ్రాంతి:** ధరాలి ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్సింగ్ ధామీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు. ధరాలీ వార్త చాలా బాధాకరమన్నారు. ప్రస్తుతం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం సహా సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు వెల్లడించారు. బాధితులకు అన్ని విధాలా సహాయం అందిస్తామన్నారు. అందరూ సురక్షితంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

**వాతావరణశాఖ ముందే హెచ్చరించింది!**

ఆగస్టు 10 వరకు ఉత్తరాఖండ్లో, ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముందే హెచ్చరికలు జారీ చేసింది. దీనితో స్థానికులు, పర్యాటకులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. కొండ చరియలు విరిగిపడే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరారు.

## భారత్పై మరిన్ని సుంకాలు



న్యూఢిల్లీ : భారత్పై సుంకాల పెంపు విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్వరాన్ని మరింత పెంచారు. రానున్న 24 గంటల్లో భారత్పై సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీయ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా నుంచి భారత్ పెద్దమొత్తంలో చమురు కొనుగోలు చేస్తోందని, తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందని మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. భారత్పై సుంకాలు పెంచబోతున్నట్లుగా ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ సోమవారం హెచ్చరించిన విషయం తెలిసిందే."వాణిజ్యం విషయంలో భారత్ మంచి భాగస్వామి కాదు. ఆ దేశం మాతో పెద్దమొత్తంలో వ్యాపారం చేస్తోంది.

# నేడు కర్తవ్య భవన్ ఆరంభం

● ప్రారంభించనున్న ప్రధాని మోడీ.. ● నార్త్, సౌత్ బ్లాక్ భవనాలలో కార్యాలయాల తరలింపు ● నార్త్, సౌత్ బ్లాక్‌లో 5,000 సంవత్సరాల భారతీయ చరిత్ర మ్యూజియం ఏర్పాటు

న్యూఢిల్లీ: రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. వారు నిర్మించిన భవనాలు ఆనాటి చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తాయి. అలాంటి చారిత్రక భవనాలను పాలనా కార్యాలయాలుగా, సంగ్రహాలయాలుగా లేదంటే ఖరీదైన హెరిటేజ్ హోటళ్లుగా నేటి తరం ప్రజలు వినియోగిస్తుంటారు. ఇప్పుడు ఈ ఉపోద్ఘాతం ఎందుకంటే.. భారతదేశ పాలనకు గుండెకాయలా నిలిచిన కొన్ని భవనాలు వాటి స్థితి మార్చుకుంటున్నాయి. ఈ మధ్యనే భారత ప్రభుత్వం కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని నిర్మించి, వందేళ్ల క్రితం నాటి రాతి కట్టడం నుంచి కార్యకలాపాలను కొత్త భవనానికి మార్చేసింది. ఇదే క్రమంలో త్వరలో మరికొన్ని కీలక పాలన కార్యాలయాలు సైతం రాతి కట్టడాలను వీడి కాంక్రీట్ భవనాల్లోకి మారనున్నాయి. వాటిలో ప్రధాని కార్యాలయం కూడా ఉంది.శతాబ్ద కాలం క్రితం భారత్ను పరిపాలించిన బ్రిటీష్ పాలకులు తమ రాజధానిని కోల్కత్తా నుంచి ఢిల్లీకి మార్చుతూ న్యూఢిల్లీలో అనేక భవనాలను నిర్మించారు. నాటి బ్రిటీష్ వైస్రాయ్ నివాసంతో పాటు ముఖ్య అధికారులు, వివిధ విభాగాల అధిపతులకు కార్యాలయాలుగా ప్రస్తుత రాష్ట్రపతి భవన్, దానికి ఎదురుగా ఉన్న నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్ భవనాలను ఉపయోగించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వైస్రాయ్ హౌజ్ కాస్తా భారత రాష్ట్రపతి నివాసం, కార్యాలయంగా మార్చి "రాష్ట్రపతి భవన్" పేరుతో వ్యవహరిస్తున్నాం. దానికి ఎదురుగా సౌత్ బ్లాక్లో ప్రధాని కార్యాలయం ఆ పక్కనే విదేశీ వ్యవహారాల శాఖ, రక్షణ శాఖ మంత్రుల కార్యాలయాలు కొలువుదీరి ఉన్నాయి. వాటికి ఎదురుగా నార్త్ బ్లాక్లో ఆర్థిక శాఖ, హోంశాఖ మంత్రుల కార్యాలయాలు ఉన్నాయి. వీటి నిర్మాణం రాయితో చేయడం ఒకెత్తయితే.. ఇండో-సరాసినిక్ (భారతీయ, ఐరోపా నిర్మాణశైలుల మిశ్రమం)లో చూపరులను కట్టిపడేసేలా ఈ భవంతులు ఉంటాయి. ఇప్పటికీ అనేక మంది పర్యాటకులు రాష్ట్రపతి భవన్తో పాటు నార్త్ బ్లాక్, . మిగతా మంత్రిత్వ శాఖలను రైసీనా హిల్స్ కింద నిర్మించిన శాస్త్రి భవన్, కృషి భవన్, ఉద్యోగ్ భవన్, నిర్మాణ్ భవన్ వంటి ఇతర భవనాల్లో ఏర్పాటు చేశారు. ఇదంతా ఇప్పుడు ఎందుకు అంటే.. వీటిలో చాలా భవనాలు ఇప్పుడు చరిత్ర గతిలో కలిసిపోనున్నాయి. రూ. 25 వేల కోట్ల ఖర్చుతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టి "సెంట్రల్ విస్టా" ప్రాజెక్టులో భాగంగా అనేక పాత భవనాలను తొలగించి కొత్త భవనాలను నిర్మాణం జరుగుతోంది. వాటిని కొత్తగా నిర్మించిన కర్తవ్య భవన్కు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భారత ఉపఖండానికి సంబంధించిన 5,000 సంవత్సరాల ఘన చరిత్రను చాటే చారిత్రక సంపదను ప్రదర్శనకు ఉంచనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. నార్త్ బ్లాక్లో శిల్ప సంపద, ఇతర చారిత్రక సంపదను ఏర్పాటు చేసి, సౌత్ బ్లాక్ లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన త్రీడీ ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్టు వివరించింది.మరో రెండేళ్లలో ఈ తరలింపు ప్రక్రియ పూర్తిచేయనున్నట్టు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న భవనానికి కర్తవ్య భవన్ 3 గా నామకరణం చేశారు. మరో 9 భవనాలను కూడా శరవేగంగా నిర్మిస్తున్నారు. ప్రతి భవనానికి కర్తవ్య భవన్ పేరు పెట్టి చివర్లో అంకెను జోడించనున్నారు. రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు ఉన్న కర్తవ్య పథ్కు చెరో వైపున ఈ భవనాలను నిర్మిస్తున్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తిచేసుకున్న వాటిలో ఒక భవనాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 6న (బుధవారం) మధ్యాహ్నం గం. 12.15కు ప్రారంభించనున్నారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు కర్తవ్యపథ్లో జరిగే బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తారు.





# తెలంగాణ స్థానిక కోటాపై సుప్రీంకోర్టులో కీలక విచారణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ స్థానిక కోటాపై సుప్రీంకోర్టులో మంగళవారం కీలక విచారణ కొనసాగుతోంది. స్థానికులు నాలుగేళ్లు వరుసగా తెలంగాణలో చదవకపోయిన స్థానిక కోటా వర్తిస్తుందన్న తెలంగాణ హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తెలంగాణ స్థానిక కోటాపై సుప్రీంకోర్టులో మంగళవారం కీలక విచారణ కొనసాగుతోంది. స్థానికులు నాలుగేళ్లు వరుసగా తెలంగాణలో చదవకపోయిన స్థానిక కోటా వర్తిస్తుందన్న తెలంగాణ హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. 10వ, 11వ తరగతులకే బయటకు వెళ్లిన విద్యార్థులకు అన్యాయం చేయరాదని సుప్రీంకోర్టు సీజేఐ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు.దుబాయ్ లాంటి ప్రాంతాలకు ఇంటర్ చదువుకోడానికి వెళ్లిన విద్యార్థులకు కోటా వర్తించదంటే ఎలా అని సీజేఐ ప్రశ్నించారు.

విద్యార్థి తెలంగాణలో పుట్టి, చదివితే .. 2 సంవత్సరాలు బయట చదివినంత మాత్రాన తెలంగాణ కోటా వర్తించదంటే ఎలా అని నిలదీశారు. ఇతర రాష్ట్రాల విద్యార్థులు ఎటూ స్థానిక కోటా కిందకు రారని స్పష్టం చేశారు. నాలుగు సంవత్సరాల చదువు లేదా నివాసం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానికత ఖరారు చేసిందని తెలంగాణ ప్రభుత్వం తరపున న్యాయవాది సింఘ్వి న్యాయస్థానానికి వివరించారు. 2024లో తీసుకువచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ పేర్కొన్నారు. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని సీజేఐ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆల్ఫాలీట్' హెల్త్ సప్లిమెంట్స్

● లాంచ్ చేసిన సోనూ సూద్ ● 'ఆల్ఫాలీట్' వేడుకలో సోనూసూద్‌తో కలిసి సందడి చేసిన మిస్ ఇండియా మానస

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః భారతదేశంలో అత్యంత పారదర్శకమైన, ల్యాబ్-పరీక్షించిన, అమెరికా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన హెల్త్ సప్లిమెంట్లను అందించాలనే లక్ష్యంతో 'ఆల్ఫాలీట్' బ్రాండ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. నగరంలోని ట్రైడెంట్ హోటల్లో జరిగిన ఈ గ్రాండ్ లాంచ్ వేడుకలో 'ఇండియన్ రియల్ హీరో' సోనూ సూద్ ముఖ్య అతిథిగా పాల్గొని, 'ఆల్ఫాలీట్' బ్రాండ్ను ఆవిష్కరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోనూసూద్ తో పాటు మిస్ ఇండియా మానస ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అథెంటిక్ ఎక్స్క్లూసివ్ పర్ఫామెన్స్ అనే నినాదంతో ప్రజల ముందుకు వచ్చిన ఆల్ఫాలీట్, ఆరోగ్యాన్ని ప్రోత్సహించే అత్యుత్తమ సప్లిమెంట్లను అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడుతూ ఆల్ఫాలీట్ వంటి ఒక అద్భుతమైన బ్రాండ్ను హైదరాబాద్లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఫౌండర్లు సురేష్ శుక్లా, శ్రవణ్ ఘంటలకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ రోజుల్లో యువత ఫిట్నెస్పై ఎంతో శ్రద్ధ చూపుతోంది. అయితే, మార్కెట్లో కల్తీ సప్లిమెంట్ల బెడద కూడా అదే స్థాయిలో పెరిగింది. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయం. సరైన సప్లిమెంట్స్ తీసుకోకపోతే ఆరోగ్యానికి మేలు జరగకపోగా, తీవ్రమైన హాని కలిగే ప్రమాదం ఉంది. ఇలాంటి సమయంలో, పూర్తి పారదర్శకతతో, ల్యాబ్-టెస్టులు చేసి, అమెరికా ప్రమాణాలతో నాణ్యమైన ఉత్పత్తులను అందించాలనే ఆల్ఫాలీట్ సంకల్పం ప్రశంసనీయం. ఫిట్నెస్లో సప్లిమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి, కానీ సరైనవి ఎంచుకోవడం అంతకంటే ముఖ్యం. ఆల్ఫాలీట్ నాణ్యత విషయంలో తీసుకుంటున్న శ్రద్ధ, వినియోగదారుల పట్ల వారికున్న బాధ్యతను తెలియజేస్తుంది. ఫిట్నెస్ ఔత్సాహికులు, యువత సరైన సమాచారంతో, నమ్మకమైన బ్రాండ్లను ఎంచుకోవాలి. ఆల్ఫాలీట్ ఆ నమ్మకాన్ని నిలబెడుతుందని నేను విశ్వసిస్తున్నాను. ఈ బ్రాండ్ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని అన్నారు..భారత మార్కెట్లో నమ్మకాన్ని నింపడమే లక్ష్యం - సురేష్ శుక్లా, ఫౌండర్ అండ్ సీఈఓ ఈ సందర్భంగా ఆల్ఫాలీట్ ఫౌండర్ అండ్ సీఈఓ సురేష్ శుక్లా మాట్లాడుతూ, "భారతదేశ సప్లిమెంట్ మార్కెట్లో విశ్వసనీయత, పారదర్శకత కొరవడింది, ఈ లోటును పూడ్చేందుకే ఆల్ఫాలీట్ను స్థాపించాం. అమెరికాలో ఎంబీఏ పూర్తి చేసి, ఫిట్నెస్, బాడీబిల్డింగ్పై ఉన్న మక్కువతో, భారతీయ వినియోగదారులకు 100% అసలైన, క్యూఆర్-కోడ్ వెరిఫైడ్, యూఎస్ ప్రమాణాలతో కూడిన ల్యాబ్-టెస్టెడ్ సప్లిమెంట్లను అందించాలనే లక్ష్యంతో ఈ బ్రాండ్ను ప్రారంభించాం" అని వివరించారు. ఇది కేవలం వ్యాపారం కాదు, ఒక ఉద్యమం - శ్రవణ్ ఘంట , - కో-ఫౌండర్ అండ్ సీఎఫ్ఓ



ఆల్ఫాలీట్ కో-ఫౌండర్, సీఎఫ్ఓ శ్రవణ్ ఘంట మాట్లాడుతూ, "సురేష్ శుక్లా ఆలోచన, ఆశయం నచ్చి ఈ ప్రయాణంలో భాగస్వామి అయ్యాను. నాణ్యత విషయంలో రాజీలేని, సమాజ శ్రేయస్సును కాంక్షించే నమ్మకమైన బ్రాండ్ను నిర్మించడమే మా ధ్యేయం. ఆల్ఫాలీట్ కేవలం వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్యానికి, సాధికారతకు పాటుపడే ఒక ఉద్యమం" అని పేర్కొన్నారు. పూర్తిగా ల్యాబ్ పరీక్షలు నిర్వహించిన తర్వాతే తమ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తాయని, నాణ్యతలో అమెరికా ప్రమాణాలను పాటిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది. పలువురు ఫిట్నెస్ నిపుణులు, హెల్త్ ఇన్ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి ఆమోదం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యేలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని మంగళవారం శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే, పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఆ భూమిని విమానాశ్రయ విస్తరణ కోసం ఉచితంగా అందజేస్తుందని ఎంపీ తెలియజేశారు. మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధితో వరంగల్ ప్రజలకు మెరుగైన విమాన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటకం, వ్యాపారంతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్ లో విమానాశ్రయ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్ల తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన భూసేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.



# బాబోయ్ బియ్యం కొనలేం..!

● అన్ని రకాలు కిలో రూ.50 పైనే ● మార్కెట్లో బియ్యం కొరతనుసృష్టి స్తున్న వ్యాపారులు ● పాత బియ్యం పేరుతో మోసం
● రకరకాల బ్రాండ్ల పేరుతో విక్రయం ● పాలిష్ చేసిన చౌక బియ్యం బీపీటీల్లో కలిపి విక్రయం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు బియ్యం కొనుగోలు చేయాలంటే కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధర విపరీతంగా పెరుగుతోంది. ప్రస్తుతం రైతుల దగ్గర ధాన్యం లేదు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారులు వాటిని నిల్వచేసి మార్కెట్లో మాంద్యం సృష్టించడంతో బియ్యం రేటు పెరుగుతోందని చెబుతున్నా రు. పెరుగుతున్న బియ్యం రెండు కంట్రోల్ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. దీనికి తోడు మార్కెట్లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలుతరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ

**పెరుగుతున్నాయనే వాదన కూడా ఉంది...**

బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొంతమంది బియ్యం వ్యాపారులు మార్కెట్లో కొరత సృష్టించి ధరలు అనూహ్యంగా పెంచుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏడాది మన జిల్లాలో పండిన వరి ధాన్యం పెద్ద ఎత్తున పొరుగు రాష్ట్రాలకు తరలిపోయినట్లు దీనివల్ల మార్కెట్లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలు తరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. సన్నరకాలు కిలో బియ్యం ధర టోకు మార్కెట్లో కిలో రూ.54 నుంచి రూ.58 వరకు విక్రయిస్తున్నారు. టోకు మార్కెట్లో బీపీటీ పాత బియ్యం కిలో రూ.55, కొత్తవి రూ.52, హెచ్ఎంటీ రకం కిలో రూ.56, జేజీఎల్ కిలో రూ.57 వంతున అమ్ముతున్నారు. టోకు వ్యాపారుల నుంచి రిటైల్ వ్యాపారులు వినియోగదారులకు అమ్మేసరికి కిలోకు రూ.2 నుంచి రూ.4 వరకు పెంచి విక్రయిస్తున్నారు.

కొన్ని రకాలు వివిధ బ్రాండ్ల పేరుతో కిలో రూ.61కు విక్రయిస్తున్నారు. సాధారణ రకాల బియ్యం కిలో రూ.52 ధర పలుకుతుండటంతో సామాన్యులు కొనుగోలు చేయలేక అల్లాడిపోతున్నారు. మార్కెట్లో ధాన్యం నిల్వలు తరిగిపోవడం, సన్నరకాల బియ్యం కొరత ఉండటంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. చేబ్రోలు ప్రాంతానికి చెందిన మిల్లు యజమాని ఒకరు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని ధరలు ఈసారి చూస్తున్నామన్నారు. అయినప్పటికీ నాణ్యమైన ధాన్యం నిల్వలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతేడాది నిల్వచేసిన వ్యాపారులకు పెద్దగా లబ్ధి చేకూరకపోవడంతో ఈసారి నిల్వలపై ఆసక్తి చూపలేదన్నారు. గ్రామాల్లోనూ రైతులు వద్ద నిల్వలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. మూడు నెలలుగా ఇదేవిధంగా ఉందని చెప్పారు ఉమ్మడి గుంటూరు జిల్లాలో గతేడాది ఖరీఫ్ సీజన్, రబీ సీజన్లో ధాన్యం ఎక్కువగా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలిపోయింది.

అక్కడి వ్యాపారులు వచ్చి గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టా ఆయకట్టు పరిధిలో విస్తారంగా పండిన సన్నరకాల ధాన్యం కొనుగోలు చేసి తీసుకెళ్లిపోయారు. ఇక్కడి మిల్లర్లు కూడా ఎక్కువగా నిల్వ చేయడానికి ఆసక్తి చూపలేదు. పల్నాడులో పెద్ద రైతులు ధాన్యాన్ని గోదాముల్లో, డెల్టాలో పురులలో నిల్వ చేసేవారు. ఈఏడాది నిల్వచేసిన రైతులు సంఖ్య బాగా తగ్గింది. దీనికితోడు ఖరీఫ్ సీజన్ పంట కోత సమయంలో వచ్చిన వర్షాల వల్ల ధాన్యం నాణ్యత దెబ్బతింది.

దీంతో రైతులు అప్పట్లో అమ్ముకోవడానికే మొగ్గుచూపారు. రబీ సీజన్లో పల్నాడు జిల్లాలో పరిమితంగా వచ్చిన ధాన్యాన్ని తెలంగాణ వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేసి తీసుకెళ్లారు. దీంతో గత మూడు నెలలుగా ఇక్కడ ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఇప్పుడిప్పుడే కోతలు మొదలయ్యాయి. అక్కడి ధాన్యాన్ని తమిళనాడు, తెలంగాణ వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళ్లడానికి సిద్ధమయ్యారు. అక్టోబరు చివరి నాటికి తెలంగాణలో ధాన్యం మార్కెట్కు వచ్చే అవకాశం ఉంది. సాగర్ కాలువల కింద ఈసారి నీటి కొరతతో వరి సాగు బాగా తగ్గిపోయింది. గతంలో మాదిరి బోరుబావుల కింద మాత్రమే సాగులోకి వచ్చింది. డెల్టాలోనూ ఈసారి కొంత వరకు వరి సాగు విస్తీర్ణం తగ్గిందని వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల బట్టి తెలుస్తుంది.

వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బియ్యం ధరలు మరింత పెరుగుతాయని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

**పాత బియ్యం పేరుతో మోసం**

పెరుగుతుండటంతో కొందరు వ్యాపారులు కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు. ప్రజలు ఎక్కువగా పాత బియ్యం తినడానికి ఇష్టపడటంతో కొత్త బియ్యంలో కొంత పాత బియ్యం కలిపి మొత్తం పాత బియ్యం బస్తాలు అని అమ్మేస్తున్నారు. పాత, కొత్త బియ్యానికి కిలోకు రూ.5 వరకు తేడా ఉండటంతో కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్లో వివిధ బ్రాండ్ల పేరుతో విక్రయిస్తున్న బియ్యంలోనూ కల్తీలు జరుగుతున్నాయి. రేషన్ బియ్యం పాలిష్ చేసి కొన్ని సన్నరకాల బియ్యంలో కలిపి విక్రయిస్తున్నారు. మిల్లు నుంచి బియ్యం బస్తాలు కొనుగోలు చేసే వ్యాపారులు కొందరు తూకంలోనూ తేడా చేస్తున్నారు. మొత్తం మీద బియ్యం ధరలు పెరగడంతో మోసాలు సైతం పెరుగుతున్నందున కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అమిత్ షా ది గ్రేట్: బండి సంజయ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆర్టికల్ 370 రద్దు మొదలు.. భారతదేశ అంతర్గత భద్రతా నిర్మాణాన్ని పునర్నిర్మించడం వరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రయాణం అమోఘం అన్నారు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సహాయమంత్రి బండి సంజయ్.భారతదేశంలో అత్యంత ఎక్కువ కాలం కేంద్ర హోం మంత్రిగా తన పేరును చరిత్రలో లిఖించుకున్నారు అమిత్ షా అంటూ కీర్తించారు తెలంగాణ బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రిత్వశాఖ సహాయమంత్రి బండి సంజయ్. తన ప్రభావవంతమైన నిర్ణయాలతో, అమిత్ షా.. 2,258 రోజులు పదవిలో ఉన్నారని బండి చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు మొదలు, భారతదేశ అంతర్గత భద్రతా నిర్మాణాన్ని పునర్నిర్మించడం వరకు, అమిత్ షా.. మంత్రిత్వ శాఖలో గడిపిన సమయం అసాధారణమైనదని బండి సంజయ్ అన్నారు.అమిత్ షా మార్గదర్శకత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నేను నేర్చుకోగలిగినందుకు, పని చేయగలిగినందుకు నిజంగా అదృష్టంగా భావిస్తున్నా' అంటూ బండి సంజయ్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పాలన అయినా లేదా గ్రౌండ్ గేమ్ అయినా, అమిత్ షా భారత రాజకీయాలపై ఆయనకున్న పట్టును ఎవరూ సరిపోల్చలేరంటూ అమిత్ షాను ఆకాశానికెత్తారు బండి సంజయ్. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

# సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న పార్టీ టీడీపీ

● కల్లుగీత కార్మి కులు - తెలుగుదేశం పార్టీది ఒక కుటుంబ బంధం ● ఈ బంధాన్ని ఎవరూ విడదీయలేరు
● వైసీసీ నేతలకు సవాల్ విసురుతున్న గత ఐదేళ్లలో కల్లుగీత కార్మికులకు వైసీపీ చేసిన మేలు ఒక్కటి లేదు ● మొదటి నుండి కల్లుగీత కార్మికులను ఆదుకుంటుంది తెలుగుదేశం పార్టీనే ● మొన్న మద్యం షాపుల్లో.. నేడు బార్లలో 10 శాతం కేటాయించి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కల్లు గీత కార్మికులకు గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన మేలు ఒక్కటి లేదని.. దీనిపై వైసీపీ నేతలకు తాను సవాల్ విసురుతున్నట్లు గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి అన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ..నూతన బార్ పాలసీలో పది శాతం గీతకార్మికులకు ఇవ్వాలనే నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్న. గతంలో మద్యం షాపుల్లో కూడా పది శాతం వాటా కేటాయించి గీత కార్మికులకు అండగా నిలిచారు. ఇది మింగుపడని వైసీపీ తన కరపత్రంలో అన్ని అబద్దాలు రాయిస్తున్నారు. దుర్మార్గపు విషపు రాతలు రాయిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించాక స్థానిక సంస్థల ఎన్నికల్లో 20% బీసీలకు రిజర్వేషన్ ఇచ్చి అండగా నిలిచింది. ఆ 20% ను చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చాక 33% శాతినికి పెంచారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా వచ్చిన 10 శాతం రిజర్వేషన్ పదవులను జగన్ పీకేసి నేడు దుర్మార్గపు రాతలు రాయించడం సిగ్గుచేటు.

చంద్రబాబు విద్యలో తీసుకు వచ్చిన సంస్కరణలవలనే బీసీ జాతులు చదువుకొని నేడు ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారు. గతఐదు సంవత్సరాల్లో కల్లు గీత కార్మిలు తాడి చెట్ల నుండి పడి ప్రమాదాలకు గురైతే ఒక్క రూపాయి ఇచారా? 2014 -2019 మధ్య కల్లు గీత కార్మికులు తాడి చెట్ల నుండి ప్రమాదానికి గురైతే చంద్రన్న బీమా క్రింద ఆదుకున్నాం.. ప్రమాదాలకు గురై ఎవరైనా అంగవైకల్యం పొందితే వయసుతో సంబంధం లేకుండా పింఛన్ ఇచ్చాం. కల్లు గీత కార్మికులకు 50 సంవత్సరాలికే పింఛన్ పథకాన్ని తెచ్చింది టీడీపీ పార్టీ. గీత కార్మికులకోసం ఆధరణ పథకాన్ని తీసుకువచ్చి.. పదివేల రూపాయల నగదు, సైకిళ్లను లక్ష మందికి అందించాం. అంతే కాకుండా.. బడ్జెట్ లో గ్రూప్ రుణాలు, వ్యక్తిగత రుణాలు 210 కోట్లు కార్పొరేషన్ ద్వారా అందించాం.గత ఐదేళ్లలో ఏ ఒక్క కార్మికుడికైనా ఒక్క రూపాయి ఇచ్చారా? దమ్ముంటే చెప్పండి.. చెట్టుపైనుండి పడ్డవారికి డబ్బులు ఇచ్చారా? కార్పొరేషన్ నుండి డబ్బులు ఇచ్చారా? కరోనా టైంలో కల్లు గీస్తా ఉంటే.. కేసులు పెట్టి హింసించిన చరిత్ర మీది. గీత కార్మికుల గురించి మొట్టమొదటిసారి ఆలోచన చేసింది అన్ననందమూరి తారకరామారావు.. నాడు రంపచోడవరం వద్ద పందిరిమామిళ్లలో 50 ఎకరాలు స్థలం కేటాయించి తాటి పరిశోధన కేంద్రం పెట్టారు. 2014- 19 మధ్య టీడీపీ ప్రభుత్వం తాటి ఉత్పత్తులకు 20 లక్షలు కేటాయించి ప్రోత్సహిస్తే.. తరువాత వచ్చిన మీ దగుల్బాచి ప్రభుత్వం దాన్ని బుట్టదాఖలు చేసింది. నీరా, తాటి బెల్లం ఉత్పత్తులను ముందుకు తీసుకెళ్లేందుకు మేము మళ్లీ ప్రతిపాదించాం. తడ నుండి ఇచ్ఛాపురం వరకు తాటి ఈత వనాలు పెంచినట్లు అయితే.. భవిష్యత్ లో ఒక పరిశ్రమ ఏర్పడుతుందని.. అంతే కాకుండా వరదల సమయంలో గ్రామాలను కాపాడుతుందని దూర దృష్టితో ముందుకు వెళ్లిన చరిత్ర నారా చంద్రబాబునాయుడిది. నేడు లక్షమంది బీసీ బిడ్డలకు కుట్టుమిషన్ లు ఇవ్వబోతున్నాం. గతంలో బీసీ భవన్ లు ఉంటే వైసీపీ మూలన పడేసింది..మేము వాటిని మళ్లీ మొదలు పెడుతున్నాం.మీ హయాంలో గీత వృతిని నిర్వీర్యం చేశారు.. నిర్వీర్యం చేయడమే కాకుండా కల్తీ మద్యం తెచ్చి ప్రజల ప్రాణాలు తీశారు. జంగారెడ్డి గూడెంలో కల్తీ మద్యంతో 27 మంది చనిపోయారు. ఇది మీ కళ్లకు కనిపించడంలేదు.. పట్టణాలకు 100 కిలోమీటర్ల దూరంలో కల్లుగీత షాపులు ఉండాలని వారి పొట్ట కొట్టింది నిజం కాదా. గీతన్నలకు పెద్దన్న చంద్రన్న ఇది నగ్నసత్యం దీన్ని కాదనేది లేదు. టీడీపీ పార్టీ వచ్చాకే గీత కులాలకు సబంధించి అంకెం ప్రభాకరరావు, కొనకళ్లనారాయణ, కాగిత వెంకట్రావు, కేఈ కృష్ణమూర్తి, నేడు మంత్రి సుభాష్, అనగాని సత్యప్రసాద్, పితాని సత్యనారాయణ, రెడ్డిసుబ్రహ్మణ్యం ఈ విధంగా గౌడ జాతికి పెద్ద పీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గర్వంగా చెబుతున్న. ఇకనైనా వైసీపీ పిచ్చి రాతలు మానుకోవాలి.

# రాజధానిలో అమరావతి పాడి రైతుల పరిస్థితి అగమ్య గోచరం..

● గ్రీన్‌బ్లూ మాస్టర్ ప్లాన్ అమలు చేయాలి ● పాడి రైతుల కోసం బీడు భూములు కేటాయిస్తే మంచిది ● అమరావతిలో కాంక్రీట్ నిర్మాణాల వల్ల గేదెల పెంపకం భారంగా మారింది
● పాడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వమే దారి చూపాలి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అమరావతి రాజధాని లో పాడి మీద ఆధారపడి జీవించే రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.అమరావతి గ్రామాల్లో ఉన్న పాడి రైతులు భవిష్యత్ ఆలోచనలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఎంపికైన తర్వాత, ఈ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సెక్రటేరియట్, అసెంబ్లీ, మండలి, హైకోర్టు భవనాల నిర్మాణం వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతాన్ని ఆధునిక నగరంగా మార్చే ప్రయత్నంలో భాగం. అయితే ఈ అభివృద్ధి ప్రక్రియలో పాడి రైతుల జీవనోపాధి, వారి ఆందోళనలు, భవిష్యత్తు అనిశ్చితంగా మారుతోంది. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం నిత్యం పారి గేదెలపై ఆధారపడి జీవించే రైతులు మరింత ఇబ్బంది పడుతున్నారు.అమరావతి ప్రాంతంలోని 29 గ్రామాల్లో పాడి రైతుల పరిస్థితిని, పశు సంపద వివరాలు, నిర్మాణ కార్యకలాపాల ప్రభావం గురించి చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అమరావతి ప్రాంతంలోని 29 గ్రామాలు గతంలో పచ్చని వ్యవసాయ భూములు. పాడి పశువుల సంరక్షణకు నిలయం. ఈ గ్రామాల్లో రైతులు దశాబ్దాలుగా పాడి వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రాయపూడి సమీపంలో సరిగల నీలాంబరం వంటి రైతులు తమ జీవితమంతా గేదెలను పెంచుతూ, పాల ఉత్పత్తి ద్వారా కుటుంబాలను పోషిస్తున్నారు. అయితే రాజధాని నిర్మాణం కోసం భూముల సమీకరణ, రోడ్లు, కాలువలు, భవనాల నిర్మాణం వంటి పనులు వీరి జీవనోపాధిని దెబ్బతీశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే తమ ప్రాంతంలో అద్భుతమైన రాజధాని ఏర్పడటం తమ బిడ్డ బిడ్డల తరాలకు భవిష్యత్తులో ప్రయోజనం ఉంటుందనే భావన కూడా రైతులు వ్యక్తం అవుతోంది అయితే ఈ ప్రాంతంలో ఉన్న కొంతమంది రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ... 'ఎప్పటి నుంచి మీకు గేదెలు ఉన్నాయని ఆ ప్రాంతంలోని కొంతమందిని ప్రశ్నిస్తే తమకు తరతరాల నుంచి ఊహ తెలిసినప్పటి నుంచి ఉన్నాయని చెబుతారు.. 50.ఏళ్లుగా గేదెలు కాస్తూనే ఉన్నా' అని మరికొందరు రైతులు చెబుతారు. ఈ రైతులకు చదువు సరిగా లేకపోవడం, ఇతర నైపుణ్యాలు లేకపోవడం వల్ల పాడి వ్యవసాయం మాత్రమే జీవనాధారం. కానీ రోడ్ల నిర్మాణం, ఫెన్సింగ్, పచ్చని గడ్డి లభ్యత తగ్గడం వల్ల వారి జీవనం అనిశ్చితంగా మారింది. "పెద్ద రోడ్లు, కాలువలు నిర్మించిన తరువాత రోడ్ల పక్కన చెట్లు నాటుతారు. పచ్చి గడ్డి ఉండటం జరిగే పనికాదు. పైగా కార్లు నిత్యం తిరుగుతుంటాయి. గేదెలు రోడ్లపైకి రానివ్వటం లేదని నిత్యం పారి పశువుల పై ఆధారపడి జీవించే రైతులు చెబుతున్నారు.

**గ్రీన్, బ్లూ మాస్టర్ ప్లాన్**

అమరావతిని "ఇన్ నేచర్" కాన్సెప్ట్లో హరిత నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా, చెట్లు, పార్కులు, ఔషధ మొక్కల నాటడం జరుగుతుంది. అయితే ఈ పథకం పాడి పశువులకు గడ్డి లభ్యతను తగ్గించే అవకాశం ఉంది, ఇది రైతులకు మరిన్ని కష్టాలను తెచ్చిపెట్టింది.

పాడి రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు కేవలం ఆర్థికమైనవి మాత్రమే కాదు, అవి వారి జీవన విధానం, సంస్కృతి, గుర్తింపును కూడా ప్రభావితం చేస్తున్నాయి. నీలాంబరం వంటి రైతులు తమ జీవితమంతా పాడి వ్యవసాయంపై ఆధారపడి జీవించారు. వారికి ఇతర నైపుణ్యాలు లేకపోవడం, చదువు సరిగా లేకపోవడం వల్ల ఆధునిక ఉపాధి అవకాశాలను స్వీకరించడం కష్టంగా ఉంది.

పాడి రైతులు తమ పశువులను కోల్పోతే, అది వారి ఆర్థిక స్థితిని మాత్రమే కాక, వారి గుర్తింపును, సామాజిక స్థానాన్ని కూడా దెబ్బతీస్తుంది. ఇక్కడ రైతులు తమ గేదెలను కుటుంబ సభ్యులుగా భావిస్తారు. వాటిని కోల్పోవడం వారికి మానసికంగా కూడా బాధను కలిగిస్తుంది. అమరావతి రాజధాని నిర్మాణం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినప్పటికీ, ఈ అభివృద్ధి స్థానిక రైతుల జీవనోపాధిని కాపాడే విధంగా ఉండాల్సిన అవసరం ఉంది.

**పాడిరైతులను ఎలా ఆదుకోవచ్చంటే...** అమరావతి రాజధాని నిర్మాణం ఆంధ్రప్రదేశుకు ఒక అవకాశం అయినప్పటికీ, ఇది స్థానిక పాడి రైతులకు సవాళ్లను తెచ్చిపెట్టింది. ప్రభుత్వం ఈ రైతులను ఆదుకోవడానికి కొన్ని సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవచ్చు.పాడి రైతులకు ఆధునిక పాడి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇవ్వడం, డైరీ ఉత్పత్తుల ఉత్పాదనలో నైపుణ్యం పెంచడం, మరియు స్థానికంగా చిన్న డైరీ యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా వారి జీవనోపాధిని కాపాడవచ్చు. అమరావతి పరిసర ప్రాంతాల్లో పశుగ్రాసం కోసం ప్రత్యేక భూములను కేటాయించడం ద్వారా పాడి పశువుల రైతులను ఆదుకోవచ్చు.

పాడి రైతులకు తక్కువ వడ్డీ రుణాలు, సబ్సిడీలు, ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారు తమ పాల వ్యాపారాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుంది. భూములు కోల్పోయిన రైతులకు పునరావాస పథకాలను అమలు చేయడం, వారికి ఇతర ఉపాధి అవకాశాలను కల్పించడం అవసరం.

**కాంక్రీట్ జంగిల్గా వ్యవసాయ భూములు**

అమరావతి ప్రాంతంలో రాజధాని నిర్మాణం కోసం 33, వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించారు. ఇందులో 8,600 ఎకరాలను ఆర్థిక అవసరాల కోసం వినియోగించుకుంటున్నట్లు ప్రభుత్వం శ్వేతపత్రంలో పేర్కొంది. ఈ భూములు గతంలో వ్యవసాయం, పాడి వ్యవసాయానికి ఉపయోగపడేవి. రాయపూడి వద్ద సెక్రటేరియట్, అసెంబ్లీ, మరియు హైకోర్టు భవనాల నిర్మాణం వేగవంతం కావడంతో ఈ ప్రాంతం క్రమంగా కాంక్రీట్ జంగిల్గా మారుతోంది. రోడ్లు, కాలువలు, ఫెన్సింగ్, భవనాల నిర్మాణం వల్ల పచ్చని గడ్డి భూములు, వ్యవసాయ క్షేత్రాలు తగ్గిపోతున్నాయి. ఇది పాడి పశువులకు గ్రాసం కొరతను సృష్టిస్తోంది. రైతుల జీవనోపాధిని ప్రభావితం చేస్తోంది. దీనివల్ల ఇప్పటికే గత కొన్ని సంవత్సరాల నుంచి భారీ పరిస్థితిలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు రైతులు తమ గేదెలను దక్కిన రేటుకు తెగ నమ్ముకున్నారు.

**రాయపూడి సమీపంలో భారీ నిర్మాణాలు**

రాయపూడి వద్ద సెక్రటేరియట్ ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణం పురోగతిలో ఉంది. ఈ ప్రాంతంలో రోడ్లు, కాలువలు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణం వేగంగా సాగుతోంది. ఈ అభివృద్ధి పాడి రైతుల జీవన విధానాన్ని సవాలుగా మార్చింది.



దీంతో అనేకమంది రైతులు తమ గేదెలను రోడ్డు పక్కన మేపడం కష్టంగా మారిందని, రానున్న రోజుల్లో గేదెలను బతికించడం సాధ్యం కాదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. రోడ్ల పక్కన చెట్లు నాటడం, ఫెన్సింగ్ వేయడం వల్ల పశువులకు గడ్డి లభించే అవకాశం లేకుండా పోయిందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పాడిపశువులకు బీళ్లు కేటాయిస్తే మంచిది :** అమరావతి ప్రాంతంలో పశువుల బీళ్ల కింద కొంత భూమిని కేటాయిస్తే బాగుంటుందని పలువురు పశుసంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు.. ప్రస్తుతం ఉన్న గ్రామాల్లోని పాడి రైతులు ఒక్కసారిగా పశువులను వదులుకునేందుకు ఇష్టపడే అవకాశం లేదని, అందువల్ల పాడి రైతుల కోసం డెయిరీల నిర్మాణాలను ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నారు.అమరావతి ప్రాంతంలో పూర్తిగా ముర్రా జాతి వంటి పాడి గేదెలు ఎక్కువగా ఉన్నాయని, ఒక్కో గేదె కనీసంగా రోజుకు ఐదు లీటర్ల పాలు ఇస్తాయని చెబుతున్నారు.అమరావతి రాజధాని నిర్మాణం ఆంధ్రప్రదేశ్కు ఒక గొప్ప అవకాశం, కానీ ఈ అభివృద్ధి స్థానిక పాడి రైతుల జీవనోపాధిని దెబ్బతీస్తోందని ఆవేదన రైతుల్లో కనిపిస్తోంది. అనేకమంది రైతులు పైకి చెప్పుకోలేక లో లోన మదన పడుతూ తమ. అసహాయతను, భవిష్యత్తు పట్ల ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం రాజధాని నిర్మాణంతో పాటు, ఈ రైతుల జీవనోపాధిని కాపాడేందుకు సమగ్రమైన ప్రణాళికలను అమలు చేయాలి. అమరావతిని సంపద సృష్టి కేంద్రంగా మార్చే ప్రయత్నంలో స్థానిక రైతుల జీవన విధానాన్ని కాపాడటం కూడా అంతే ముఖ్యం. ఈ రైతుల గుండె చప్పుడు, వారి కష్టార్జిత జీవనోపాధి, వారి ఆకాంక్షలు అమరావతి రాజధాని విజయంలో భాగంగా ఉండాలి. ఈ ప్రాంత రైతుల కోరుతున్నారు. సగటు రైతుల జీవనంలో పారి పరిశ్రమకు కూడా ఎంతో ప్రాధాన్యత ఉందని విషయం ప్రభుత్వం కూడా గుర్తించాల్సిన అవసరం ఉంది. అయితే ఏ ఒక్క రైతు అమరావతికి వ్యతిరేకం కాదు అనే విషయాన్ని కూడా తెలుసుకోవాలి. ఈ ప్రాంతంలో అమరావతి రాజధానిగా ఉంటే రైతులు, వారి బిడ్డలకు కూడా ఎంతో సంతోషకరంగా ఉంటుంది.

# దివికేగిన డిషూమ్ గురు



### 40 ఏళ్లుగా వినిపించిన గిరిజన గళం
### జార్ఖండ్ రాష్ట్రం ఏర్పాటులో అత్యంత కీలకం
### తనదైన శైలిలో రాజకీయాలు నడిపిన శిబూ సోరెన్

తన మద్దతుదారులచే 'డిషూమ్ గురు' (గొప్ప నాయకుడు) గా పిలువబడే శిబు సోరెన్ భారత రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తి, మూడు వేర్వేరు సందర్భాలలో జార?ండ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు అన్యాయాలను నిలదీసిన తండ్రిని తన చిన్నతనంలోనే వడ్డీవ్యాపారులు గుండాల సాయంతో హత్య చేయించడం కళ్లారా చూశారాయన. అయితే ఆ ఘటనే శిబుసోరెన్ జీవితాన్ని మార్చేసింది. గిరిజనుల తరపున పోరాటం తీవ్రతరం చేయాలనే ఆలోచనను రేకెత్తించింది. స్వరాష్ట్ర సాధన, గిరిజన సంక్షేమమే లక్ష్యంగా నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం గల శిబుశిరోన్ గురించి ప్రస్తావించుకుంటే...



జనవరి 11, 1944న ప్రస్తుత జార?ండ్లోని నెమ్రా గ్రామంలోని సంతల్ గిరిజన కుటుంబంలో జన్మించిన సోరెన్, గిరిజన హక్కుల కోసం గట్టి న్యాయవాదిగా ప్రాముఖ్యతను సంతరిం చుకున్నాడు. గిరిజనులకు భూమి హక్కులను సమర్థించడం, భూస్వాముల దోపిడీ పద్ధతులను వ్యతిరేకించడం ద్వారా అట్టడుగు స్థాయి కార్యకలాపాల ద్వారా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారం భించాడు. డిషోమ్ గురూ.. అంటే పోరాటాలకు సిద్ధంగా ఉండే గురువు.. భూమి పుత్రుడు, దేశ నాయకుడు అనే అర్థాలు వస్తాయి. ఆదివాసీల హక్కుల కోసం, భూదోపిడీ.. వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలు ఆయనకు ఆ పేరు తెచ్చి పెట్టాయి. 18 ఏళ్ల వయసులో సంతల్‌నవయువక్ సంఘ్ను స్థాపించి.. 1972లో బెంగాల్ మార్క్సిస్ట్ ట్రేడ్ యూనియనిస్ట ఏకే రాయ్, బినోద్ బీహారీ మహాటో నేత కుర్మి మహాటోతో శిబుసోరెన్ చేతులు కలిపారు 1960ల చివరలో గిరిజనుల ప్రయోజనాల కోసం ధన్బాద్ జిల్లాలోని తుండి బ్లాక్లో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. ఆయనను అభిమానులు 'దిషోమ్ గురు' అని పిలుస్తారు. అంటే లీడర్ ఆఫ్ ద ల్యాండ్ అని అర్థం. గిరిజన జనాభా ప్రతిపాదికన స్వరాష్ట్ర ఉద్యమం చేపడుతూ జార?ండ్ ముక్తి మోర్చాను స్థాపిం చారు. అలా మొదలైన పోరాటం.. 2000 సంవత్సరంలో జార?ండ్ ఏర్పాటుతో(బీహార్ నుంచి విడిపోయి) నెరవేరింది. ప్రజల కోసం నిర్భయంగా, నిబద్ధతతో నిలబడిన నాయకుడిగా గుర్తింపు పొందారాయన. ఆయన 1987లో దాని పగ్గాలు చేపట్టారు. ఏప్రిల్ 2025 వరకు దాని తిరుగులేని అధ్యక్షుడిగా కొనసాగారు. ప్రత్యేక జార?ండ్ రాష్ట్ర ఉద్యమంలో ఆయన ముందంజలో ఉన్నారు. మార్చి 2005లో, ఆగస్టు 2008 నుండి జనవరి 2009 వరకు, డిసెంబర్ 2009 నుండి మే 2010 వరకు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు – అయినప్పటికీ ఆయన పదవీకాలం రాజకీయ సంక్షోభంతో గుర్తించబడినందున పూర్తి ఐదేళ్ల పదవీకాలాన్ని ఎప్పుడూ పూర్తి చేయలేదు. 2005లో ఆయన మొదటి పదవీకాలం మెజారిటీ మద్దతు లేకపోవడం వల్ల తొమ్మిది రోజులు మాత్రమే కొనసాగింది. ఆయన 2004 మరియు 2006 మధ్య మూడు వేర్వేరు సమయాల్లో బొగ్గు శాఖ కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. ఆరుసార్లు లోక్సభ ఎంపీగా, 1980 నుండి 2005 వరకు ఆయన సభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మూడుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు.

### తండ్రి హత్య చూసి..

1944 జనవరి 11న నెమ్రా జిల్లా(ప్రస్తుత జార?ండ్)లోని సంతల్ గిరిజన కుటుంబంలో జన్మించారు శిబు సోరెన్. చిన్నతనంలోనే వడ్డీవ్యాపారుల గుండాల చేతుల్లో తండ్రి దారుణ హత్యకు గురికావడం కళ్లారా చూశారాయన. బడీ ఈడు పిల్లాడిగా ఉన్న ఆయన్ని ఆ ఘటనే రాజకీయ పోరాటాల వైపు అడుగులేయించింది. ఆదివాసీల హక్కుల కోసం ఉధృత పోరాటాన్ని చేయించింది.

### నవ్వే సందర్భాలు చాలా అరుదు

శిబుసోరెన్ మీడియా ముఖంగా నవ్వే సందర్భాలు చాలా అరుదు. అందకు ఆయన సమాధానం కూడా ఆసక్తికరంగానే ఉండేది. 15వ ఏట తండ్రి మరణం, ఆకలి, నిరుద్యోగం లాంటి సమస్యలు వల్ల తాను నవ్వడం మానేశాని తరచూ ఇంటర్వ్యూలలో చెబుతుండేవారాయన. రాజకీయాల్లో సాదాసీదా నేతగానూ ఆయనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. శిబు సోరెన్.. జార?ండ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే పేరు. అందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు. అయితే అదే సమయంలో వివాదాలు, న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవాల్సి వచ్చింది కూడా. గతంలో ఆయనపై హత్యాయత్నం జరగ్గా.. తృటిలో తప్పించుకున్నారు. అలాగే చిరుదిహ్ ఊచకోత, మాజీ కార్యదర్శి శశినాథ్ జా హత్య కేసులతో పాటు అక్రమాస్తుల ఆరోపణలు ఆయన్ని కోర్టు మెట్లు ఎక్కించాయి.



### ప్రముఖుల సంతాపం

ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు కేంద్ర మంత్రులు, వివిధ పార్టీల నాయకులు శిబు సోరెన్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. గిరిజన వర్గాలకు, పేదలకు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం శిబు సోరెన్ ఎంతగానో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. . శిబు సోరెన్ మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోరెన్ 'ప్రజల పట్ల ఆయనకున్న అచంచలమైన అంకితభావం'ను గుర్తు చేసుకున్నారు. అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి ఆయనను లోతుగా కట్టుబడి ఉన్న నాయకుడిగా అభివర్ణించారు. గౌరవనీయులైన డిషోమ్ గురు మనల్ని వదిలి వెళ్లిపోయారు. నాకంతా శూన్యంగా కనిపిస్తోంది అంటూ ఎక్స్లో ఓ పోస్ట్ చేశారు హేమంత్. మరోవైపు దేశ ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు. ఆదివాసీల, పేదల, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు అంటూ వ్యాఖ్య చేశారు. లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. 'జార?ండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన పోరాటం మరువలేనిది' అని అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సైతం శిబు సోరెన్ మృతికి నివాళులర్పిస్తున్నారు

బి.వి.రమణ. 94407 40015

### రాజకీయ ప్రస్థానం



1971: జేఎంఎం ప్రధాన కార్యదర్శిగా నియామకం
1980: దుమ్కా నియోజకవర్గం నుంచి తొలిసారిగా 7వ లోక్సభకు సోరెన్ ఎన్నికయ్యారు.
1986: జేఎంఎం అధ్యక్షుడిగా సోరెన్ నియామకం
1989– 1996: మూడు సార్లు లోక్సభకు ఎన్నికయ్యారు.
1996 : జేఎంఎం పార్లమెంటరీ నాయకుడిగా నియామకం
1998–2001: సోరెన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు
2002: 13వ లోక్సభకు మళ్లీ ఎన్నిక
2004: ఆరోసారి 14వ లోక్సభకు సోరెన్ ఎన్నికయ్యారు.
2004 మే: కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా నియామకం
2004 జులై: కేంద్ర మంత్రివర్గం నుంచి రాజీనామా
2005 మార్చి : ఝార?ండ్ ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. అయితే, మెజారిటీ లేకపోవడంతో 10 రోజుల్లోనే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది
2006 జనవరి 29 – నవంబర్ 28: మళ్లీ బొగ్గు గనుల మంత్రిగా పనిచేశారు.
2006 నవంబర్ 29: వ్యక్తిగత కార్యదర్శి శశినాథ్ ఝా హత్యకేసులో నేరస్థుడిగా తేలి రాజీనామా
2007 జూన్ 25: దమ్కాలోని జైలుకు తరలిస్తుండగా బాంబుల దాడి జరిగింది
2008 ఆగస్టు 27: ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, కానీ ఆయన ఎమ్మెల్యే కాకపోవడం వల్ల జనవరి 12, 2009న రాజీనామా చేయాల్సి వచ్చింది.
2008: లోక్సభలో జేఎమ్మెం పార్లమెంటరీ నాయకుడిగా నియామకం
2009: 15వ లోక్సభకు మళ్లీ ఎన్నిక (7వ టర్మ్)
ఆగస్టు 31: కోల్, స్టీల్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు
సెప్టెంబర్ 23: పార్లమెంటు సభ్యుల జీతాల కమిటీ సభ్యుడు
2009 డిసెంబర్ 30: మూడోసారి ఝార?ండ్ సీఎంగా ప్రమాణస్వీకారం
2010 మే 30: బీజేపీ మద్దతు లభించకపోవడంతో రాజీనామా
2014: దమ్కా నుండి 8వ సారి 16వ లోక్సభకు ఎన్నిక, బీజేపీ అభ్యర్థి సునీల్ సోరెన్ను 39,030 ఓట్ల తేడాతో ఓడించాడు
2014 అక్టోబర్ 7: ఫుడ్ కంజుమర్ అఫైర్స్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నియామకం
2019: సునీల్ సోరెన్ చేతిలో 47,590 ఓట్ల తేడాతో ఓటమి
2020 సెప్టెంబర్: పార్లమెంట్ వర్షకాల సమావేశ ప్రారంభంలో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం

### 14ఏళ్ల ఉద్యమంలో ఎనలేని సాకారం: కేసీఆర్



"జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ కుమారుడు, ప్రస్తుత సీఎం హేమంత్ సోరెన్ను కేసీఆర్ ఫోన్లో పరామర్శించారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా శిబూ సోరెన్తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని కేసీఆర్ పంచుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమానికి శిబూ సోరెన్ అందించిన అపూర్వ సహకారాన్ని ఎప్పటికీ మరిచిపోలేను. స్వరాష్ట్ర కల సాకారమయ్యే వరకూ అడుగడుగునా అండగా నిలిచారు" అని ఆనాటి జ్ఞాపకాలను కేసీఆర్ పంచుకున్నారు. ఈ సందర్భంగానే హేమంత్ సోరెన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### కుటుంబమంతా రాజకీయాల్లోనే

రూపీ సోరెన్ను జనవరి 1, 1962లో వివాహమాడారు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడు దుర్గా సోరెన్ 2009లో మృతి చెందారు. కుమార్తె అంజని జేఎంఎం ఒడిషా విభాగానికి నాయకత్వం వహిస్తున్నారు. ఆయన చిన్న కుమారుడు బసంత్ సోరెన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మరో కుమారుడు హేమంత్ సోరెన్ జార?ండ్ రాష్ట్రానికి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు.



# ఆసియాకప్ ముందు పాక్ బలహీనతలపై రషీద్ లతీఫ్ ఆందోళన

ఇంగ్లండ్ పర్యటనను విజయవంతంగా ముగించిన టీమిండియా.. ఇక ఆసియాకప్-2025కు సిద్ధం కానుంది. ఈ ఖండాంతర మెగా టోర్నీ సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ప్రారంభం కానుంది. ఈ ఆసియా సింహాల పోరు కోసం భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ త్వరలోనే ప్రకటించనుంది. భారత్ తమ తొలి మ్యాచ్లో సెప్టెంబర్ 10న దుబాయ్ వేదికగా తలపడనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న అదే దుబాయ్ అంతర్జాతీయ మైదానంలో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్తో తాడోపేడో తెల్చుకోనుంది. పెహల్గమ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్తో మ్యాచ్ను బహిష్కరించాలని కొంతమంది అంటుంటే.. మరి కొంతమంది దాయాదిని చిత్తు ప్రతీకారం తీర్చుకోవాలని అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనప్పటికి క్రికెట్ ప్రపంచంలో పాకిస్తాన్-భారత్ మ్యాచ్ ఉన్న క్రేజే వేరు. దాయాదుల పోరు రోజును అభిమానులు టీవీలకు అతుక్కుపోవాల్సిందే. ఈ నేపథ్యంలో




పాకిస్తాన్ జట్టుపై మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. టీమిండియాతో పోలిస్తే తమ జట్టు చాలా బలహీనంగా ఉందని, ఇటీవలే పాక్ ప్రదర్శనలపై అతడు ఆందోళన వ్యక్తం చేశాడు. పాకిస్తాన్ ప్రస్తుతం విండీస్ పర్యటనలో ఉంది. ఆతిథ్య జట్టుతో టీ20 సిరీస్ను పాక్ 2-1 తేడాతో సొంతం చేసుకుంది. కానీ అంతకుముందు బంగ్లాదేశ్తో సిరీస్ను మాత్రం 1-2 తేడాతో మెన్ ఇన్ గ్రీన్ కోల్పోయింది."ఆసియాకప్లో బలమైన భారత జట్టుతో తలపడడం పాకిస్తాన్కు అంత సులువు కాదు. మా జట్టు ప్రస్తుతం నిలకడగా రాణించలేకపోతుంది. ఎప్పుడు లేని విధంగా బంగ్లాదేశ్తో టీ20 సిరీస్ను కోల్పోయింది. పాక్ జట్టు ప్రదర్శన ఎలా ఉందో ఈ సిరీస్ ఫలితం బట్టి అర్థం చేసుకోవచ్చు.ఆ తర్వాత వెస్టిండీస్లో కూడా ఓ మ్యాచ్ ఓడిపోయారు. సల్మాన్ అలీ అఘా కెప్టెన్గా సరైనోడే. కానీ మూడు ఫార్మాట్లలో జట్టును నడిపించడం అంత ఈజీ కాదు. మా దగ్గర అద్భుతమైన ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉన్నారు. కానీ వారిని సరిగ్గా ఉపయోగించుకోవడంలో పాక్ క్రికెట్ బోర్డు విఫలమవుతోంది" అని ఓ ఛానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లతీఫ్ పేర్కొన్నాడు.

# తండ్రి కలను నెరవేర్చిన సిరాజ్: ఓవల్ విజయంలో హైదరాబాదీ సంచలనం

క్రికెట్ వర్గాల్లో ప్రస్తుతం మార్మోగిపోతున్న పేరు మహ్మద్ సిరాజ్ ఇంగ్లండ్తో ఓవల్ టెస్టులో ఈ హైదరాబాదీ అద్భుతమే చేశాడు. ఓటమి కోరల్లో చిక్కుకున్న టీమిండియాను తన అద్భుతమైన డెలివరీతో విజయతీరాలకు చేర్చాడు.

**బాగా ఆడిఇండియాను గెలిపించాలి**

ఇంగ్లండ్తో ఓవరాల్గా ఐదు టెస్టుల్లో 185 ఓవర్లు బౌల్ చేసి.. ఏకంగా 23 వికెట్లు కూల్చాడు. ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీ (%ూఅసవతింశీఅ-ఎవఅఎబశ్రీఖితీ ఎతీశీజూష్ట్రఎ%)ని భారత్ 2-2తో సమం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, ఈ సిరీస్ కోసం ఇంగ్లండ్కు బయల్దేరే ముందు సిరాజ్ తన తల్లితో అన్న మాటలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఈ విషయం గురించి సిరాజ్ తల్లి షబానా బేగం టైమ్స్ ఆఫ్ ఇండియాతో మాట్లాడుతూ.. "అమ్మా.. నాకోసం ప్రార్థన చేస్తూ ఉండు. నేను బాగా ఆడి ఇండియాను గెలిపించాలని ప్రార్థించు" అని కుమారుడు తనతో చెప్పాడన్నారు.

**నాన్నంటే వాడికి ప్రాణం**

అదే విధంగా.. తండ్రి అంటే సిరాజ్కు ప్రాణమని.. "సిరాజ్కు వాళ్ల నాన్న అంటే చాలా ఇష్టం. ఆయనను ఎంతగానో ప్రేమిస్తాడు. తండ్రి కోసం ఏం చేసేందుకైనా సిరాజ్ వెనకాడేవాడు కాదు. సిరాజ్ కోసం నేను ఎల్లప్పుడూ ప్రార్థిస్తూ ఉంటాను. నా కుమారుడు చేసే ప్రతి పనిలో విజయవంతం అయ్యేలా ఆ అల్లా దీవించాలి" అని షబానా మాతృప్రేమను చాటుకున్నారు.కాగా సిరాజ్ క్రికెటర్గా ఎదగడంలో అతడి కుటుంబం పాత్ర కీలకం. తండ్రి మహ్మద్ గౌస్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తూనే.. కుమారుడి కల నెరవేరేలా ప్రోత్సహించారు. సిరాజ్ అంటే ఆయనకూ ప్రాణమే. ఆయన కోరుకున్నట్లే కొడుకు టీమిండియాకు ఆడే స్థాయికి చేరుకున్నాడు.కుమారుడి ఎదుగుదల చూడకుండానే

ముఖ్యంగా తనకు ఇష్టమైన టెస్టు ఫార్మాట్లో ఆడేందుకు సిద్ధమైన తరుణంలోనే.. దురదృష్టవశాత్తూ గౌస్ కన్నుమూశారు. 2021లో సిరాజ్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉండగా గౌస్ మరణించారు. అయితే, దేశం కోసం ఆడటమే ముఖ్యమని ఆయన నేర్పిన విలువలకు తగ్గట్లుగా అక్కడే ఉండిపోయిన సిరాజ్ తండ్రిని కడసారి చూసుకోలేకపోయాడు.




**తండ్రిసమాధి దర్శించుకున్న తర్వాతే**

అయితే, ఆయన కోరుకున్నట్లుగానే టీమిండియా టాప్ పేసర్గా ఎదిగి ఇలా ప్రశంసలు అందుకుంటున్నాడు. కాగా తాను సిరీస్ ఆడేందుకు సన్నద్ధమయ్యే ముందు ముందుగా సిరాజ్ తన తండ్రి సమాధిని దర్శించుకుని అక్కడ ప్రార్థన చేస్తాడు. తాజాగా ఇంగ్లండ్కు వెళ్లే ముందు కూడా సిరాజ్ ఈ ఆనవాయితీని పాటించాడు. అత్యుత్తమ ప్రదర్శనతో భారత్కు చిరస్మరణీయ విజయం అందించాడు.

# ప్రపంచ చాంపియన్షిప్కు రెడీ అయిన అమన్, అంతిమ్ ఆధ్వర్యంలో భారత రెజ్లింగ్ జట్లు ఎంపిక




లక్నో: గత ఏడాది పారిస్ ఒలింపిక్స్లో కాంస్య పతకం సాధించిన భారత స్టార్ రెజ్లర్ అమన్ సెహ్రావత్... ప్రపంచ చాంపియన్షిప్లో తొలి పతకంపై గురి పెట్టాడు. సెప్టెంబర్ 13 నుంచి 21వ తేదీ వరకు క్రొయేషియా రాజధాని జాగ్రెబ్లో ప్రపంచ సీనియర్ రెజ్లింగ్ చాంపియన్షిప్ జరగనుంది. ఈ మెగా ఈవెంట్లో పాల్గొనే భారత పురుషుల, మహిళల ఫ్రీస్టయిల్ జట్లను సోమవారం ప్రకటించారు. రెండు రోజులపాటు నిర్వహించిన సెలెక్షన్ ట్రయల్స్ ఆధారంగా జట్లను ఎంపిక చేశారు. 22 ఏళ్ల అమన్ జూన్లో మంగోలియాలో జరిగిన ర్యాంకింగ్ సిరీస్ టోర్నీలో కాంస్య పతకం గెలిచాడు. రెండు నెలల తర్వాత మళ్లీ మ్యాట్పైకి అడుగు పెట్టిన అమన్ చురుకైన కదలికలతో ఆకట్టుకున్నాడు. ట్రయల్స్లో తన ప్రత్యర్థులు సుమీత్, రాహుల్లపై అమన్ 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో (ప్రత్యర్థిపై 10 పాయింట్ల ఆధిక్యం సంపాదించడం) అలవోకగా గెలిచాడు. 'నా అత్యుత్తమ స్థాయికి చేరుకున్నానని భావిస్తున్నాను. పూర్తి ఫిట్నెస్తో ఉన్నా. ప్రపంచ చాంపియన్షిప్ పోటీలకు సిద్ధంగా ఉన్నా. ఏడాది తర్వాత బరిలోకి దిగిన మంగోలియా టోర్నీలో నేను కొన్ని పొరపాట్లు చేశాను. ఓవరాల్గా నా ప్రదర్శనపట్ల సంతృప్తిగా ఉన్నా' అని అమన్ వ్యాఖ్యానించాడు. 2022 ఆసియా క్రీడల్లో కాంస్యం, 2023 ఆసియా చాంపియన్షిప్లో స్వర్ణం నెగ్గిన అమన్ ప్రపంచ చాంపియన్షిప్లో మాత్రం ఇంకా పతకాల బోణీ కొట్టలేదు. మరోవైపు మహిళల విభాగంలో స్టార్ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ ఈసారి ప్రపంచ చాంపియన్షిప్లో స్వర్ణమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. 2023 ప్రపంచ చాంపియన్షిప్లో కాంస్యం గెలిచిన అంతిమ్ జాతీయ ట్రయల్స్లో తన ప్రత్యర్థులకు ఒక్క పాయింట్ కూడా ఇవ్వకుండా విజేతగా నిలిచింది. గత ఏడాది పారిస్ ఒలింపిక్స్లో తొలి రౌండ్లోనే నిష్క్రమించిన 20 ఏళ్ల అంతిమ్ ఇప్పటికే ఆసియా క్రీడల్లో, ఆసియా చాంపియన్షిప్లో, గ్రాండ్ప్రి సిరీస్ టోర్నీల్లో, అండర్%-%20, అండర్%-%17 ప్రపంచ చాంపియన్షిప్లలో పతకాలు సాధించింది.

భారత పురుషుల ఫ్రీస్టయిల్ జట్టు: అమన్ సెహ్రావత్ (57 కేజీలు), ఉదిత్ (61 కేజీలు), సుజీత్ కల్కాల్ (65 కేజీలు), రోహిత్ (70 కేజీలు), జైదీప్ (74 కేజీలు), అమిత్ (79 కేజీలు), ముకుల్ దహియా (86 కేజీలు), దీపక్ పూనియా (92 కేజీలు), విక్కీ (97 కేజీలు), రజత్ (125 కేజీలు). భారత మహిళల ఫ్రీస్టయిల్ జట్టు: అంకుశ్ (50 కేజీలు), అంతిమ్ (53 కేజీలు), నిశు (55 కేజీలు), తపస్య (57 కేజీలు), నేహా (59 కేజీలు), మనీషా (62 కేజీలు), వైష్ణవి (65 కేజీలు), సృష్టి (68 కేజీలు), జ్యోతి (72 కేజీలు), ప్రియా మలిక్ (76 కేజీలు).

# డోపింగ్ నిషేధం తర్వాత పోగ్బా తిరిగొచ్చిన ప్రయాణం: మొనాకోలో కొత్త అవకాశం

ఫిబ్రవరి 2024లో పాల్ పోగ్బాకు నాలుగు సంవత్సరాల డోపింగ్ నిషేధం విధించబడినప్పుడు, ఆ ఫ్రెంచ్ వ్యక్తిని మనం మళ్ళీ ఎప్పుడు చూస్తామో అది 'ఇఫ్' అనే ప్రశ్నగానే ఉంది.అక్టోబర్లో అప్పీల్లో దానిని 18 నెలలకు తగ్గించినప్పుడు, 'ఇఫ్' అనే ప్రశ్న సమీకరణం నుండి తీసివేయబడింది. 'ఎప్పుడు' అనే దానికి పాక్షికంగా సమాధానం లేదు, కానీ అది అందరి పెదవులపై 'ఎక్కడ' అనేదే ఉండేది.జూన్ చివరిలో భావోద్వేగానికి గురైన పోగ్బా లా టర్బీ అనే వింతైన గ్రామంలో రెండేళ్ల ఒప్పందంపై కాగితంపైకి వచ్చినప్పుడు, మాకు సమాధానం ఉంది.సెప్టెంబర్ 2023 నుండి ఆడకపోవడంతో, 32 ఏళ్ల వ్యక్తికి ప్రొఫెషనల్ గేమ్లోకి తిరిగి వెళ్లే మార్గాన్ని అందించినది %ూూ% మొనాకో, అయినప్పటికీ వారు ఆసక్తిగల ఏకైక పార్టీ నుండి దూరంగా ఉన్నారు - మార్చిలో అతని నిషేధం ముగిసిన తర్వాత క్లబ్లు తమ సమయాన్ని వెచ్చించినప్పటికీ.యునైటెడ్ స్టేట్స్, సౌదీ అరేబియా మరియు జపాన్తో పాటు అతని స్వస్థలమైన ఫ్రాన్స్లోని జట్లతో కూడా సంబంధాలు ఉన్నాయి."మేము పోగ్బాతో సంతకం గురించి ఆలోచించాము, మేము దానిని చేయాలనుకున్నాము" అని మార్సెయిల్ క్రీడా డైరెక్టర్ మెధి బెనాటియా ఫిబ్రవరిలో అన్నారు. "సమస్య ఏమిటంటే, ఇంకా ఫిట్గా లేని పోగ్బాను తీసుకురావాలనుకుంటే, బ్యాలెన్స్ను మార్చడం అర్థమేనా బెనాటియా తన జట్టు ఒక విధానాన్ని తీసుకోవడాన్ని తోసిపుచ్చలేదు కానీ చివరికి, ఆటగాడి ఫిట్నెస్పై గణనీయమైన సందేహాలు ఉన్నందున, వారు అంగీకరించలేదు.మొనాకో అలా చేసింది. జువెంటస్ ఒప్పందం ముగిసిన తర్వాత, పోగ్బా ఎటువంటి రుసుము లేకుండా అందుబాటులో ఉండటం ప్రిన్సిపాలిటీ క్లబ్ నిర్ణయానికి అసంబద్ధం కాదు - మొనాకో చీఫ్ ఎగ్జిక్యూటివ్ థియాగో స్కురో ఎత్తి చూపినట్లుగా, "ఫ్రీ ఏజెంట్లకు కూడా జీతాలు ఉన్నాయి".ఫ్రెంచ్ ఆటను పట్టిపీడిస్తున్న ఆర్థిక సంక్షోభం మధ్య, మొనాకో, అందరిలాగే, మార్కెట్ అవకాశాలపై శ్రద్ధ వహిస్తుంది, అందులో పోగ్బా ఖచ్చితంగా అత్యంత ఆకర్షణీయమైనది. పోగ్బా సంతకం మొనాకోలో మారుతున్న వ్యూహానికి ప్రతీక, జట్టు వయస్సు ప్రొఫైల్ను లక్ష్యంగా చేసుకుంది.వారు తమ అకాడమీ ఉత్పత్తుల కోసం మొదటి జట్టులోకి ప్రవేశించడానికి ప్రాధాన్యత ఇస్తారు, మాగ్నెస్ అక్లియోచే, ఎలిస్సే బెన్ సెఘిర్ మరియు సౌన్గౌటౌ మగస్సా ఇటీవల అడుగు పెడుతున్నారు.వారు యువకులను కూడా నియమిస్తారు. జార్జ్ ఇలెనిఖేనా, క్రిస్టియన్ మావిస్సా మరియు లామిన్ కమారా గత సీజన్లో మొనాకో యొక్క అత్యంత ఖరీదైన వేసవి నియామకాలు - ఎవరూ 20 ఏళ్లు పైబడినవారు కాదు.అదే వేసవిలో, అత్యంత అనుభవజ్ఞులైన ఇద్దరు ఆటగాళ్ళు, విస్సామ్ బెన్ యెడ్డర్ మరియు గిల్లెర్మో మారిపాన్ వెళ్ళిపోయారు.జనవరి నాటికి, స్కురో సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరాన్ని గ్రహించాడు.నా అవగాహన ఏమిటంటే, వేసవిలో, మనకు ఉన్న లక్ష్యాలతో, మేము చాలా చిన్నవాళ్ళం అవుతున్నాము" అని బ్రెజిలియన్ అన్నాడు.మేము చూస్తున్న తదుపరి దశ ప్రదర్శనకారులను జట్టులోకి తీసుకోవడం. అదే సవాలు.జనవరిలో అజాక్స్ నుండి ఇంగ్లాండ్ మిడ్ఫీల్డర్ జోర్డాన్ హెండర్సన్ను తీసుకోవడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మోటాసెం అల్-ముస్రాటి బదులుగా రుణంపై వచ్చాడు, కానీ మొనాకో లిబియన్ను కొనుగోలు చేసే ఎంపికను ప్రారంభించలేదు.పోగ్బా కోసం మొనాకో అన్వేషణ ఇటీవల జరిగింది, 'లా పియోచే' మే మధ్యలో క్లబ్ యొక్క ఇన్స్టాలేషన్లను సందర్శించి, మేనేజర్ ఆది హట్టర్ మరియు అధ్యక్షుడు డిమిత్రి రైబోలోవ్లెవ్తో సమావేశమైంది.మాజీ ఇంగ్లాండ్ డిఫెండర్ ఎరిక్ డైర్, మరొక అనుభవజ్ఞుడైన




అధిపతి కూడా ఈ వేసవిలో బేయర్న్ మ్యూనిచ్ నుండి ఉచితంగా వచ్చారు."మేము మా %ళి%యువ-కేంద్రీకృత వ్యూహాన్ని ఉంచుకోవాలనుకుంటున్నాము, దానిని కొంచెం సమతుల్యం చేసుకోవాలనుకుంటున్నాము కానీ దాని నుండి దూరంగా ఉండకూడదు" అందులో పోగ్బా ఖచ్చితంగా అత్యంత ఆకర్షణీయమైనది. పోగ్బా సంతకం మొనాకోలో మారుతున్న వ్యూహానికి ప్రతీక, జట్టు వయస్సు ప్రొఫైల్ను లక్ష్యంగా చేసుకుంది.వారు తమ అకాడమీ ఉత్పత్తుల కోసం మొదటి జట్టులోకి ప్రవేశించడానికి ప్రాధాన్యత ఇస్తారు, మాగ్నెస్ అక్లియోచే, ఎలిస్సే బెన్ సెఘిర్ మరియు సౌన్గౌటౌ మగస్సా ఇటీవల అడుగు పెడుతున్నారు.వారు యువకులను కూడా నియమిస్తారు. జార్జ్ ఇలెనిఖేనా, క్రిస్టియన్ మావిస్సా మరియు లామిన్ కమారా గత సీజన్లో మొనాకో యొక్క అత్యంత ఖరీదైన వేసవి నియామకాలు - ఎవరూ 20 ఏళ్లు పైబడినవారు కాదు.అదే వేసవిలో, అత్యంత అనుభవజ్ఞులైన ఇద్దరు ఆటగాళ్ళు, విస్సామ్ బెన్ యెడ్డర్ మరియు గిల్లెర్మో మారిపాన్ వెళ్ళిపోయారు.జనవరి నాటికి, స్కురో సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరాన్ని గ్రహించాడు.నా అవగాహన ఏమిటంటే, వేసవిలో, మనకు ఉన్న లక్ష్యాలతో, మేము చాలా చిన్నవాళ్ళం అవుతున్నాము" అని బ్రెజిలియన్ అన్నాడు.మేము చూస్తున్న తదుపరి దశ ప్రదర్శనకారులను జట్టులోకి తీసుకోవడం. అదే సవాలు.జనవరిలో అజాక్స్ నుండి ఇంగ్లాండ్ మిడ్ఫీల్డర్ జోర్డాన్ హెండర్సన్ను తీసుకోవడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మోటాసెం అల్-ముస్రాటి బదులుగా రుణంపై వచ్చాడు, కానీ మొనాకో లిబియన్ను కొనుగోలు చేసే ఎంపికను ప్రారంభించలేదు.పోగ్బా కోసం మొనాకో అన్వేషణ ఇటీవల జరిగింది, 'లా పియోచే' మే మధ్యలో క్లబ్ యొక్క ఇన్స్టాలేషన్లను సందర్శించి, మేనేజర్ ఆది హట్టర్ మరియు అధ్యక్షుడు డిమిత్రి రైబోలోవ్లెవ్తో సమావేశమైంది.మాజీ ఇంగ్లాండ్ డిఫెండర్ ఎరిక్ డైర్, మరొక అనుభవజ్ఞుడైన అధిపతి కూడా ఈ వేసవిలో బేయర్న్ మ్యూనిచ్ నుండి ఉచితంగా వచ్చారు."మేము మా యువ-కేంద్రీకృవ్యూహాన్ని ఉంచుకోవాలనుకుంటున్నాము, దానిని కొంచెం సమతుల్యం చేసుకోవాలనుకుంటున్నాము కానీ దాని నుండి దూరంగా ఉండకూడదు" అని స్కురో జోడించారు. మొనాకో పోగ్బాను తన విస్తారమైన అనుభవం మరియు సహజ నాయకత్వ లక్షణాల ద్వారా సమూహం పరిణతి చెందడానికి సహాయపడే ఆటగాడిగా చూస్తున్నాడు, ఇది ఇప్పటికే సజావుగా ఏకీకరణ ప్రక్రియలో స్పష్టంగా కనిపించింది.ఇంగ్లాండ్లో లెస్ మోనెగాస్క్యూస్ ప్రీ-సీజన్ శిక్షణా శిబిరంలో అతను జట్టులోని పెద్దలు మరియు చిన్నవారితో బలమైన సంబంధాన్ని ఏర్పరచుకున్నాడు.పోగ్బా యొక్క సానుకూల ప్రభావం డ్రెస్సింగ్ రూమ్లో కనిపించినప్పటికీ, కాలక్రమేణా మైదానంలో కూడా అది అనుభూతి చెందుతుందని ఆశిస్తున్నారు - ఫ్రెంచ్ ఆటగాడిపై అతిగా ఆధారపడకపోవచ్చు.బార్ పారిస్ సెయింట్-జర్మైన్, పోగ్బా రాకముందు, మొనాకో ఇప్పటికే లిగ్యు 1లో అత్యుత్తమ మిడ్ఫీల్డ్ను కలిగి ఉందని వాదించవచ్చు.అందువల్ల అతను వైల్డ్కార్డ్, బోనస్ లాంటివాడు, కానీ క్లబ్ అవసరం కారణంగా వెనక్కి తగ్గాల్సిన ఆటగాడు కాదు.పోగ్బా పనిచేయడానికి చాలా దూరంగా ఉన్నందున అది సరిపోతుంది. జూన్ ప్రారంభంలో, సీజన్ ప్రారంభ రోజున తన నిర్మాణాత్మక క్లబ్ లె హావ్రేతో ఆడాలనే "ఆశయం"ని మిడ్ఫీల్డర్ వెల్లడించాడు.కానీ స్కురో త్వరగా అంచనాలను తగ్గించుకున్నాడు."అతను లే హావ్రేతో జరిగే మ్యాచ్లో మైదానంలో ఉండడని నేను హామీ ఇవ్వగలను. మేము వాస్తవికంగా ఉండటానికి ఇక్కడ ఉన్నాము. మేము మూడు నెలల ప్రక్రియను ఆశిస్తున్నాము" అని అతను చెప్పాడు.అక్టోబర్ ప్రారంభంలో రెండు సంవత్సరాలకు పైగా తర్వాత పోగ్బా తన మొదటి ప్రొఫెషనల్ మ్యాచ్ ఆడటానికి ఇది మార్గం.

# ఆస్ట్రేలియా పర్యటనకు భారత్ హాకీ జట్టు ఎంపిక




న్యూఢిల్లీ: ఆసియా కప్ టోర్నమెంట్కు సన్నాహాల్లో భాగంగా భారత పురుషుల హాకీ జట్టు ఈ నెలలో ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఆగస్టు 15 నుంచి 21 వరకు జరిగే ఈ పర్యటనలో టీమిండియా నాలుగు మ్యాచ్లు ఆడుతుంది. ఈ సిరీస్లో పాల్గొనే భారత జట్టును సోమవారం ప్రకటించారు. 24 మంది సభ్యులతో కూడిన భారత జట్టుకు హర్మన్ప్రీత్ సింగ్ సారథ్యం వహిస్తాడు. కర్ణాటకకు చెందిన డిఫెండర్ సీబీ పూవణ్ణ తొలిసారి జాతీయ సీనియర్ జట్టులోకి ఎంపికయ్యాడు. ప్రస్తుతం బెంగళూరులోని భారత స్పోర్ట్స్ అథారిటీ (సాయ్) కేంద్రంలో భారత జట్టుకు శిక్షణ శిబిరం జరుగుతోంది. ఈ పర్యటన కోసం భారత జట్టు శుక్రవారం బెంగళూరు నుంచి ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది.

**భారత పురుషుల హాకీ జట్టు:** కృషన్ పాఠక్, సూరజ్ (గోల్కీపర్లు), సుమిత్, జర్మన్ప్రీత్ సింగ్, హర్మన్ప్రీత్ సింగ్ (కెప్టెన్), సంజయ్, అమిత్ రోహిదాస్, నీలం సంజీప్, జుగ్రాజ్ సింగ్, పూవణ్ణ (డిఫెండర్లు), రాజిందర్ సింగ్, రాజ్కుమార్ పాల్, హార్దిక్ సింగ్, మన్ప్రీత్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్, రబిచంద్ర సింగ్, విష్ణుకాంత్ సింగ్ (మిడ్ఫీల్డర్లు), మన్దీప్ సింగ్, శిలానంద్ లాక్రా, అభిషేక్, సుఖ్జీత్ సింగ్, దిల్ప్రీత్ సింగ్, సెల్వం కార్తీ, ఆదిత్య లలాగే (ఫార్వర్డ్స్).

# డీపీఎల్లో ఉదవ్ మోహన్ సంచలనం

## అరంగేట్రంలోనే ఐదు వికెట్లు



ఢిల్లీ ప్రీమియర్ లీగ్ నుంచి మరో యువ సంచలనం క్రికెట్ ప్రపంచానికి పరిచయమయ్యాడు. 18 ఏళ్ల యువ ఫాస్ట్ బౌలర్ ఉదవ్ మోహన్ తన డీపీఎల్ అరంగేట్రంలోనే సత్తాచాటాడు. ఈ మెగా టోర్నీలో పురానీ దిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న మోహన్.. మంగళవారం అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఔటర్ ఢిల్లీతో జరిగిన మ్యాచ్లో ఐదు వికెట్లతో చెలరేగాడు. మోహన్ తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 26 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. మోహిత్ పన్వర్, ధ్రువ్ సింగ్, సిద్ధాంత్ శర్మ , హర్ష్ త్యాగి, శివమ్ శర్మ వంటి కీలక వికెట్లను మోహన్ సాధించాడు.ఉదవ్ ఇటీవలే భారత అండర్-19 జట్టుకు కూడా ఎంపికయ్యాడు. వచ్చే నెలలో ఆస్ట్రేలియా అండర్-19తో జరగనున్న మల్టీ ఫార్మాట్ సిరీస్లలో వైభవ్ సూర్యవంశీ, అయూష్ మాత్రేతో కలిసి మోహన్ ఆడనున్నాడు. మోహన్ ఇంకా ఫస్ట్ క్రికెట్లో అరంగేట్రం చేయలేదు. ఈ ఏడాది జూన్లో జరిగిన ఢిల్లీ ప్రీమియర్ లీగ్ వేలంలో అతడిని పురానీ దిల్లీ రూ. 6.60 లక్షల భారీ ధరకు కొనుగోలు చేసింది. తన ధరకు తగ్గ న్యాయం తొలి మ్యాచ్లోనే మోహన్ చేశాడు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. పురానీ దిల్లీపై 82 పరుగుల తేడాతో ఔటర్ ఢిల్లీ వారియర్స్ విజయం సాధించింది. 149 పరుగుల లక్ష్య ఛేధనలో పురానీ దిల్లీ 66 పరుగులకే కుప్పకూలింది. ఔటరీ ఢిల్లీ బౌలర్లలో సుయాష్ శర్మ నాలుగు వికెట్లు పడగొట్టగా.. శౌర్య మాలిక్ మూడు వికెట్లు పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఢిల్లీ వారియర్స్ 148 పరుగులకు ఆలౌటైంది. పురానీ ఢిల్లీ బౌలర్లలో మోహన్తో పాటు ప్రషార్, దాదర్ తలా రెండు వికెట్లు సాధించారు.

# అండర్సన్-తెందూల్కర్ ట్రోఫీ: గౌరవ వేదికపై ఇద్దరూ గల్లంతు!




ఇంటర్నెట్ డెస్క్: సాధారణంగా క్రికెటర్ల పేరుతో ట్రోఫీని అందజేస్తే.. వారిని పిలిచి గౌరవించడం ఆనవాయితీ. కానీ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ఆ సంప్రదాయాన్ని మరిచిపోయినట్లు అనిపిస్తోంది. ఇంగ్లాండ్ - భారత్ జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్ సమమైంది. తొలి టెస్టు, మూడో టెస్టును ఇంగ్లాండ్ గెలవగా.. రెండో టెస్టుతోపాటు చివరి మ్యాచ్లో భారత్ విజయం సాధించింది. మాంచెస్టర్ టెస్టు డ్రాగా ముగిసింది. దీంతో ఓవల్ వేదికగా ట్రోఫీని ఇరుజట్ల సారథులకు అందించారు. అయితే, ఇక్కడే అభిమానులకు ఓ డౌట్ వచ్చింది. ట్రోఫీకి అండర్సన్ - తెందూల్కర్ అని పేరు పెట్టారు. కానీ, ఆ ఇద్దరు దిగ్గజాలు లేకుండానే ప్రజంటేషన్ కార్యక్రమం ఎందుకు నిర్వహించారు?. దీనిపై సోషల్ మీడియా వేదికగా కొత్త చర్చ మొదలైంది. ఎందుకు వారిద్దరూ హాజరుకాలేదనే ప్రశ్నలు తలెత్తాయి. తొలుత ఈ టెస్టు సిరీస్ పటౌడీ ట్రోఫీగా ఉండేది. కానీ, ఈసారి అండర్సన్ - తెందూల్కర్ ట్రోఫీగా నామకరణం చేశారు. పేరు మార్పు సమయంలో పెద్ద వివాదమే రేగింది. అప్పుడు చాలా విమర్శలూ వచ్చాయి. స్వయంగా సచిన్ తెందూల్కర్ కూడా స్పందించాడు. ట్రోఫీ ఆవిష్కరణ సమయంలో మాజీ క్రికెటర్లు మాత్రమే హాజరయ్యారు. పటౌడీ ఫ్యామిలీ రాలేదు. అయితే, పటౌడీ పేరిట విన్నర్స్కు మెడల్ అందిస్తామని ఈసీబీ ఆ సమయంలోనే తెలిపింది. ఇప్పుడు ట్రోఫీ ప్రజంటేషన్ సమయంలో పటౌడీ కుటుంబసభ్యులతోపాటు అండర్సన్, సచిన్ కూడా లేకపోవడం గమనార్హం. వారిని గౌరవించడంలో ఈసీబీ విఫలమైందనే విమర్శలు వచ్చాయి. అయితే ఇప్పటివరకు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు మాత్రం దీనిపై స్పందించలేదు. ట్రోఫీకి మళ్లీ పేరు ఏమైనా మారుస్తారా? అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# ఓవల్ ఎపిసోడ్పై గిల్ క్లారిటీ జురెల్పై అసహనం



ఓవల్ టెస్టులో ఓవైపు క్రిస్ వోక్స్ చేతికి కట్టుతో వచ్చాడు. అతడిని అడ్డుపెట్టుకుని మరోవైపు గస్ అట్కిన్సన్ దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాడు. పక్కాగా ప్లాన్ చేసి బంతి వేస్తే రనౌట్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఈ క్రమంలో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్పై సిరాజ్ కాస్త అసహనం వ్యక్తం చేశాడు. అయితే, మళ్లీ అట్కిన్సన్ను సిరాజే క్లీన్ బౌల్డ్ చేసి జట్టును గెలిపించాడు. ఈ మొత్తం ఎపిసోడ్పై ప్రెస్ కాన్ఫరెన్స్లో గిల్ వివరించాడు. వైడ్ యార్కర్గా వేయాలని ముందే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. వోక్స్కు స్ట్రైక్ ఇవ్వకుండా అట్కిన్సన్ ఆడతాడని తెలుసు. చివరి బంతికి సింగిల్ రాకుండా ఉంటే.. వోక్స్ స్ట్రైక్కు వస్తాడు. చివరి బంతికి సిక్స్ కొట్టేందుకు ప్రయత్నించడని తెలుసు. అలా జరిగితే వికెట్ లేదా రనౌట్ అయ్యే అవకాశం ఉంటుంది. అందుకే, అలా ప్లాన్ చేశాం. వికెట్ కీపర్ ధ్రువ్తో గ్లౌవ్స్ తీసేయించి రెడీగా ఉంచమని సిరాజ్ అప్పటికే నాతో చెప్పాడు. అయితే, నేను ధ్రువ్ వద్దకు వెళ్లి చెప్పే సమయానికి సిరాజ్ బంతిని వేయడం ప్రారంభించాడు. దీంతో రనౌట్ చేసే అవకాశం చేజారింది. అప్పుడు నాతో ధ్రువ్కి ఎందుకు చెప్పలేదని అడిగాడు. అక్కడ జరిగిందదే. నేను ముందే చెప్పినట్లు సిరాజ్పై నమ్మకం ఉంది. అతడిని నమ్మాం. ఈ మ్యాచ్లో అతడి కృషి అద్భుతం. క్యాచ్ చేజార్చినంత మాత్రాన అతడిపై గౌరవం ఏమీ పోదు. ఈ మ్యాచ్లో మేం ఓడినా సరే ఆ గౌరవం అలాగే ఉంటుంది" అని గిల్ వెల్లడించాడు.

సూర్య
విజయవాడ
బుధవారం
6 ఆగస్ట్ 2025
10
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# ‘సట్టముం నీతియుం’ సిరీస్‌కు విజయాన్ని అందించిన ప్రేక్షకులకు థాంక్స్..


భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ అయిన జీ5 2025లో మరో సూపర్‌హిట్ ప్రీమియర్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. సంక్రాంతికి వస్తున్నం, రాబిన్‌హుడ్, భైరవం వంటి వరుస తెలుగు సూపర్‌హిట్‌లను అందించిన తర్వాత జీ5 తెలుగు ఇప్పుడు మరో అద్భుతమైన సిరీస్‌ను అందించింది. శరవణన్ ప్రధాన పాత్రలో నటించిన ‘సట్టముం నీతియుం’ సిరీస్‌ను జీ5 తెలుగు ప్రేక్షకులకు అందించింది. 18 క్రియేటర్స్ బ్యానర్ మీద ఈ సిరీస్‌ను శశికళ ప్రభాకరణ్ నిర్మించారు. షో రన్నర్‌గా సూర్య ప్రతాప్. ఎస్ వ్యవహరించారు. బాలాజీ సెల్వరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్ తెలుగులో రీసెంట్‌గా స్ట్రీమింగ్ అయి మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో ‘సట్టముమ్ నీతియుమ్’ సక్సెస్ మీట్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. శశికళ మాట్లాడుతూ .. ‘నిర్మాతగా ఇలా స్టేజ్ మీద మాట్లాడుతుండటం కొత్తగా ఉంది. యాంకర్‌గా ఎన్నో సార్లు మైక్ పట్టుకున్నా కూడా ఈ రోజు ఇలా కొత్తగా అనిపిస్తోంది. ఇదంతా కూడా నా భర్త ప్రభాకరణ్ వల్లే సాధ్యమైంది. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ సిరీస్‌ను ఇంత గ్రాండ్ సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్. తెలుగులోనూ ఈ సిరీస్ అద్భుతంగా దూసుకుపోతోంది. ఈ సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. బాలాజీ గారు ఈ సిరీస్‌ను కేవలం 13 రోజుల్లోనే పూర్తి చేశారు. ఆయన వల్లే ఈ సిరీస్ ఇంత అద్భుతంగా వచ్చింది. ఆర్ట్ డైరెక్టర్ భావన మాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. శరవణన్ సర్ ఈ సిరీస్‌కు బ్యాక్ బోన్‌లా



నిల్చున్నారు. నమ్రత ప్రస్తుతం చాలా బిజీగా మారిపోయారు. ఈ సిరీస్‌లో అందరూ అద్భుతంగా నటించారు. నా భర్త ప్రభాకరణ్‌కు సిరీస్‌లు, సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉంటుంది. ఆయనకు ఈ ప్రాజెక్ట్ చాలా ప్రత్యేకం. ఈ సిరీస్ కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. ఇంత పెద్ద సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్’ అని అన్నారు. బాలాజీ సెల్వరాజ్ మాట్లాడుతూ .. ‘నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన నా నిర్మాతలు, టీంకు థాంక్స్. నా ఫస్ట్ హీరో శరవణన్ సర్. ఈ సిరీస్‌లో పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరూ ఈ సిరీస్‌ను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. అన్ని భాషల్లో మంచి రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా ఉంది’ అని అన్నారు.

# ‘సు ఫ్రమ్ సో’ ఎంటర్‌టైనింగ్ రైడ్ ట్రైలర్

లేటెస్ట్ కన్నడ బ్లాక్ బస్టర్ ‘సు ఫ్రం సో’ ఇప్పుడు తెలుగు ప్రేక్షకులని అలరించడానికి రెడీ అయ్యింది. మంచి కంటెంట్ కి మద్దతుగా నిలిచే మైత్రీ మూవీ మేకర్స్ ఈ రూరల్ కామెడీ హారర్ సినిమాని ఆగస్ట్ 8న రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. జెపీ తుమినాడ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలుగు ట్రైలర్ రిలీజ్ అయ్యింది. గ్రామీణ జానపద కథలు, మూఢనమ్మకాలు, హిలేరియస్ కామెడీ ఇవన్నీ మిక్స్ అయ్యి వినోదాత్మక ప్రయాణమే సు ఫ్రం సో. కథ ఓ పల్లెటూర్లో




జరుగుతున్న విచిత్ర సంఘటనల చుట్టూ తిరుగుతుంది. ఆ గ్రామానికి ‘సోమేశ్వర’ నుంచి వచ్చిన సులోచన కారణంగా ఊరు మొత్తం గందరగోళంలో పడుతుంది. ఆ తర్వాత నవ్వుల హంగామా మొదలవుతుంది. ఈ సినిమాలో శనీల్ గౌతమ్ ఎనర్జిటిక్ పాత్రలో అలరించారు. శాంధ్య ఆరకెరె, జెపీ తుమినాడ్, ప్రకాశ్ తుమినాడ్, రాజ్ బి శెట్టి (కో-ప్రొడ్యూసర్) పాత్రలు కూడా ఆకట్టుకున్నాయి. సు ఫ్రం సో రెగ్యులర్ హారర్ కామెడీల్లా కాకుండా గమ్మత్తైన రైటింగ్, అలరించే పాత్రలు, మంచి హాస్యంతో ఆకట్టుకునే సినిమా. ఎస్. చంద్రశేఖరన్ సినిమాటోగ్రఫీ ఆ ఊరి అందాన్ని చూపిస్తే, సుమేధ్ కె, సందీప్ తులసిదాస్ అందించిన సంగీతం సినిమాకి మరింత జోష్ తీసుకొస్తుంది. ఈ ఆగస్ట్ 8న తెలుగు ప్రేక్షకులకు ఈ సినిమా నవ్వులు ప్రయాణం కాబతోంది.

# ‘త్రిబాణధారి బార్బరిక్’ విడుదల చేస్తుండటం ఆనందంగా ఉంది- సత్య రాజ్

స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మిస్తున్న చిత్రం ‘త్రిబాణధారి బార్బరిక్’. ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. పాన్ ఇండియన్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రంలో వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రధాన పాత్రల్ని పోషించారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈ క్రమంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. సత్య రాజ్ మాట్లాడుతూ .. “త్రిబాణధారి బార్బరిక్’ సినిమాలో పని చేసినందుకు ఆనందంగా ఉంది.



మేమంతా కూడా మాదే మెయిన్ పాత్ర అని చెప్పుకోవచ్చు. కానీ ఇందులో కథే మెయిన్ హీరో. డైరెక్టర్ మోహన్, నిర్మాత విజయ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్ వీళ్లే అసలైన బాణాలు. ఈశ్వర్ గారు నాతో డ్యాన్స్ చేయించారు. రమేష్ గారు మా అందరినీ అద్భుతంగా చూపించారు. డబ్బింగ్ చెప్పేటప్పుడు ఇతర సీన్లను కూడా అడిగి చూశాను. కెమెరా యాంగిల్‌తోనే సస్పెన్స్‌ను క్రియేట్ చేశారు. అలా దర్శకుడు, కెమెరామెన్ కలిసి అద్భుతం చేశారు. 70 ఏళ్లు దాటినా కూడా నేను కొత్త కొత్త పాత్రల్ని చేయాలని అనుకుంటున్నాను. రెగ్యులర్ పాత్రల్ని కాకుండా ‘బార్బరిక్’ లాంటి కొత్త పాత్రల్ని మరిన్ని చేయాలని అనుకుంటున్నాను. నా డియర్ ఫ్రెండ్ మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 22న ఈ చిత్రం విడుదల కాబోతోంది. చిరంజీవి గారు కంప్లీట్ యాక్టర్. ఆయన గొప్ప నటుడు, డ్యాన్సర్, అద్భుతమైన వ్యక్తి. మా మూవీ ఆయన పుట్టిన రోజున రిలీజ్ అవుతుండటం ఆనందంగా ఉంది’ అని అన్నారు.



# మాస్ జాతర రెండవ గీతం

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం ‘మాస్ జాతర’. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ‘మాస్ జాతర’ కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించి.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. మొదటి గీతంగా విడుదలైన ‘తు మేరా లవర్’ అందరినీ ఉర్రూతలూగించింది. ఇప్పుడు రెండవ గీతంగా ‘ఓలే ఓలే’ను విడుదల చేసింది చిత్ర బృందం. అందరూ కాలు కదిపేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతముంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. ‘ఓలే ఓలే’ పాటతో ఈ జోడి మరోసారి ఆకట్టుకుంది. ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. రవితేజ తన వింటేజ్ స్టెప్పులతో అలరించారు. శ్రీలీల తన అసాధారణ నృత్య ప్రతిభతో మరోసారి కట్టిపడేశారు. ఇద్దరూ కలిసి ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తెరపై మెరుపులు మెరిపిస్తున్నారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో స్వరపరిచిన ‘ఓలే ఓలే’ మాస్ రాజా అభిమానులకు, మాస్ ప్రేక్షకులకు విందు భోజనంలా ఉంది. థియేటర్లలో ప్రేక్షకుల చేత.. ఈలలు, చప్పట్లతో స్టెప్పులు వేయించేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతం సాగింది. ఇక ప్రతిభావంతులైన రోహిణి సోరట్ తన గాత్రంతో పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు. భాస్కర్ యాదవ్ దాసరి అందించిన సాహిత్యం ఉల్లాసంగా, ఆకర్షణీయంగా ఉంది. పాట యొక్క మూడ్‌కి సరిగ్గా సరిపోయే మాస్ ఫ్లేవర్‌తో ఆయన సాహిత్యం నిండి ఉంది. సంగీతం, సాహిత్యం, గాత్రం అన్నీ చక్కగా కుదిరి.. ‘ఓలే ఓలే’ను అదిరిపోయే మాస్ గీతంగా మలిచాయి. దర్శకుడు భాను బోగవరపు.. రవితేజ అభిమానులతో పాటు, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా ‘మాస్ జాతర’ను మలుస్తున్నారు. పాటల విషయంలోనూ ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మాస్ రాజా వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులతో ఈ చిత్రంతో థియేటర్లలో మాస్ పండుగను తీసుకురాబోతున్నారు.

# ‘పరదా’ నుంచి బ్యూటీఫుల్ జర్నీ సాంగ్

సినిమా బండి ఫేమ్ దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల ‘పరదా’ అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ తో వస్తున్నారు. ‘ది ఫ్యామిలీ మ్యాన్’ సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ ఎగరేయ్ నీ రెక్కలే పాటని రిలీజ్ చేశారు. ఎగరేయ్ నీ రెక్కలే బ్యూటీఫుల్ జర్నీ సాంగ్. స్టార్ కంపోజర్ గోపీ సుందర్ మనసు హత్తుకునేలా అద్భుతంగా కంపోజ్ చేశారు. వనమాలి రాసిన లిరిక్స్ మీనింగ్ ఫుల్‌గా వున్నాయి. రితేష్ జి రావు తన వోకల్స్ తో మెస్మరైజ్ చేశారు. అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత జర్నీ ఎమోషనల్ అండ్ హార్ట్ టచ్చింగ్‌గా వుంది. అద్భుతమైన లోకేషన్స్‌తో చిత్రీకరించిన ఈ సాంగ్ విజువల్ గా చాలా గ్రాండ్ గా వుంది. ఈ



సాంగ్ ఇన్స్టంట్ గా హిట్ అయ్యింది. ఈ చిత్రంలో రాగ్ మయూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకి మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రాఫర్‌గా, ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

# J.S.K - జానకి V v/s స్టేట్ ఆఫ్ కేరళ’

## ఆగస్టు 15 నుంచి స్ట్రీమింగ్



భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ అయిన జీ5 2025లో మరో సూపర్‌హిట్ ప్రీమియర్‌తో ఆడి యెన్స్ ముందుకు రాబోతోంది. సంక్రాంతికి వస్తున్నం, రాబిన్‌హుడ్, భైరవం వంటి వరుస తెలుగు సూపర్‌హిట్‌లను అందించిన తర్వాత జీ5 తెలుగు ఇప్పుడు మరో అద్భుతమైన సినిమాను అందించబోతోంది. విమర్శకుల ప్రశంసలు పొందిన మాలీవుడ్ లీగల్ డ్రామా ‘J.S.K - జానకి V v/s స్టేట్ ఆఫ్ కేరళ’ తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధంగా ఉన్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళ, కన్నడ, హిందీ భాషలలో స్ట్రీమింగ్ కానుంది. సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన J.S.K మూవీకి ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించగా.. కాస్మోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై J. ఫణీంద్ర కుమార్ నిర్మించారు. ప్రఖ్యాత న్యాయవాది డేవిడ్ అబెల్ డోనోవన్ (సురేష్ గోపి) సహాయంతో లైంగిక వేధింపుల నుండి బయటపడిన జానకి విద్యాధరన్ (అనుపమ పరమేశ్వరన్) చుట్టూ ఈ కథ తిరుగుతుంది. న్యాయం కోసం పోరాడుతున్న ఓ యువతి, న్యాయవాది చివరకు గెలిచారా? లేదా? అసలు జానకి జీవితంలో ఏం జరిగింది? న్యాయం కోసం చేయాల్సి వచ్చిన పోరాటం ఏంటి? అనే ప్రశ్నల్ని లేవనెత్తేలా ట్రైలర్‌ను కట్ చేశారు.

# ‘ఆల్ఫాలీట్’ లాంచ్

భారతదేశంలో అత్యంత పారదర్శకమైన, ల్యాబ్-పరీక్షించిన, అమెరికా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన హెల్త్ సప్లిమెంట్లను అందించాలనే లక్ష్యంతో ‘ఆల్ఫాలీట్’ బ్రాండ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. నగరంలోని ట్రైడెంట్ హోటల్‌లో జరిగిన ఈ గ్రాండ్ లాంచ్ వేడుకలో ‘ఇండియన్ రియల్ హీరో’ సోనూ సూద్ ముఖ్య అతిథిగా పాల్గొని, ‘ఆల్ఫాలీట్’ బ్రాండ్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోనూసూద్ తో పాటు మిస్ ఇండియా మానస ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. Authentic - Exclusive - Performance అనే నినాదంతో ప్రజల ముందుకు వచ్చిన ఆల్ఫాలీట్, ఆరోగ్యాన్ని ప్రోత్సహించే అత్యుత్తమ సప్లిమెంట్లను అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడుతూ...”ఆల్ఫాలీట్ వంటి ఒక అద్భుతమైన బ్రాండ్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఫౌండర్లు సురేష్ శుక్లా, శ్రవణ్ ఘంటలకు నా హృదయపూర్వక అభినందనలు. యువత ఫిట్‌నెస్‌పై ఎంతో శ్రద్ధ చూపుతోంది. అయితే, మార్కెట్లో కల్తీ సప్లిమెంట్ల బెడద కూడా అదే స్థాయిలో పెరిగింది. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయం. సరైన సప్లిమెంట్స్ తీసుకోకపోతే ఆరోగ్యానికి మేలు జరగకపోగా, తీవ్రమైన హాని కలిగే ప్రమాదం ఉంది. ఇలాంటి సమయంలో, పూర్తి పారదర్శకతతో, ల్యాబ్-టెస్టులు చేసి, అమెరికా ప్రమాణాలతో నాణ్యమైన ఉత్పత్తులను అందించాలనే ఆల్ఫాలీట్ సంకల్పం ప్రశంసనీయం. ఫిట్‌నెస్‌లో సప్లి మెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి, కానీ సరైనవి ఎంచుకోవడం అంత కంటే ముఖ్యం. ఆల్ఫాలీట్ నాణ్యత విషయంలో తీసుకుంటున్న శ్రద్ధ, వినియో గదారుల పట్ల వారికున్న బాధ్యతను తెలియజేస్తుంది. ఫిట్‌నెస్ ఔత్సాహికులు, యువత సరైన సమాచారంతో, నమ్మకమైన బ్రాండ్లను ఎంచుకోవాలి. ఆల్ఫాలీట్ ఆ నమ్మకాన్ని నిలబెడుతుందని నేను విశ్వసిస్తున్నాను. ఈ బ్రాండ్ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,” అని అన్నారు.



# థ్రిల్ ఫీలయ్యే ‘బకాసుర రెస్టారెంట్’

‘బకాసుర రెస్టారెంట్’ అనేది ఇదొక కొత్తజానర్‌తో పాటు కమర్షియల్ ఎక్స్‌పర్‌మెంట్. ఇంతకు ముందు వచ్చిన యమలీల, ఘటోత్కచుడులా ఆడియన్స్ థ్రిల్లింగ్‌గా ఫీలయ్యే కథ ఇది. ఇలాంటి కొత్త కథలనే జనాలు ఆదరిస్తారనే నమ్మకం వుంది. మన జీవితంలోకి ఓ తిండిబోతు దెయ్యం వస్తే ఆ తిప్పలు ఎలా ఉంటాయి అనేది కథ. సినిమా మొత్తం కంప్లీట్ ప్యాకేజీలా ఉంటుంది. హారర్ థ్రిల్లర్, కామెడీ, ఎమోషన్ అన్నీ ఉంటాయి’ అంటున్నారు దర్శకుడు ఎస్‌జే శివ. ఆయన దర్శకత్వంలో కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం ‘బకాసుర రెస్టారెంట్’, ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు



సిద్ధమౌతుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఎస్‌జే శివతో జరిపిన ఇంటర్వ్యూ ఇది.

**బకాసుర రెస్టారెంట్ ఎలాంటి కథాంశం ?**

బకాసుర ఎంటర్‌టైన్‌మెంట్ అనేది ఒక హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్. ఇప్పటి వరకు తెలుగులో చాలా జోనర్‌లు వచ్చాయి. ఇదొక కొత్త జోనర్. మా సినిమాతోనే ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. ఇదొక తిండిబోతు కథ. దానిని నుంచి వచ్చే కామెడీ కాబట్టి హంగర్ కామెడీ అంటున్నాం. ఫైనల్‌గా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడమే మా లక్ష్యం.

**ఈ సినిమాలో హీరోగా కమెడియన్ ప్రవీణ్‌ను తీసుకోవడానికి కారణం ఏమిటి?**

మొదట వేరే హీరోలతో డిస్కస్ చేశాం. కానీ అందరూ సోలో హీరో కథలైతే చేస్తాం అన్నారు. కానీ ఈ కథ అలాంటిది కాదు. ఆ సమయంలోనే ప్రవీణ్ కూడా హీరోగా ఇంట్రడ్యూస్ అయ్యే ప్లానింగ్‌లో వున్నాడని తెలిసి ఆయన్నీ కలిశాం.ఐదుగురు బ్యాచిలర్స్ మధ్య జరిగే కామెడీ కథ ఇది. ఇక ఈ కథ వినగానే ప్రవీణ్ ఈ సినిమాకు కథే హీరో.. తప్పకుండా మనం చేద్దా అన్నాడు.

**మీ నేపథ్యం ఏమిటి?**

నేను లండన్‌లో ఇంటర్నేషన్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పూర్తిచేశాను. విరూపాక్ష చిత్రానికి అసిస్టెంట్ దర్శకుడిగా పనిచేశాను. ఇక గతంలో మా నాన్న గారు కొన్ని సినిమాలు నిర్మించారు. ఆయన కోరిక, ఆయన కల తీర్చడం కోసమే నేను దర్శకుడిగా, మా అన్నయ్య నిర్మాతగా మారాడు.

**ఇది బకాసుర రెస్టారెంట్‌లో జరిగే కథనా?**

రెస్టారెంట్ పెట్టడమే కథ. రెస్టారెంట్ పెట్టాలని కలలు కనే ఓ యువకుడి కథ ఇది. ఈ అంశానికి హారర్, థ్రిల్లింగ్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్ అంశాలు జోడించాం. ఇదొక క్లీన్ కామెడీ.. అందరూ ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ చిత్రమిది.

**ఇదొక కొత్త జానర్.. ఎక్స్‌పెరిమెంట్ అనుకోవచ్చా?**

నిజమే ఇదొక కొత్తజానర్‌తో పాటు కమర్షియల్ ఎక్స్‌పర్‌మెంట్ అనుకోవచ్చు. ఇంతకు ముందు వచ్చిన యమలీల, ఘటోత్కచుడులా ఆడియన్స్ థ్రిల్లింగ్‌గా ఫీలయ్యే కథ ఇది. ఇలాంటి కొత్త కథలనే జనాలు ఆదరిస్తారనే నమ్మకం వుంది. మన జీవితంలోకి ఓ తిండిబోతు దెయ్యం వస్తే ఆ తిప్పలు ఎలా ఉంటాయి అనేది కథ. సినిమా మొత్తం కంప్లీట్ ప్యాకేజీలా ఉంటుంది. హారర్ థ్రిల్లర్, కామెడీ, ఎమోషన్ అన్నీ ఉంటాయి.

**ఈ సినిమాను దిల్‌రాజు పంపిణీ చేస్తున్నారని తెలసింది?**

అవును. శిరీష్ సినిమా చూసి మెచ్చుకున్నారు. ఈ సినిమా కథ గురించి ఆయన మాతో గంటసేపు డిస్కషన్ చేశాడు. ఎస్వీసీ లాంటి గొప్ప సంస్థ ఈ సినిమాను విడుదల చేయడం ఆనందంగా ఉంది

**కొత్తకథతో, స్టార్స్ లేకుండా ఇంత బడ్జెట్ అవసరమా? అనే వారికి మీ సమాధానం?**

కథను నమ్మి ఈ సినిమాను చేశాం. పెద్ద హీరోలను పెట్టిన రిటర్న్స్ వస్తాయని గ్యారంటిగా చెప్పలేని రోజులివి. పెద్ద హీరోకు ఇవ్వాల్సిన పారితోషికం మేము మేకింగ్‌లో పెట్టాం. క్వాలిటీగా సినిమా తీశాం. కంటెంట్ బాగుంటే సినిమాలు సూపర్‌హిట్ అవుతాయని ఎన్నో సినిమాలు ప్రూవ్ చేశాయి.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**